بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد


وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

*Weekly* **BADAR**
**Qadian**

www.akhbarbadr.in


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَ الَّذِیۡۤ اَرۡسَلَ رَسُوۡلَہٗ بِالۡہُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡہِرَہٗ عَلَی الدِّیۡنِ کُلِّہٖ ۙ وَلَوۡ کَرِہَ الۡمُشۡرِکُوۡنَ ﴿۳۳﴾

(سورۃ التوبہ:33)

అనువాదం: విగ్రహారాధులు ఎంత ఇష్టపడకున్నను తమ ప్రవక్తను మార్గదర్శనము, సత్య ధర్మముతో అన్ని ధర్మములను జయించుటకు పంపినది అతడే (అల్లాహ్).

**(తౌబహ్: 33)**


సంపుటి: **11**. సంచిక : **6-7**. సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్ , ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్. వార్షిక చందా: **600/-**రూ॥
తేది: **05-12** ఫిబ్రవరి **2026** క్రీ, శ. **16-23** షహబాన్ **1447** హి,ఖ. **05-12** తబ్లీఘ్ **1405** హి, శ.


**మహా ప్రవక్త (స) ప్రవచనాలు :** మరియమ్మ కుమారుడైన ఏసు (అ) భూమండలంపై అవతరించును, అతడు వివాహం చేసుకొనును, అతనికి సంతానం కల్గును.

عَنۡ عبد اللہ بن عمرو قال: قال رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ: یَنۡزِلُ عِیۡسَی بۡنُ مَرۡیَمَ إِلَی الۡأَرۡضِ فَیَتَزَوَّجُ وَیُولَدُ لَہُ وَیَمۡکُثُ خَمۡسًا وَأَرۡبَعِیۡنَ سَنَۃً ثُمَّ یَمُوۡتُ فَیُدۡفَنُ مَعِیۡ فِیۡ قَبۡرِیۡ فأقوم أنا وَعِیۡسَی بۡنُ مَرۡیَمَ فِیۡ قَبۡرٍ وَاحِدٍ بَیۡنَ أَبِیۡ بَکۡرٍ وَعُمَرَ

(مشکاۃ المصابیح کتاب الفتن باب نزول عیسیٰ علیہ السلام الفصل الثالث)

అనువాదం: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: మరియమ్మ కుమారుడైన ఏసు (అ) భూమండలంపై అవతరించును, అతడు వివాహం చేసుకొనును, అతనికి సంతానం కల్గును. అతడు **45** సంవత్సరాలు జీవించును, ఆ తరువాత అతడు మృతి చెందును. అతనిని నా సమాధి ప్రక్కన నా సమీపంలో ఖననం చేయబడును. నేను మరియు మరియమ్మ కుమారుడైన ఏసు అబూబకర్ మరియు ఉమర్‌ల మధ్యలో ఒకే సమాధి నుండి నిలబడుతాము (బయటికి వస్తాము).

(మిష్కాతుల్ మసాబిహ్ కితాబుల్ ఫతన్ బాబ్, నుజూలే ఈసా అలైహిస్సలాం అల్ ఫసలుస్సాలిస్)

## భవిష్యవాణి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

“ సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُہٗ وَعَزَّ اِسۡمُہٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపము లన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా!, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్ఛ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. ముద్దుల కుమారుడు, గౌరవించబడు కుమారుడు. مَظۡہَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ۔ مَظۡہَرُ الۡحَقِّ وَالۡعُلَاءِ کَاَنَّ اللّٰہَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అంధ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. (وَکَانَ اَمۡرًا مَّقۡضِیًّا) అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. **(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును.

హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం మనస్సులో అల్లాహ్ తాలా కౌమర దశ నుండే ఇస్లాంకు సేవచేయాలనే ఉత్సాహంను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్లగ ప్రేమను నింపాడు. వారి కాలంలో ఇతర మతాలకు చెందిన విద్వేషకులు ఇస్లాంపై నలువైపుల నుండి దాడి చేసేవారు. ముసల్మానులు వాటికి సమాధానాలు ఇవ్వలేక పోయేవారు. నిజం చెప్పాలంటే విద్యావంతులైన ముసల్మానులు ఆంగ్లేయ ప్రభుత్వానికి ప్రభావితులై ఇస్లాంనే విడసాగారు. అలాంటి భయంకర, నిరుత్సహా సమయంలో అల్లాహ్ తాలా ఆదేశానుసారం వారు బరాహీనే అహ్మదియ్య పేరుతో నాలుగు భాగాలను 1882 నుండి 1884 వరకు రచించి, పూర్తిచేశారు. 1882లో వారిపై అవతారపురుషుడనే మొదటి దైవవాణి అవతరించింది. అల్లాహ్ తాలా వారిని ఉద్దేశిస్తూ ఇలా తెలిపాడు:

قُلْ اِنِّیْ اُمِرْتُ وانا اوّل المؤمنین

**"ఖుల్ ఇన్ని ఉమిర్తు వ అనా అవ్వలుల్ మోమినీన్ "**

నీవు ప్రకటించుము. నేను అల్లాహ్ వైపు నుండి అవతరించబడ్డాను. నేను అందరి కంటే ముందుగా విశ్వసించువాడను.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, పేజి 502-503, సేకరణ తజికిర పేజి 35, ప్రచురణ ఖాదియాన్)

అవతారపురుషుడిగా అవతరించిన దైవవాణి తరువాత వారిపై అద్భుతాలు మరియు సంకేతాల పరంపర ప్రారంభమైనది. ఫలితముగా వారు (అ) అల్లాహ్ తాలాతో తమకు ఇస్లాంకు విజయాన్ని చేకూర్చు మార్గమును చూపించుము అని దుఆలు చేసేవారు. ఫలితముగా వారిపై ఈ ఖుర్ఆన్ యొక్క సూక్తి దైవవాణిగా అవతరించినది.

ھو الّذی ارسل رسولہ بالھدیٰ و دین الحق لیظھرہ علی الدین کُلّہٖ (الصف:10)

**" హువల్లజి అర్సల రసూలహు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్హిరహు అల ద్దీన కుల్లిహీ" (అస్సఫ్: 10)**

మరల ఇలా తెలిపారు:

నాపై ఈ ఖుర్ఆన్ సూక్తి దైవవాణిగా అవతరించినది. ఆ సూక్తి ఏమనగా, హువల్లజి అర్సల రసూలహు..... అల ద్దీని కుల్లిహీ . అనగా తమ ప్రవక్తకు మార్గదర్శనము, సత్య ధర్మమును ఇచ్చి అతడే పంపాడు. తద్వార అతడు అన్ని ఇతర ధర్మాలపై తన ధర్మముకు సంపూర్ణ విజయాన్ని చేకూర్చును. ఈ దైవవాణి ద్వార నాకు తెలియజేసిన విషయమేమనగా నా హస్తాల ద్వార అల్లాహ్ తాలా ఇస్లాంకు ఇతర ధర్మాలపై విజయాన్ని చేకూర్చడం కోసం నేను అల్లాహ్ తాలా వైపు నుండి అవతరింప బడ్డాను. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ సూక్తి ఒక గొప్ప భవిష్యవాణిగా పేర్కొనడం జరిగింది. ఈ సూక్తిని గూర్చి ఉలమాలు మరియు విశ్లేషకులు ఈ కార్యం మసీహ్ మౌవూద్ హస్తాల ద్వారా పూర్తిగావించబడుతుందని ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. "

**(తర్యాఖుల్ ఖులూబ్, పేజి 47)**

మసీహ్ మరియు మహ్దిగా వాగ్దానం చేసిన తరువాత అనేక మతాలకు చెందిన ప్రముఖులు వీరిని తీవ్రముగా వ్యతిరేకించడం ప్రారంభించారు. అప్పుడు హుజూర్ అలైహిస్సలాం గారు ప్రపంచీకులందరికి సంకేతాన్ని చూపించడానికి ఆహ్వానాన్ని పంపారు. అందుకు ఖాదియాన్‌కు చెందిన కొందరు హైందవులు మేము మీ పొరుగు వారము. కావున సంకేతాన్ని తిలకించడానికి ఇతరుల కంటే మేము ఎక్కువ అర్హులము కావున మాకు చూపించండి అని విన్నవించుకున్నారు. ఆ సమయంలో హుజూర్ అలైహిస్సలాంపై ఈ దైవవాణి అవతరించింది.

''تمہاری عقدہ کشائی ہوشیار پور میں ہوگی''

అనగా " నీ ఏకాంత ఆరాధన స్థావరం హోషియార్‌పూర్‌లో ఉంది"

(సీరతుల్ మహ్ది సంపుటి 1, కథనము సంఖ్య 88)

అప్పుడు హుజూర్ అలైహిస్సలాం హోషియార్ పూర్‌కు వెళ్ళారు. 40 రోజుల పాటు అల్లాహ్ సన్నిధిలో ఆవేధన, అభ్యర్థనలతో కూడిన ప్రార్థనలు చేశారు. ఫలితముగా ఇస్లాంను ప్రపంచం మొత్తం వ్యాపింపజేయగల, భూమి అంచుల వరకు ప్రశంసలు పొందగల, అనేక జాతులు శుభములు పొందగోరునట్టి ఒక కుమారుడు జన్మించును అనే శుభవార్త వారికి అందించడం జరిగింది.

ఈ ముద్దుల కుమారుడు ఈ భవిష్యవాణి ప్రకటించిన అనగా 1886 నుండి మూడు సంవత్సరాల తరువాత 12 జనవరి 1889లో జన్మించాడు. 14 మార్చి 1914వ తేదిన హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రెండవ ఉత్తరాధికారిగా ఎన్నుకోబడ్డాడు. ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో ఈ కుమారుడిని గూర్చి ఏయే సుగుణాలు, విశిష్టతలు ప్రస్తావించబడ్డాయో అవన్నియు వారి శుభప్రదమైన వ్యక్తిత్వంలో పూర్తిగావించబడ్డాయి. వాటి ప్రస్తావనను మీరు ఈ సంచిక మొదటి పేజిలో చదివి ఉన్నారు. ఆ భవిష్యవాణిలో వారిని విజేయుడిగా పేర్కొనడం జరిగింది. అంతేగాకా వారి ద్వారా ఆధ్యాత్మిక మృతులు కూడ సజీవులు అవుతారని పేర్కొనడం జరిగింది. ఇస్లాం వైభవము మరియు దేవుని వాక్యపు ఔనత్యం కూడ బహిర్గతమవుతుంది. అతడు ప్రాణదాత నైజమును కల్గియుండును. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడై ఉండును. హృదయ గాంభీరుడై ఉండును. అతడు అంతర్గత, బహిర్గతల విద్యల ప్రావిణ్యుడై ఉండును. అతడు దైవతేజస్సును కల్గినవాడై ఉండును. అతనిపై దైవవాణి అవతరించును. దేవుని అభయహస్తం అతని తలపై ఉండును. అతడు భూమండలపు అంచుల వరకు కీర్తిని గడించును. జాతులు అతని నుండి శుభములు పొందును.

ఈ సంకేతాలన్నియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు జీవితంలో పూర్తి గావించబడ్డాయి. ఇందుకు దేవుడే సాక్ష్యం. అంతేగాకుండా ప్రళయ దినము వరకు ఇవి ఇలాగే పూర్తి గావించబడుతూనే ఉంటాయి.

వారు రజి అల్లాహ్ తాలా ఆదేశానుసారం 1944వ సం॥లో ముస్లేహ్ మౌవూద్‌గా వాగ్దానం చేశారు. ఆపై ప్రమాణం చేశారు. అంతేగాకుండా సుమారు అర్థ శతాబ్దానికంటే ఎక్కువ కాలం ఖిలాఫత్ బాధ్యతలను నెరవేర్చినారు. కొందరు స్వార్థపరులు, మరికొందరు వ్యతిరేకులు వ్యతిరేకిస్తున్న మరియు యుద్ధాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థయే తలక్రిందులు అవుతున్న కాలంలో వారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

ఇలాంటి పరిస్థితిలో వారు రజి ఇస్లాం ప్రచారపు పతాకమును తమ శుభప్రదమైన చేతులలోకి తీసుకున్నారు. చూస్తుండగానే భారతదేశం నుండి బయలుదేరి ఆసియా ఖండపు వివిధ దేశాలలో మరియు యూరప్ ఖండానికి చెందిన కొన్ని దేశాలలో, ఆఫ్రీకా ఖండానికి చెందిన మరికొన్ని దేశాలలో, ఇతర ఖండాలకు చెందిన దేశాలలో ఇస్లాం పతాకమును నాటడం జరిగింది. వారితో పాటు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హజ్రత్ ఉమర్ రజి ఏ విధముగా పాల్గోన్నారో ఆ విధముగా అన్నమాట. లండన్‌లో ఇస్లామీయ పతాకమును నాటడం కోసం హజ్రత్ చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ సాహెబ్ రజి గారిని పంపించడం జరిగింది. మారిషేస్‌లో హజ్రత్ సూఫీ గులాం ముహమ్మద్ సాహెబ్ రజి గారి చేతుల మీదుగా ఇస్లామీయ పతాకమును నాటడం జరిగింది. అమెరికా కోసం హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు వెళ్ళారు. ఆఫ్రీకా కోసం హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహీం సాహెబ్ నయ్యర్ రజియల్లాహు అన్హు గారు వెళ్ళారు. అదే విధముగా హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా సాహెబ్ రజి అన్హు గారు ఫలస్తీనా మరియు దిమిష్కస్‌కు వెళ్ళారు.

అంతేగాకుండా 1934 నుండి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారు తహ్రీకే జదీద్ పథకం ద్వారా ఇస్లాం విజయపు ఆధ్యాత్మిక ఖడ్గాన్ని తమ చేతులోకి తీసుకున్నారు. తద్వారా నేడు ప్రపంచంలోని వందలాది దేశాలలో జీవిత సమర్పితుల సైన్యం ఇస్లాం శాంతియుత సందేశాన్ని వ్యాపింపజేయుటకు చేరుకున్నది. పేదవారు, ధనవంతులు అనే వ్యత్యాసం లేకుండా అహ్మదీయులు ఒకవైపు జీవిత సమర్పితుల జిహాద్‌లో పాల్గొంటూనే మరొవైపు ఆర్థిక త్యాగాల జిహాద్‌లో కూడ భాగస్వాములైనారు. నేటి పరిస్థితులను చూసినచో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి పథకం తహ్రీకే జదీద్ ప్రపంచ దేశాలలో ఇస్లామీయ ప్రచార కర్తవ్య బాధ్యతను నిర్వర్తిస్తున్నచో, మరోవైపు వఖ్ఫే జదీద్ ద్వారా ప్రపంచంలో ఉన్నటు వంటి గ్రామీణ ప్రాంతాలలో ప్రచారంతో పాటు శిక్షణ కార్యక్రమాల పరంపరను విశృతపర్చడం జరిగింది. ఇలా అహ్మదియ్యత్ ద్వారా ఇస్లాం యొక్క సందేశం ప్రపంచంలోని 216 దేశాలకు చేరుకున్నది.

ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు లేకుండానే సాధ్యమైనాయా?. ఇంతటి ఘనమైన విజయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి నుగూర్చి చేసిన భవిష్యవాణికి సత్య నిదర్శనం కాదా?.

అనగా "అతని కీర్తి భూమండలపు అంచుల వరకు వ్యాపించును, జాతులు అతని నుండి శుభములు పొందును. "

ఈ దైవవాణి ఏ సత్యదేవుడైతే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేశాడో అతని వైపు నుండే అవతరించినది. ప్రవక్త (స) భవిష్యవాణుల మేరకే హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు అవతరించారు. ఫలితముగా వారు ముస్లేహ్ మౌవూద్ గారి అవతరణకు చెందిన సువార్తను అందించారు. అల్లాహ్ తాలా అట్టి సువార్తవాణి ఒక్కొక్క అక్షరాన్ని నిజం చేసి చూపించాడు.

ఇందుకు అల్లాహ్ తాలాకు ఎన్నో కృతజ్ఞతలు.

❁ ❁ ❁

# జుమా ప్రసంగము

**ఇస్లామీయ సైన్యం తబూక్ వైపు బయలుదేరిన తర్వాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి విడిది జూ ఖుషుబ్ ప్రదేశంలో చేశారు. జూ ఖుషబ్ అనేది మదీనా నుండి ఒక రాత్రి ప్రయాణ దూరంలో, సిరియా వైపు వెళ్లే దారిలో ఉన్న ఒక లోయ. అక్కడ పెద్ద సంఖ్యలో నీటి చెలిమలు ఉన్నాయి.అక్కడ నుండి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహర్, అసర్ నమాజులను కలిపి చదవడం ప్రారంభించారు.**

---

**మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధ సమయంలో హిజ్ర్ (అనగా సమూద్ జాతి నివసించిన ప్రాంతం) వద్ద విడిది చేసినప్పుడు, వారు (స) ఆబావి నుండి నీరు తాగవద్దని, జంతువులకు కూడా తాగించవద్దని వారిని ఆదేశించారు. అనుచరులు, మేము ఇప్పటికే దాని నీటితో పిండి కలిపాము, మా జంతువులకు కూడా నీరు తాగించామని అన్నారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆ కలిపిన పిండిని పారవేయమని, వారి వద్ద ఉన్న నీటిని కూడా పారబోయమనిఆదేశించారు.**

---

**తబూక్ యుద్ధ ప్రయాణంలో ప్రజలకు తీవ్రమైన ఆకలి వేసింది. వారు ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా ! మీరు అనుమతిస్తే, మేము మా నీరు మోసే ఒంటెలను కోసుకొని, దాని మాంసం తిని, దాని కొవ్వు (చమురు) ఉపయోగించు కుంటాము.' 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "చేయండి" అని అన్నారు.**

---

**పాలస్తీనా ప్రజలకోసం కూడా ప్రార్థించండి. అల్లాహ్ వారిపై దయచూపుగాకా! అన్యాయం చేసే వారి నుండి వారికి విముక్తి ప్రసాదించుగాకా. యుద్ధ విరమణ అని చెప్పబడుతున్నది కేవలం పేరుకే. గత రెండు రోజులలో జరిగిన సంఘటనలు, అది కేవలం నామమాత్రపు యుద్ధ విరమణ అని రుజువు చేశాయి. అల్లాహ్ ఆ బాధిత ప్రజలను అన్యాయం నుండి కాపాడుగాకా!, అన్యాయం చేసేవారిని శిక్షించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 31 అక్టోబర్ 2025, ( 31 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజుల్లో తబూక్ యుద్ధం గురించి చర్చ జరుగుతోంది. ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధం కోసం బయలుదేరారు. ఈ విషయంలో చరిత్ర మనకు మరింత తెలియజేసేదేమంటే, ఇస్లామీయ సైన్యం తబూక్ వైపు బయలుదేరిన తర్వాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి విడిది జూ ఖుషుబ్ ప్రదేశంలో చేశారు. జూ ఖుషబ్ అనేది మదీనా నుండి ఒక రాత్రి ప్రయాణ దూరంలో, సిరియా వైపు వెళ్లే దారిలో ఉన్న ఒక లోయ. అక్కడ పెద్ద సంఖ్యలో నీటి చెలిమలు ఉన్నాయి.అక్కడ నుండి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహర్, అసర్ నమాజులను కలిపి చదవడం ప్రారంభించారు. ఈ ప్రయాణంలో ప్రవక్త (స) జుహర్-అసర్ మరియు మగ్రిబ్ -ఇషా నమాజులను క్రమంగా కలిపి చదువుతూనే ఉండిరి.

**(కితాబుల్ ముఘాజి లిల్ వఖ్ది సంపుటి 2, పేజి 386, బాబ్ ఘజ్వాయే తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2004)(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 484, బజయే ఇక్బాల్ లాహోర్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 114 జవార్ అకాడమీ పబ్లీషర్ కరాచి 2003)**

ప్రయాణంలో ప్రవక్త (స) ఎక్కడెక్కడ విడిది చేశారనే దాని గురించి పూర్తి వివరాలు లభించవు. వాటిలో కొన్ని ప్రదేశాల పేర్లు మాత్రమే నమోదు చేయబడ్డాయి. అవకాశం దొరికితే, వాటిని కూడా ముున్ముందు ఇన్షా అల్లాహ్ తెలియజేయడం జరుగుతుంది. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించారు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధంలో ఉన్నప్పుడు, వారు ప్రయాణం ప్రారంభించక ముందే సూర్యుడు పడమటి వైపుకు వాలితే, వారు జుహర్, అసర్ నమాజులను కలిపి చదివారు. ఒకవేళ వారు సూర్యుడు వాలకముందే బయలుదేరినట్లయితే, వారు అసర్ సమయం వరకు జుహర్ నమాజులో ఆలస్యం చేసేవారు, ఆ తరువాత దిగి అసర్ నమాజుతో కలిపి చదివేవారు. మగ్రిబ్ విషయంలో కూడా అదే విధంగా చేసేవారు. వారు ప్రయాణం ప్రారంభించకముందే సూర్యుడు అస్తమించినట్లయితే, మగ్రిబ్, ఇషా నమాజులను కలిపి చదివేవారు. ఒకవేళ సూర్యుడు అస్తమించక ముందే వారు బయలుదేరినట్లయితే, వారు ఇషా నమాజు సమయం వరకు మగ్రిబ్ నమాజులో ఆలస్యం చేసేవారు, ఆ తరువాత ఇషా కోసం దిగి రెండింటినీ కలిపి చదివేవారు.

**(సునన్ అబీదావూద్, కితాబుస్వలాత్ అస్సఫర్ బాబుల్ జమీఉ బైయిన స్వాలాతైన్ హదీస్ 1208-1210)**

ఈ ప్రయాణంలో హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ గారికి ఇమామత్ (నమాజుకు నాయకత్వం) వహించే అదృష్టం దక్కినట్లుగా ప్రస్తావన ఉంది. ఆ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి: హజ్రత్ ముగీరా బిన్ షు'అబా రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన దాని ప్రకారం, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి తబూక్ యుద్ధంలో పాల్గొన్నారు. మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజుకు ముందు కాలకృత్యాల కోసం వెళ్లారు. నేను నీటిని తీసుకువెళ్లే పాత్ర చెంబు తీసుకుని ప్రవక్త (స) వెంట వెళ్లాను. దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి నా దగ్గరకు వచ్చినప్పుడు, నేను కొంత దూరంలో నిలబడి ఉన్నాను. అప్పుడు నేను ఆ పాత్ర నుండి ప్రవక్త (స) చేతులపై నీరు పోయడం ప్రారంభించాను, వారు (స) తన రెండు చేతులను మూడు సార్లు కడిగారు. ఇక్కడ వుజూ చేసే విధానం చెప్పబడుతోంది. అనగా ప్రయాణంలో ఎలా వుజూ చేసుకునారో తెలుపబడుతుంది. ఆ తర్వాత వారు (స) తన పవిత్ర ముఖాన్ని కడిగారు. అనంతరం, వారు (స) తన చేతులను తన పొడవాటి అంగీలోంచి బయటకు తీయడానికి ప్రయత్నించారు, కానీ అంగీ చేతి తొడుగులు ఇరుకుగా ఉండడం వల్ల, వారు (స) తన చేతులను అంగీ లోపల నుండి చొప్పించి, అంగీ కింద నుండి మోచేతుల వరకు కడిగారు. ఆ తర్వాత వారు (స) తనపైతాపులపై మసహ్ చేశారు, అంటే ప్రవక్త (స) ధరించిన పైతాపులను శుభ్రపరిచి, ముందుకు నడిచారు. ముగీరా రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను కూడా వారితో పాటు ముందుకు వెళ్ళాను. ప్రజలు అప్పటికే హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ గారిని ముందుకు నిలబెట్టారు. (ఇమామ్‌గా నియమించిరి) ఆయన వారికి నమాజు చేయిస్తుండగా మేము చూశాము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు రకాతులలో ఒక రకాత్‌ను మాత్రమే పొందగలిగారు, అంటే ప్రజలు అప్పటికే ఒక రకాత్ పూర్తి చేశారు. ప్రవక్త (స) రెండవ రకాత్‌ను ప్రజలతో కలిసి పూర్తి చేశారు. హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ గారు సలాం చెప్పినప్పుడు అనగా నమాజు ముగించినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన మిగిలిన నమాజును పూర్తి చేయడానికిని లబడ్డారు. ఈ విషయం ముస్లింలలో కొంత గందరగోళాన్ని సృష్టించింది. వారు ఎక్కువగా తస్బీహ్ ("సుభానల్లాహ్") చదవడం మొదలుపెట్టారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన నమాజును పూర్తి చేసిన తర్వాత, ప్రజల వైపు తిరిగి, "మీరు సరిగ్గా చేశారు" లేదా "బాగా చేశారు" అని అన్నారు. నమాజును దాని నియమిత సమయానికి చేసినందుకు ప్రవక్త (స) వారిని ప్రశంసించారు.

**(సహి ముస్లిం అనువాదం సంపుటి 2, పేజి 184-185, కతాబు స్వలాతు బాబ్ తఖ్దీముల్ జమాఅత్ మన్ యుసల్లి బిహిం ఇజా తఅఖ్ఖరల్ ఇమాం హదీస్ 632)**

ఈ ప్రయాణంలో సమూద్ జాతి ఖండరాల మీదుగా కూడా వెళ్లినట్లు ప్రస్తావన ఉంది. హజ్రత్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన దాని ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధ సమయంలో హిజ్ర్ (అనగా సమూద్ జాతి నివసించిన ప్రాంతం) వద్ద విడిది చేసినప్పుడు, వారు (స) ఆబావి నుండి నీరు తాగవద్దని, జంతువులకు కూడా తాగించవద్దని వారిని ఆదేశించారు. అనుచరులు, మేము ఇప్పటికే దాని నీటితో పిండి కలిపాము, మా జంతువులకు కూడా నీరు తాగించామని అన్నారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆ కలిపిన పిండిని పారవేయమని, వారి వద్ద ఉన్న నీటిని కూడా పారబోయమనిఆదేశించారు. మరొక ఉల్లేఖనంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆహారాన్ని పారవేయమని ఆదేశించారు. హజ్రత్ అబూ జర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన దాని ప్రకారం, దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం ఆ నీటితో పిండి కలిపిన వ్యక్తిని ఉద్దేశించి, "దానిని పారవేయండి" అని అన్నారు.

**(సహి బుఖారి, కితాబుల్ అహదీసుల్ అన్బియా బాబ్ ఖౌల ల్లాహు తాలా ఇలా సమూదు వ అఖాహుం స్వాలిహన్ హదీస్ 3378)**

మరొక ఉల్లేఖనంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఆ బావి నీటినితాగవద్దు, వుజూ చేయవద్దు, కానీ మీరు ఆ నీటితో కలిపిన పిండిని ఒంటెలకు ఆహారంగా వెయ్యండి, మీరు మాత్రం దాని నుండి అస్సలు తినవద్దు."

**(తారీఖే తిబ్రీ, సంపుటి 2, పేజి 183 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2012)**

మరొక ఉల్లేఖనం ప్రకారం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు: ఆ నీటిని హజ్రత్ సాలిహ్ గారి ఒంటె నీరు తాగడానికి వచ్చే బావి నుండి తీసుకోండి. అంటే, ఇంతకు ముందు నిషేధించిన బావి నుండి కాకుండా, ఆ ఒంటె నీరు తాగే బావి నుండి తీసుకోవలెను.

**(సహి బుఖారి, కితాబుల్ అహదీసుల్ అన్బియా బాబ్ ఖౌల ల్లాహు తాలా ఇలా సమూదు వ అఖాహుం స్వాలిహన్ హదీస్ 3379)**

షారిహ్ బుఖారీ (బుఖారీ వ్యాఖ్యాత) అయినఇబ్న్ హజర్ అస్ఖలానీ గారి ప్రకారం, హజ్రత్ సాలిహ్ గారి ఒంటె బావి గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవ సందేశంద్వారా తెలుపబడింది.

**(ఫతహుల్ బారీ షరఅ సహీ బుఖారి సంపుటి 6, పేజి 469, ఖదీమీ కుతుబ్ ఖాన కరాచి)**

ఒక ఉల్లేఖనంలో ఏముందంటే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్ర్ (సమూద్ జాతి నివసించిన ప్రాంతం) గుండా వెళుతున్నప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు: "అన్యాయం చేసిన ఈ ప్రజల నివాసాలలోకి, మీరు ఏడుస్తున్న స్థితిలో తప్ప, ప్రవేశించవద్దు." మీరు ఏడుస్తూ ఉండాలి. అంటే, గొప్ప భయం మరియు దైవభీతి స్థితి ఉండాలి. దేవుడిని ప్రార్థిస్తూ ఆ ప్రాంతం గుండా వెళ్లాలి. "ఏ జాతులు శిక్షించబడ్డాయో, మీరు ఆ ప్రాంతాల గుండా వెళుతున్నారు, వారికి సంభవించిన కష్టం మీకు ఎక్కడ సంభవిస్తుందోనని భయపడండి" అని వారు (స) అన్నారు. ఆ తర్వాత, వారు సల్లల్లాహు అలైహి వసల్లం తన దుప్పటితో తన పవిత్ర ముఖాన్ని కప్పుకున్నారు, ఆ సమయంలో ప్రవక్త (స) సవారీపై స్వారీ చేస్తూ ఉన్నారు.

**(సహి బుఖారి కితాఅబుల్ అహ్దీసుల్ అన్బియా బాబ్ ఖౌలల్లాహు తాలా వ ఇలా సమూద అఖాహుం స్వాలిహా హదీస్ 3380)**

ఒక ఉల్లేఖనంలో, ఆయన తన తలను కప్పుకుని, వేగాన్ని పెంచారు, ఆ లోయను దాటే వరకు ఆ వేగాన్ని కొనసాగించారు.

**(సహి బుఖారి కితాబుల్ ముఘాజి బాబ్ నుజూలున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్ర్ హదీస్ 4419)**

వివరాలను చూసినచో ఈ హిజ్ర్ ప్రాంతం మదీనా నుండి తబూక్ వెళ్లే దారిలో వస్తుంది. అక్కడ హజ్రత్ సాలిహ్ గారి సమూద్ జాతి నివసించేది. ఈ ప్రాంతం పేరు హిజ్ర్. నేటి కాలంలో ఈ ప్రాంతం మదాయిన్ సాలెహ్ పేరుతో ప్రసిద్ధి చెందింది. అల్లాహ్ ఈ జాతిని అనేక గొప్ప ఆశీర్వాదాలతో ఆశీర్వదించాడు. వారికి పచ్చని పొలాలు, ప్రవహించే నీటి చెలిమలు, వ్యవసాయం కోసం విస్తృతమైన ఏర్పాటు, ఖర్జూరాలు, ఇతర పండ్ల తోటలు ఉండేవి. వీరు సాటిలేని బలం, సామర్థ్యం కలిగి ఉండేవారు. వీరికి గొప్ప సామర్థ్యం ఉండెను, కష్టపడి పనిచేసేవారు, సహజ వనరులతో అల్లాహ్ వారిని బాగా ఆశీర్వదించాడు. వారి నైపుణ్యం ఏమిటంటే, వీరు కొండలలో ఇళ్లను నిర్మించుకునే వారు. హజ్రత్ సాలిహ్ గారి ఒంటె వారి కొరకు ఒక సంకేతంగా ఉండేది, కానీ వారు దాని కాళ్ళ తొడ నరాలను నరికివేశారు. దీనితో అల్లాహ్ వారిని శిక్షతో నాశనం చేశాడు. పవిత్ర ఖురాన్‌లో ఈ జాతి పేరు అస్‌హాబుల్ హిజ్ర్ అని పేర్కొనడం జరిగింది. పవిత్ర ఖురాన్‌లోఅల్-హిజ్ర్ పేరుతో ఒక అధ్యాయం కూడా ఉంది.

**(లూలుఉన్ మక్‌నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 485 దారుస్సలాం)(దాయిరే మాఅరుఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9 పేజి 490 బజమే ఇక్బాల్ లాహోర్)**

ఈ ప్రయాణంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె తప్పిపోయిన సంఘటన కూడా ప్రస్తావించబడింది. దాని వివరాలు ఈ విధంగా ఉన్నాయి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ వైపు వెళుతుండగా, దారిలో ఒక చోట ఖస్వా పేరు గల వారి ఒంటెతప్పిపోయింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు దానిని వెతకడానికి బయలు దేరారు. బైయత్-ఎ-ఉక్బాలో పాల్గొన్న, బద్రీ అనుచరుడు అయిన హజ్రత్ అమ్మారా బిన్ హజ్మ్ రజియల్లాహు అన్హు కూడా మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉండిరి. హజ్రత్ అమ్మారా గారి శిబిరంలో జైద్ బిన్ సల్త్ అనే వ్యక్తి ఉన్నాడు. ఇతడు యూదుల తెగ అయిన బనూ ఖైనఖాకు చెందినవాడు మరియు యూదుడే. తరువాత ముస్లిం అయ్యాడు, కానీ ఇతని విశ్వాసం దృఢంగా లేకుండెను, అందుకే ఇతడు కపటత్వాన్ని ప్రదర్శించాడు. ఇక్కడ కూడా అదే జరిగింది: హజ్రత్ అమ్మారా రజియల్లాహు అన్హు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్న సమయంలో, జైద్ తన శిబిరంలో ఉన్న వారితో ఇలా అన్నాడు: "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తాను ప్రవక్తనని చెప్పుకోవడం లేదా? ఆయన మీకు ఆకాశపు వార్తలను తెలియజేస్తాననిచెప్పుకోవడం లేదా? కానీ పరిస్థితి ఏమంటే, తన ఒంటె ఎక్కడికి పోయిందో ఆయనకు కూడా తెలియదు." జైద్ తన శిబిరంలో ఈ మాట అంటుండగా, సరిగ్గా అదే సమయంలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన వద్ద ఉన్న హజ్రత్ అమ్మారా రజియల్లాహు అన్హుతో ఇలా అన్నారు: "ఒక వ్యక్తి ఇలా అన్నాడు: 'ముహమ్మద్ ప్రజలకు తాను ప్రవక్తనని చెబుతాడు, మీకు ఆకాశపు వార్తలు తెలియజేస్తానని అనుకుంటాడు, కానీతన ఒంటె ఎక్కడికి పోయిందో తనకే తెలియదు." ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు: "దేవుడిపై ప్రమాణం, అల్లాహ్ నాకు తెలియజేసిన దానిని తప్ప, నేను దేనినీఎరుగను. అల్లాహ్ ఏది చెబుతాడో, నేను అదే చెబుతాను. నిశ్చయంగా, అల్లాహ్ ఒంటె గురించి నాకు తెలియజేశాడు, అది ఫలానా ఫలానా లోయలో ఉంది," అని ఒక లోయ వైపు సంజ్ఞ చేశారు. "దాని పగ్గం ఒక చెట్టుకు చిక్కుకుని ఉంది. మీరు వెళ్లి దానిని నా దగ్గరకు తీసుకురండి."అల్లాహ్ ఈ కపటి మాటలు విని వెంటనే ఆత్మగౌరవం చూపించి, ఆ ఒంటె ఎక్కడ ఉందో దైవవాణి ద్వారా గానీ, దివ్యస్వప్నం లేదా దివ్య వాణి ద్వారా గానీ తెలియజేశారు. అనుచరులు వెళ్ళి దానిని తీసుకువచ్చారు. ఆ తర్వాత హజ్రత్ అమ్మారా రజియల్లాహు అన్హు తన శిబిరం వైపు వెళ్లి, "అల్లాహ్ ప్రమాణం!. ఈ రోజు ఒక వింత విషయం జరిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడే ఒక వ్యక్తి చెప్పిన మాట గురించి మాకు తెలియజేశారు, దానిని అల్లాహ్ ఆయనకు వెల్లడించారు."హజ్రత్ అమ్మారా శిబిరంలో ఉన్న ఒక వ్యక్తి, "అల్లాహ్ ప్రమాణం, మీరు ఇప్పుడే చెప్పిన విషయం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తెలియజేస్తే, మీరు వచ్చే ముందు జైద్ సరిగ్గా అదే మాట అన్నాడు!" దానిపై హజ్రత్ అమ్మారా రజియల్లాహు అన్హు జైద్ గొంతు పట్టుకుని, తన సహచరులతో ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ సేవకులారా! నా శిబిరంలో ఒక పాము ఉంది, నాకు తెలియకుండానే ఉంది!"మరియు జైద్ని ఉద్దేశించి, "ఇకపై నీతో నాకు ఎలాంటి సంబంధం లేదు," అని అన్నారు. కొంతమంది ప్రజలు జైద్ తరువాత పశ్చాత్తాపపడి సరిదిద్దుకున్నాడని భావిస్తారు, మరికొంతమంది మాత్రం అతను అదే విధంగా చెడు పనులలో నిమగ్నమై ఉండి, ఆ స్థితిలోనే మరణించాడని భావిస్తారు.

**(తారీఖుల్ ఖమీస్ సంపుటి 3, పేజి 18 ఘజ్వాయే తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2009)**

ఒక ఉల్లేఖనంలో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన ప్రదేశం నుండి ఆ ఒంటెను వెతికి తీసుకువచ్చిన అనూచరుని పేరు హారిస్ బిన్ ఖుజ్మా రజియల్లాహు అన్హు అని ఉంది.

**(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పేజి 603, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2003)**

ఈ ప్రయాణంలో ప్రయాణానికి కావలసిన ఆహార సరుకులు కూడా తక్కువైన సంఘటన ఉంది.

దానికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి: హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించబడిన దాని ప్రకారం, తబూక్ యుద్ధ ప్రయాణంలో ప్రజలకు తీవ్రమైన ఆకలి వేసింది. వారు ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా ! సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు అనుమతిస్తే, మేము మా నీరు మోసే ఒంటెలను కోసుకొని, దాని మాంసం తిని, దాని కొవ్వు (చమురు) ఉపయోగించు కుంటాము.' 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "చేయండి" అని అన్నారు. (వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, ఆకలితో అల్లాడిపోతున్నారు.) ఉల్లేఖకుడు ఇలా అన్నారు: అప్పుడు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఈ విషయం తెలుసుకుని వచ్చి, ఇలా మనవి చేశారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు అలా చేస్తే, సవారీలు తగ్గిపోతాయి! బదులుగా, ప్రజలను వారి వద్ద మిగిలిపోయిన ఆహార సరుకులు తీసుకురావాలని ఆదేశించండి. ఆ తరువాత, వాటిపై శుభంకోసం ప్రార్థించండి. బహుశా అల్లాహ్ అందులో శుభాన్ని కలిగించవచ్చు."మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అవును, ఇది సరైన ఆలోచన" అని అన్నారు. ఉల్లేఖకుడు ఇలా అన్నారు: ఆ తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకతోలు దస్తర్‌ఖాన్‌ను (భోజనం కోసం చర్మపు వస్త్రాన్ని) తీసుకురమ్మని, దానిని పరిపించమని ఆదేశించారు. ఆ తర్వాత అందరి వద్ద మిగిలిపోయిన ఆహార సరుకులు తీసుకురమ్మని ఆదేశించారు. ఎవరో గుప్పెడు మొక్కజొన్నలు, ఎవరో గుప్పెడు ఖర్జూరాలు, ఎవరో రొట్టె ముక్కమొదలైనవి తీసుకు వచ్చారు. చివరకు ఆ దస్తర్‌ఖాన్‌పై కొద్దిగా ఆహారం పోగు చేయబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిపైశుభం కోసం దుఆ చేసిఆ తర్వాత, మీ పాత్రలలోకి తీసుకోండని ఆదేశించారు. వారు తమ పాత్రలలో దానిని తీసుకున్నారు. చివరికి, సైన్యంలో ఏపాత్ర కూడా ఖాళీగా లేకుండా, అన్నిటినీ నింపుకున్నారు. ఆ తరువాత అందరూ తిని, సంతృప్తి చెందారు, కొంత ఆహారం మిగిలి పోయింది కూడా. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నేను సాక్ష్యమిస్తున్నాను, అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు, నేను అల్లాహ్ ప్రవక్తను. ఎవరైతే ఈ రెండు సాక్ష్యాలతో ఎటువంటి సందేహం లేకుండా అల్లాహును కలుస్తారో, అతడు స్వర్గంలో ప్రవేశించ కుండా అడ్డుకోబడడు."

**(సహి ముస్లిం కితాబుల్ ఈమాన్ బాబ్ ద్దలీల్ అలా అన్ మన్ మాత అల త్తౌహీద్... హదీస్ 45 (27))**

ఈ ప్రయాణంలో వివిధ సంఘటనలు కూడా ప్రస్తావించబడ్డాయి. అందులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన పోరాటం కూడా ఒకటి. హజ్రత్ యాలా బిన్ ఉమయ్యా రజియల్లాహు అన్హు ఇలా వివరించారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో

కలిసి తబూక్ యుద్ధంలో పాల్గొన్నాను. నాకు ఒక సేవకుడు ఉండెను. అతను మరొక వ్యక్తితో గొడవ పడ్డాడు. ఆ ఇద్దరిలో ఒకరు మరొకరి చేతిని కొరికాడు. యాలా రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: చెయ్యి కొరకబడిన వ్యక్తి, తన చేతిని కొరికిన వ్యక్తి నోటి నుండి బలంగా లాక్కున్నాడు. దాని కారణంగా, కొరికిన వ్యక్తి యొక్క ముందు వరుసలోని రెండు పళ్లలో ఒకటి ఊడిపోయింది. అతను అంత గట్టిగా పట్టుకున్నాడు, ఆ చెయ్యి బయటకు రావడం లేదు. అతను బలంగా లాగినప్పుడు, ఎవరి నోటిలో చెయ్యి ఉందో, ఆ కొరికిన వ్యక్తి పళ్ళు లాగడం వల్ల ఊడిపోయాయి. ఏదేమైనా, ఆ ఇద్దరూ మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. దంతం ఊడిపోయిన వ్యక్తి, నష్ట పరిహారం (దియత్) చెల్లించాలని డిమాండ్ చేశాడు, తన పన్ను విరిగిపోయింది కాబట్టి తనకు పరిహారం ఇవ్వాలి అన్నాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పరిహారం ఆడగడాన్ని తిరస్కరించారు. ఇది తప్పు అని అన్నారు, అంటే అతను పరిహారం పొందడానికి అర్హుడు కాదని తీర్పు చెప్పారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఏమి అతను తన చేతిని నీ నోటిలో వదిలేయాలా, నువ్వు దానిని నమిలి పారేయడానికి? అది ఏదో ఒంటె నోటిలో ఉన్నట్టు, నువ్వు దానిని నమిలి వేస్తావా? అంటే, ఎవరి చేతిని కొరుకుతున్నారో, ఆ వ్యక్తి తనను తాను రక్షించుకోవడానికి చేతిని వెనక్కి లాగినప్పుడు దంతం విరిగింది. కాబట్టి ఎటువంటి నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు.

**(సహి బుఖారి కితాబుల్ ముఘాజి బాబ్ ఘజ్వతు తబూఖ్ వహియ ఘజ్వతుల్ అస్రతు హదీస్ 4417, అనువాదం సంపుటి 9 పేజ 299-300)(సునన్ ఇబ్నే మాజ కితాబుద్దియాతి బాబ్ మన్ అజ్జ రసులన్ ఫనజ్జఅ యద ఉ ఫనదర సనాయాహు హదీస్ సంఖ్య 2656)**

దీనిని బట్టి, నష్టపరిహార నిర్ణయం కూడా వాస్తవాలు, పరిస్థితుల ఆధారంగానే జరుగుతుందని తెలుస్తోంది. వాస్తవాలను చూడకుండా నష్టపరిహారం చెల్లించబడదు.

ఈ ప్రయాణంలోని సంఘటనల్లో మరికొన్ని ఉన్నాయి. ఉదాహరణకు: హజ్రత్ అబూ హుమైద్ సాఇదీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన దాని ప్రకారం, తబూక్ యుద్ధ ప్రయాణంలో, వారు సల్లం ఖురా అనే లోయ ప్రాంతానికి చేరుకున్నప్పుడు, అక్కడ ఒక ఖర్జూరపు తోట ఉంది. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం తన అనుచరులతో, "ఈ తోటలో ఎంత ఖర్జూరం ఉండవచ్చో అంచనా వేయండి" అని అన్నారు. అప్పుడు అందరూ అంచనా వేశారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా పది వసఖ్ (సుమారు 1800 కిలోలు ఉండవచ్చునని అంచనా వేశారు. ఆ సమయంలో తోట యజమానురాలు (ఒక మహిళ) అక్కడ నిలబడి ఉంది. ప్రవక్త (స) ఆమెతో నువ్వు ఈ తోటలోని పండ్లను కోసినప్పుడు, ఎంత బరువు వచ్చిందో గుర్తుంచుకో అని అన్నారు. ఉల్లేఖకుడు ఇలా అన్నారు: తబూక్ నుండి తిరిగి వస్తున్నప్పుడు, మేము అదే తోట దగ్గరకు చేరుకున్నాము. ఆ మహిళను ఎంత పండు వచ్చింది? అని అడిగాము. ఆమె సరిగ్గా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అంచనా వేసినంతే, అంటే పది వస్ఖ్ అని చెప్పింది.

అదే ఉల్లేఖకుడు ఇలా వివరించెను: మేము తబూక్ చేరుకున్నప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "హుషారుగా ఉండండి! ఈ రాత్రి తీవ్రమైన గాలి తుఫాను వీస్తుంది.ఎవరూ కూడా నిలబడకూడదు, ఎవరి వద్దనైతే ఒంటె ఉందో, వారు ఒంటె మోకాళ్ళను కూడా కట్టేయాలి." "ఎవరికైనా అవసరం కోసం బయటికి వెళ్లాల్సి వస్తే, ఒంటరిగా వెళ్లకూడదు, ఇద్దరు వ్యక్తులు కలిసి వెళ్లాలి."బహుశా, తుఫాను గురించి ప్రవక్త (స)కు అంచనా వచ్చి ఉండవచ్చు లేదా అల్లాహ్ ఈ విషయం ప్రవక్త (స)కు తెలియజేసి ఉండవచ్చు. అనుచరులు ఇలా అన్నారు: మేము ఆదేశాన్ని పాటిస్తూ మా ఒంటెలను కట్టేశాము. ఆ రాత్రిచాలా బలమైన తుఫాను వీచింది. నిలబడి ఉన్న ఒక వ్యక్తిని ఆ తుఫాను ఎత్తి, తయీ తెగ పర్వతాలపై విసిరివేసింది.

**(సహి బుఖారి కితాబు జ్జకాత్ బాబ్ ఖరజుల్ తమర్ హదీస్ 1481 అనువాదం సంపుటి 3, పేజ 124-125)(సహి ముస్లిం నూన్ ఫౌండేషన్ సంపుటి 12 పేజ 184)(లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9 పేజ 489 దారుస్సలాం)**

మరొక ఉల్లేఖనంలో, బనూ సాఇదా తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ ఆదేశాన్ని పాటించలేదని ఉంది. ఒకరు ఒంటరిగా సహజ అవసరాల కోసం బయలు దేరాడు, మరొకరు ఒంటరిగా తమ ఒంటెను వెతకడానికి బయలుదేరాడు. సహజ అవసరాల కోసం వెళ్లిన వ్యక్తికి ఖిన్ఖ్ (గొంతు వ్యాధి)వచ్చింది. ఒంటెను వెతకడానికి వెళ్లిన వ్యక్తిని గాలి ఎగిరేసి, తయీ తెగ రెండు పర్వతాల మధ్యపడేసింది. ఆ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు, వారు ఇలా అన్నారు: "ఒకరి తోడు లేకుండా బయటికి వెళ్లవద్దని నేను నిషేధించలేదా?" వారిలో జబ్బు పడిన వారి కోసం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారు, వారు బాగుపడ్డారు. తయీ పర్వతాల మధ్య పడిపోయిన వ్యక్తినితయీ తెగ ప్రజలే తరువాత మదీనాలో ప్రవక్త (స) వద్దకు తీసుకువచ్చారు.

**(తారీఖే తిబ్రీ, సంపుటి 2, పేజ 183 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2012)(ఫిరోజుల్లుఘాత్ పేజ 596, ఫిరోజ్ సన్స్)**

ఒక ఉల్లేఖనంలో, తుఫాను తర్వాత ప్రజలు ఉదయం లేచినప్పుడు, వారి వద్ద నీరు లేదు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విన్నవించుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారు. అల్లాహ్ ఒక మేఘాన్ని పంపాడు. అది వారిపై బాగా వర్షించింది, వారు తమ నీటి సంచులను నింపుకొని వారి అవసరాలను పూర్తి చేసుకున్నారు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హిషామ్ పేజ 819 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ ఫలితంగా, తబూక్ ప్రయాణంలో అద్భుతమైన రీతిలో వర్షం కురిసిన మరొక సంఘటన ప్రస్తావన ఈ విధంగా ఉంది. :హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన దాని ప్రకారం, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హుతో, "మీరు మాకు తబూక్ యుద్ధం గురించి కొంత చెప్పండి" అని అడిగారు. దానికి వారు రజి ఇలా వివరించారు: "మేము తీవ్రమైన ఎండకాలంలో తబూక్ వైపు బయలు దేరాము. మేము ఒక చోట విడిది చేశాము. మాకుతీవ్రమైన దాహం వేసింది, దాదాపుగా మా మెడలు తెగిపోతాయేమో అనిపించింది. ఒక వ్యక్తి నీటి కోసం వెతికినా, అతను తిరిగి రాకపోతే, అతను బహుశా చనిపోయాడేమో అని మేము అనుకునే వాళ్ళం. ఒక వ్యక్తి తన ఒంటెను బలిచ్చి, దాని కడుపు నుండి నీటిని పిండి తాగేవాడు, మిగిలిన భాగాన్ని తన వద్ద ఉన్న పాత్రలో పెట్టుకునే వాడు."హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు ఇట్లు మనవి చేశారు: "ఓ అల్లాహ్ ప్రవక్త! అల్లాహ్ మీ ప్రార్థనలో శుభాన్ని ఉంచాడు. కాబట్టి, దయచేసి మా కోసం దుఆ చేయండి."నబీ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లం" నేను దుఆ చేయాలని మీరు కోరుకుంటున్నారా?" అని అడిగారు. మేము "అవును" అని మనవి చేశాము. నబీ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన రెండు చేతులు పైకెత్తారు. వారి చేతులు ఇంకా కిందకు రాకముందే, మేఘం నీడ వచ్చింది, వర్షం కురవడం ప్రారంభమైంది. ప్రజలు తమ వద్ద ఉన్నఅన్ని పాత్రలను నింపుకున్నారు. ఆ తర్వాత మేము పరిశీలించినప్పుడు, ఆసైన్యం వెళ్ళిన ప్రాంతానికి ముందు ఎక్కడా వర్షం కురవలేదు.

**(లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9, పేజ 490 దారుస్సలాం)(సహి ఇబ్నే హిబ్బాన్ కితాబు త్తహారతు బాబ్ జికరుల్ ఖైబర్ అద్దాల్ అలా అన్ ఫరస మా యుఅకలులహ హమహ ఘైరిహీ నజస్ హదీస్ 1383. దారుల్ మాఅరిఫత్ బీరూట్)**

అదే విధంగా, తబూక్ నీటి చెలిమలో నీరు పెరిగిన అద్భుతం కూడా ప్రస్తావించబడింది.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి గజ్వా-యే-తబూక్ సంవత్సరంలో బయలు దేరాము. ప్రవక్త (స) నమాజులను కలిపి చదివేవారు. ప్రవక్త (స) జుహర్-అసర్ మరియు మగ్రిబ్-ఇషా నమాజులు కలిపి చదివేవారు. ఒక రోజు ప్రవక్త (స) నమాజు చేయడంలో కొంచెం ఆలస్యం చేశారు. వారు (స) బయటకు వచ్చి జుహర్, అసర్ నమాజులను కలిపి చదివారు. ఆ తర్వాత లోపలికి వెళ్ళి, మళ్ళీ బయటకు వచ్చి మగ్రిబ్, ఇషా నమాజులను కలిపి చదివారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "రేపు, ఇన్షా అల్లాహ్, మీరు తబూక్ నీటి చెలిమ వద్దకు చేరుకుంటారు, పూర్తిగా సూర్యోదయం అయిన తర్వాతే మీరు అక్కడికి చేరుకుంటారు. అందువల్ల, మీలో ఎవరైతే దాని వద్దకు చేరుకుంటారో, నేను వచ్చే వరకు దాని నీటిని అస్సలు ముట్టుకోకూడదు." అక్కడ ఒక చెలిమ ఉంది, నేను వచ్చే వరకు ఆ నీటిని తీసుకోకూడదు అని వారు (స) చెప్పారు. ఉల్లేఖకుడు ఇలా అన్నారు: మేము ఆ చెలిమ వద్దకు చేరుకున్నాము, కానీ ఇద్దరు వ్యక్తులు మా కంటే ముందే అక్కడికి చేరుకున్నారు. ఆ చెలిమలో కొద్ది కొద్దిగా నీరు ప్రవహిస్తోంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇద్దరిని అడిగారు: "మీరు దాని నీటిని ముట్టుకున్నారా?" వారు "అవును" అని చెప్పారు. అప్పుడు నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అల్లాహ్ కోరుకున్నంత వరకు హెచ్చరించారు. ఉల్లేఖకుడు ఇలా అన్నారు: అప్పుడు ప్రజలు తమ చేతులతో ఆ చెలిమ నుండి కొద్దికొద్దిగా నీరు తీసి, ఒక పాత్రలో పోగు చేశారు. ఆ తర్వాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ నీటిలో తన రెండు చేతులు కడిగారు, ముఖం కడిగారు, ఆ తర్వాత ఆ నీటిని మళ్ళీ చెలిమలోకి తిరిగి పోశారు. ఆ వెంటనే, చెలిమ వేగంగా ప్రవహించడం ప్రారంభించింది, ప్రజలందరూ పూర్తిగా సంతృప్తి చెందారు. ఆ తర్వాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ రజియల్లాహు అన్హుతో ఇలా అన్నారు: "ఓ ముఆజ్! నీవు సుదీర్ఘమైన జీవితంను పొంది ఉంటే, ఈ స్థలం తోటలతో నిండిపోవడం నువ్వు చూస్తావు."

**(సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ బాబ్ ఫి ముఅజిజాతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 4215, అనువాదం నూన్ ఫౌండేషన్ సంపుటి 12 పేజ 184-185)**

ఈ హదీస్ వ్యాఖ్యాత అయిన ముహమ్మద్ బిన్ అబ్దుల్ బాఖీ జర్ఖానీ ఇలా రాశారు: ఇది అదృశ్య వార్త, అది పూర్తై పోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ గారిని ప్రత్యేకంగా ప్రస్తావించడం కూడా ఒక పరోక్ష వార్తే, ఎందుకంటే దైవ నిర్ణయం ప్రకారం, హజ్రత్ ముఆజ్ గారు తరువాత అదే ప్రాంతానికి (సిరియా వైపు) వచ్చి, అక్కడే మరణించారు. హజ్రత్ ముఆజ్ ఈ స్థలాన్ని తోటలు, చెట్లతో నిండిన లోయగా మారుతుందని చూస్తారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సువార్త వాణి ద్వారా తెలిసి ఉండవచ్చు.

ఇబ్న్ వజ్జాహ్ అనగా అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ వజ్జాహ్ వీరి జీవిత కాలం: హిజ్రీ 199 నుండి 287 వరకు ఉండెను, ఉందులుస్ (స్పెయిన్) ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ ముహద్దిస్‌గా కొనసాగారు. నేను ఆ నీటి సెలయేరు చుట్టూ ఉన్న ఆ ప్రాంతమంతా చూశాను. చెట్ల పచ్చదనం, కళకళలాడటం ఎంతగా ఉన్నాయంటే, బహుశా ఈ పరంపర ప్రళయంవరకు కొనసాగవచ్చు. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి కూడా అదే విధంగా ఉంది.

**(షరఅ జర్కాని అలల్ మౌాహి సంపుటి 1, పేజి 436, దారుల్ అహ్యాా త్తరాసుల్ అరబి బీరూట్ 1997)(సీరే అలాముల్ నబీలా భాగం 10, పేజి 469 దారుల్ హదీస్ ఖాహిర 2006)**

అట్లాస్ సీరతె నబవి సల్లల్లాహు అలైహి వసల్లం అనే గ్రంథంలో తబూక్‌లోని ఈ నీటి సెలయేరు గురించి మరిన్ని వివరాలు ఈ విధంగా నమోదు చేయబడ్డాయి: తబూక్ షరియా విభాగం అధ్యక్షుడు షేఖ్ సాలిహ్ ఇలా తెలిపారు:ఈ సెలయేరు సుమారు పద్నాలుగు వందల సంవత్సరాల పాటు నిరంతరం ఉబుకుతూనే ఉంది. అయితే, రెండు సంవత్సరాల క్రితం (ఆ గ్రంథం రాసినప్పటికి), నిస్సార ప్రాంతాలలో ట్యూబ్‌వెల్స్ (బోర్లు) వేస్తున్నప్పుడు, ఈ సెలయేరులోని నీరు ఆ ట్యూబ్‌వెల్స్ వైపు మళ్లిపోయింది. దాదాపు ఇరవై ఐదు ట్యూబ్‌వెల్స్‌లో పంపిణీ అయినందున ఈ సెలయేరు ఇప్పుడు ఎండిపోయింది." ఆ తర్వాత షేఖ్ సాలిహ్ మమ్మల్ని ఒక ట్యూబ్‌వెల్ వద్దకు కూడా తీసుకు వెళ్లారు. అక్కడ మేము చూసినప్పుడు, నాలుగు అంగుళాల పైపు అమర్చబడి ఉంది. ఎలాంటి యంత్ర సహాయం లేకుండానే, ఆ పైపు నుండి నీరు పూర్తి వేగంతో బయటకు వస్తోంది. దాదాపుగా ఇదే పరిస్థితి ఇతర ట్యూబ్‌వెల్స్‌లో కూడా ఉందని మాకు చెప్పబడింది. ఇది పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుత శుభం ఏమిటంటే, నేడు తబూక్‌లో అపారమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉంది. మదీనా, ఖైబర్ ప్రాంతాలు మినహా, మరెక్కడా ఇంత నీరు చూసే అవకాశం మాకు దొరకలేదు. నిజం చెప్పాలంటే, తబూక్‌లోని నీరు ఆ రెండు ప్రాంతాల కంటే కూడా ఎక్కువగా ఉంది. ఈ నీటిని ఉపయోగించుకుని, ఇప్పుడు తబూక్‌లో అన్ని వైపులా తోటలు పెంచ బడుతున్నాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం, తబూక్ ప్రాంతం తోటలతో నిండిపోయింది, రోజురోజుకు మరింత నిండుతూ ఉంది.

**(అట్లాస్ సీరత్‌నబవి సల్లల్లాహు అలైహి వసల్లం డాక్టర్‌షౌఖీ అబూ ఖలీల్ అనువాదం పేజి 431 దారుస్సలాం)**

తబూక్ యుద్ధంలో కాపలా బాధ్యత గురించి కూడా రాయబడి ఉంది. తబూక్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇబాద్ బిన్ బిషర్ రజియల్లాహు అన్హు గారిని ప్రత్యేక రక్షణ బాధ్యతకు నియమించారు. ఆయన తన సహచరులతో కలిసి సైన్యం చుట్టూ తిరుగుతూ ఉండేవారు. ఒక రోజు ఆయన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇలా విన్నవించుకున్నారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము మా వెనుక ఉదయం వరకు తక్బీర్ ("అల్లాహు అక్బర్") శబ్దాలు వింటున్నాము. మమ్మల్ని కాపాడుకోవడానికి మాలో ఎవరికైనా చుట్టూ తిరగమని మీరు ఆదేశించారా?" ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "నేను అలా ఆదేశించలేదు, కానీ బహుశా కొంతమంది ముస్లింలు స్వచ్ఛందంగాఈ పని చేస్తుండవచ్చు" అని అన్నారు. అప్పుడు తాను డ్యూటీ వేయబడలేదు, కానీరసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న ప్రేమతో స్వయంగా ఈ పని చేస్తున్న హజ్రత్ సల్కాన్ బిన్ సలామా రజియల్లాహు అన్హు, ఇలా మనవి చేశారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను నా పది మంది అశ్వదళ ముస్లింలతో బయలుదేరి, ఈ డ్యూటీలో ఉన్న వారిని కూడా రక్షిస్తాను." దీనిపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ (ప్రార్థన) చేస్తూ ఇలా అన్నారు:

"దైవ మార్గంలో రక్షణ కల్పించే వారిని రక్షించే వారికి అల్లాహ్ దయ చూపుగాక! ప్రజల నుండి గానీ లేదా జంతువుల నుండి గానీ మీరు ఎవరినైతే రక్షించారో, వారిలో ప్రతి ప్రాణికి, జంతువుకు బదులుగా మీకు ఒక ఖీరాత్ చొప్పున ప్రతిఫలం లభిస్తుంది."ఒక ఖీరాత్ సుమారు రెండు గ్రాముల బంగారం బరువు ఉంటుంది.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 453, జికర్ మన్ ఇస్తమలా సల్లల్లాహు అలైహి వసల్లం అలల్ హర్సు బి తబూక్ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

ఒక ఉల్లేఖనంలో, తబూక్ ప్రయాణంలో ప్రజల పరిస్థితి ఎలా ఉండెననగా ప్రతి విడిది సమయంలో కొంతమంది వెనుకబడి పోయేవారు. అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ రోజు ఫలానా వ్యక్తి వెనుకబడి పోయాడు" అని విన్నవించేవారు. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనేవారు: "మీరు అతనిని వదిలేయండి. అతనిలో ఏమైనా మంచి ఉంటే, అల్లాహ్ అతనిని మీతో కలుపుతాడు. ఒకవేళ దానికి భిన్నంగా ఏమైనా జరిగితే, అల్లాహ్ అతని నుండి మీకు విముక్తి కలిగిస్తాడు."ఇదే సందర్భంలో, ఎవరో వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! హజ్రత్ అబూ జర్ రజి వెనుకబడిపోయారు, ఆయన ఒంటె చాలా నెమ్మదించింది" అని చెప్పారు. ప్రవక్త (స) సల్లల్లాహు అలైహి వసల్లం మళ్లీ ఇలా అన్నారు: "మీరు అతనిని వదిలేయండి. అతనిలో ఏమైనా మంచి ఉంటే, అల్లాహ్ అతనిని మీతో కలుపుతాడు. ఒకవేళ మంచికి భిన్నంగా ఏమైనా జరిగితే, అల్లాహ్ అతని నుండి మీకు విముక్తి కలిగిస్తాడు." హజ్రత్ అబూజర్ రజియల్లాహు అన్హు పరిస్థితి ఏలా ఉండెననగా ఆయన ఒంటె చాలా ఇబ్బంది పెట్టి, పూర్తిగా బలహీనపడింది. హజ్రత్ అబూ జర్ రజి తమ ఒంటె పూర్తిగా బలహీనపడగానే, దానిపై నుండి దిగి, తమ సామాను తమ వీపుపై వేసుకుని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నడుచుకుంటూ బయలుదేరారు.కొన్ని ప్రాంతాల తర్వాత, ఒకచోట విడిది చేసినప్పుడు, ముస్లింలలో ఒకరు చూసి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! దారిలో ఒక వ్యక్తి ఒంటరిగా నడుచు కుంటూ వస్తున్నాడు" అని చెప్పారు.అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: అతను అబూ జరే అయితే ఎంత బాగుంటుంది!" ప్రజలు శ్రద్ధగా చూసి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ ప్రమాణం!, అతడు అబూ జరే" అని చెప్పారు. అప్పుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:

"అల్లాహ్ అబూ జర్‌పై దయ చూపుగాక. అతడు ఒంటరిగా నడిచాడు, ఒంటరిగానే మరణిస్తాడు, ఒంటరిగానే లేప బడతాడు."

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హిష్షామ్ పేజి 819-820 ఘజ్వాయే తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ జర్ రజియల్లాహు అన్హు గురించి చెప్పిన ఒంటరి తనం గురించిన మాట, హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఖలీఫాగా ఉన్న సమయంలో అక్షరాలా నెరవేరింది. హజ్రత్ అబూ జర్ తమ కుటుంబ సభ్యులతో సహా మదీనా వెలుపల రబ్జా అనే ప్రాంతంలో నివసించారు. రబ్జా మదీనా నుండి మూడు రోజుల ప్రయాణ దూరంలో, సుమారు 96 మైళ్ల దూరంలో ఉన్న ప్రదేశం. ఆయనతో పాటు ఆయన భార్య, పిల్లలు, ఒక బానిస మాత్రమే ఉన్నారు. అప్పుడు అక్కడ వేరే జనావాసం ఏదీ లేదు. ఆయన మరణ సమయం దగ్గరపడగానే, ఆయన భార్య ఒంటరితనం, కఫన్ (శవవస్త్రం) లేకపోవడం వల్ల ఆందోళన చెంది, ఏడవడం ప్రారంభించారు.అప్పుడు హజ్రత్ అబూ జర్ ఆమెతో, "ఏడవద్దు" అని అన్నారు. ఆ తర్వాత ఇలా చెప్పారు: "మీలో ఒక వ్యక్తి అరణ్యంలో మరణిస్తాడని, అతని జనాజా (అంత్యక్రియల నమాజు)లో విశ్వాసం గల ఒక సమూహం పాల్గొంటుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంచెప్పినట్లు నేను విన్నాను."అదే విధంగా ఆయన తన భార్యతో, "నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాట చెప్పినప్పుడు, అక్కడ ఉన్న ప్రజలందరూ అప్పటికే మరణించారు, ఎవరూ అరణ్యంలో ఒంటరిగా మరణించలేదు. ఆ వ్యక్తిని నేనే" అని అన్నారు. "నువ్వు ఆందోళన చెందకు. నేను చనిపోయినప్పుడు, నాకు స్నానం చేయించి, నా మృతదేహాన్ని మదీనా వైపు వెళ్లే దారిలో ఉంచు" అని చెప్పారు. ఆయన భార్య అలాగే చేసింది. కొద్దిసేపటికే, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు తన సహచరులతో కలిసి ఆ దారి గుండా వెళుతున్నారు. వారు ఇరాక్ నుండి ఉమ్రా ఉద్దేశంతో వెళుతున్నారు. అది హజ్రత్ అబూ జర్ గారి జనాజా అని వారికి తెలియగానే, వారి కళ్ళల్లో నీళ్లు వచ్చాయి, ఏడుస్తూ, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యం చెప్పారు. అబూ జర్ ఒంటరిగా నడిచాడు, ఒంటరి గానే మరణిస్తాడు" అని అన్నారు.

ఆ తర్వాత, ఆయన తన సహచరులతో కలిసి జనాజా నమాజు చదివి, అక్కడే సమాధి చేశారు. ఆ తర్వాత తన సహచరులకు తబూక్ యుద్ధంకు సంబంధించిన హజ్రత్ అబూ జర్ గారి పూర్తి సంఘటనను వివరించి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాట ఎలా నెరవేరిందో తెలిపారు.

**(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పేజి 170, కథనము 21700, 21701, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్) (సీరతుల్ హలబియ్య సంపుటి 3, పేజి 190-191 ఘజ్వాయే తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002) (ఇన్‌సాబుల్ అష్రాఫ్ లిల్ బలాజిర్ భాగం 9, పేజి 443, దారుల్ ఫికర్ 1996) (లూలుఉన్ మక్‌నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9 పేజి 483 - 484 దారుస్సలాం) (దాయిరే మాఆరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9 పేజి 487-488 బజమే ఇక్బాల్ లాహోర్) (ఫ్రాంగ్ సీరత్ పేజి 130, 226 జవార్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచి 2003)**

హజ్రత్ వాసిలా బిన్ అస్ఖఅ రజియల్లాహు అన్హు సైన్యంతో కలవడం కూడా ఈ ప్రయాణంలోని ఒక సంఘటన. ఈయన తబూక్ యుద్ధంకు కొద్ది రోజుల ముందు మదీనాకు వచ్చి ముస్లిం అయ్యారు. ఆయన మదీనాలో ఉన్నప్పుడే, నబీ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ కోసం సిద్ధం కావాలని ప్రకటించారు.

**(ఉసదుల్ ఘాబా సంపుటి 5, పేజి 399 వాసిలా బిన్ అస్ఖఅ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003) ( లూలుఉన్ మక్‌నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9 పేజి 532 దారుస్సలాం)**

హజ్రత్ వాసిలా బిన్ అస్ఖఅ ఉల్లేఖించిన దాని ప్రకారం: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం సందర్భంగా ప్రకటన చేయించారు. నేను నా ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి, అనుచరులు అప్పటికే బయలుదేరి వెళ్లారు. నేను నగరంలో, "ఎవరైనా ఒక వ్యక్తిని తనతో పాటు సవారి చేయించి, దానికి బదులుగా యుద్ధంలో లభించే ధనంలో నా వాటాను తీసుకునే వ్యక్తి ఉన్నాడా?

అని అడగడం మొదలు పెట్టాను. ఒక వృద్ధ అన్సారీ అనుచరుడు ఇలా అన్నారు: "సరే, మేము నీ వాటాను తీసుకుంటాము, నిన్ను మాతో పాటు సవారి చేయిస్తాము, తినిపిస్తాము, తాగిస్తాము." అందుకు నేను, "అవును, నాకు ఈ షరతు అంగీకారమే" అని చెప్పాను. "ఆ వ్యక్తిని నేనే" అని చెప్పాను. ఆ వృద్ధుడు, "సరే, అయితే అల్లాహ్ శుభంతో బయలుదేరు" అని అన్నారు. హజ్రత్ వాసిలా ఇలా అన్నారు: "ఆ విధంగా నేను చాలా మంచి సహచరుడితో బయలుదేరాను. చివరకు అల్లాహ్ మాకు యుద్ధ సంపదను అనుగ్రహించాడు. నా వాటాలో కొన్నివేగంగా పరిగెత్తే ఒంటెలు వచ్చాయి. నేను వాటిని తోలుకుంటూ నా సహచరుడి వద్దకు తీసుకు వచ్చాను. ఆ సహచరుడు బయటకు వచ్చి, తన ఒంటెపై వెనుక వైపు కూర్చుని, "వీటిని నా వైపు వీపు చేసి నడిపించు అని అన్నాడు. ఆ తర్వాత, వీటిని నా వైపు ముఖం చేసి నడిపించు అని అన్నాడు. ఆ తర్వాత నీ ఒంటెలు చాలా మంచివని అన్నాడు. నేను ఇది మీరు షరతు పెట్టిన మీ సొత్తు అని అన్నాను. దానికి ఆయన, ఓ అబ్బాయీ! ఇది నీ వాటా, నువ్వే ఉంచుకో. నా ఉద్దేశ్యం ఈ వాటాను తీసుకోవడం కాదని అన్నాడు.

**(సునన్ అబీ దావూద్ కితాబుల్ జిహాద్ ఫీ రజులి యుక్రీ దాబ్బతు అలా నిస్ఫి ...... హదీస్ 2676)**

ఏదేమైనా ఆ సాకుతో ఆయన యుద్ధంలో పాలుపంచుకున్నారు.

అదే విధంగా, హజ్రత్ అబూ ఖైసమా రజియల్లాహు అన్హు సైన్యంతో కలసిన సంఘటన కూడా ప్రస్తావించబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ సమూహం నుండి వెనుకబడిపోయిన అనుచరులలో హజ్రత్ అబూ ఖైసమా కూడా ఒకరు. తెలిసిన విషయం ఏమిటంటే, ఆ రోజుల్లో ఆయన మదీనాలో లేకుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ ప్రయాణానికి బయలుదేరిన కొద్ది రోజుల తర్వాత, తీవ్రమైన వేడి ఉన్న ఒక రోజు ఆయన మదీనాలోని తన ఇంటికి చేరుకున్నారు. ఆయన చూసినప్పుడు, తన ఇద్దరు భార్యలు తోటలో తమ తమ గుడిసెలపై నీళ్లు చల్లి చల్లగా చేశారు, ఆయన కోసం చల్లటి నీరు సిద్ధంచేశారు. ఆయన కోసం ఆహారంకూడా తయారు చేశారు.

హజ్రత్ అబూ ఖైస్మా గుడిసె ద్వారం వద్ద నిలబడి, తన భార్యలు చేసిన ఏర్పాట్లను చూసి, ఇలా అన్నారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అయితే తీవ్రమైన మండుటెండలో, తీవ్రమైన వేడిమిలో, వేడి గాలుల ప్రయాణంలో ఉన్నారు, అబూ ఖైసమా చల్లని నీడలో, మంచి ఆహారంతో, అందమైన భార్యల వద్ద, తన సొంత వస్తువులలో ఉండిపోయాడు. ఇది ఏ మాత్రం న్యాయం కాదు." ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: "అల్లాహ్ ప్రమాణం!, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకునే వరకు, మీలో ఎవరి దగ్గరకూ రాను.

మీరిద్దరూ నా కోసం ప్రయాణ సామాగ్రి సిద్ధం చేయండి అని అన్నారు. ఆ ఇద్దరూ అలాగే చేశారు. ఆ తర్వాత అబూ ఖైసమా ఒంటెపై స్వారీ చేసి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక బయలు దేరారు. ఒక మధ్యాహ్నం, తీవ్రమైన ఎండ, వేడి గాలులలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దూరంగా ఎడారిలో ఒక సవారి వస్తున్నట్లు కనిపించింది. ఇబ్న్ హిషామ్ ఉల్లేఖనం ప్రకారం, అప్పటికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ చేరుకున్నారు. ప్రవక్త (స) ఇలా అన్నారు: "అతను అబూ ఖైసమా అయితే ఎంత బాగుండు!". అతను దగ్గరకు రాగానే, అనుచరులు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ ప్రమాణం!, అతడు అబూ ఖైసమా అన్సారీయే" అని చెప్పారు. ఆయన తన ఒంటెను నిలబెట్టి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై, సలాం సమర్పించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనను అడిగారు: "ఓ అబూ ఖైసమా! నువ్వు ఎందుకు వెనుకబడి పోయావు?" అప్పుడు ఆయన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విషయం అంతా వివరించారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనకు శుభం కోసం దుఆచేశారు.

**(సీరతున్న బవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 817-818, ఘజ్వాయే తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001) (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పేజి 89 అబూ ఖైసమా అన్సారి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1971)**

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఈ సంఘటనను కూడా ప్రస్తావించారు. ఆయన రాసిన దాని ప్రకారం: చరిత్రలో ఇట్లు గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ వైపు బయలు దేరినప్పుడు, కొంతమంది అనుచరులు వెనుకబడి పోయారు. వారిలో అబూ ఖైసమా కూడా ఒకరు. ఈయన చాలా ధార్మిక వ్యక్తి. ఆయన వెనుకబడతారని ఎవరూ ఊహించలేదు, కానీ యుద్ధం కోసం బయలు దేరమని ఆదేశించినప్పుడు, ఆయన ఇంట్లో లేకుండిరి. ఆయన ఇంటికి వచ్చినప్పుడు, ఆయన భార్య ఆయన కోసం ఎదురు చూస్తూ ఉంది, ఏదో మాట్లాడాలని ఆకాంక్షిస్తున్నట్లుగా. ఆయన భార్య ఆ కోరికను పట్టించుకోకుండా, ఆమెను అడిగారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లిపోయారా?" ఆయన భార్య, "కొంచెం కూర్చోండి" అని అంది. దానికి ఆయన ఇట్లు సమాధానం ఇచ్చారు: "దేవుడి ప్రవక్త అయితే యుద్ధం కోసం బయలుదేరి వెళ్లారు, కానీ నేను ఇంట్లో విశ్రాంతి తీసుకుంటానా? అబూ ఖైసమా వల్ల అది సాధ్యం కాదు!" ఆయన వెంటనే బయటికి వచ్చి, గుర్రాన్ని సిద్ధం చేసి, దానిపై స్వారీ చేసి, ఆ మార్గంలో బయలుదేరారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇక్కడ గుర్రం గురించి ప్రస్తావించారు. మునుపటి ఉల్లేఖనాలలో కొన్ని చోట్ల ఒంటె ప్రస్తావన ఉంది లేదా ఇది పొరపాటున గుర్రం అని చెప్పబడి ఉండవచ్చు. ఏదేమైనా, రెండు ఉల్లేఖనాలు కూడా ఉండి ఉండవచ్చు. ఏదేమైనా, ఆయన ఒక సవారిని తీసుకుని బయలుదేరారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లిన మార్గంలోనే ఆయన ప్రయాణం ప్రారంభించారు. చివరకు, తొందరగా ప్రయాణించి, అనేక ప్రాంతాల తర్వాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యంతో కలిసిపోయారు. ఆయన సైన్యానికి చేరువైనప్పుడు, కొంతమంది అనుచరులు దూరం నుండి ధూళి రేణువులు లేవడం చూసి, 'ఎవరు వస్తున్నారు?' అని ఆలోచించడం మొదలుపెట్టారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: " కున్ అబా ఖైసమా – అబూ ఖైసమా అయ్యుండు గాక!" ఇక్కడ వచ్చేది ఎవరైనా సరే, వారు అబూ ఖైసమా గా మారిపోవాలని ఈ వాక్యం అర్థంకాదు. కాబట్టి, నా కోరిక ఏమిటంటే, వచ్చే వ్యక్తి అబూ ఖైసమా అయ్యుండాలని దాని అర్థం.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పేజి 168-169 ప్రచురణ 2004, ఖాదియాన్)**

'కున్'అనే పదానికి వివరణ ఇస్తూ, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు మరొక చోట ఇలా రాశారు. ఈ ఉల్లేఖనమూ ఆయన 'తఫ్సీర్ కబీర్' నుండి తీసుకోబడింది. ఇది కూడా ఆ 'తఫ్సీర్ కబీర్' దే. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి 'కున్' పదాన్ని వివరిస్తూ ఇలా రాశారు:

"గుర్తుంచుకోండి, అరబీ భాషలో 'కున్' అనే పదాన్ని ఒకరిని పిలవడానికి మాత్రమే కాక, కేవలం 'కోరికను వ్యక్తపరచడానికి' కూడా ఉపయోగిస్తారు. దానికి ఉదాహరణగా: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సిరియా వైపు సైన్యాన్ని నడిపించినప్పుడు, అబూ ఖైసమా అనే అనుచరుడు ఉండిరి. ఆయనపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గొప్ప నమ్మకం ఉండేది, ప్రవక్త (స) ఆయనను చాలా ప్రేమించే వారు. తమ విధిని నిర్వర్తించడంలో ఆయన నిర్లక్ష్యం చేయరని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమ్మేవారు. కానీ, ప్రవక్త (స) సైన్యంతో నగరం నుండి కొంత దూరం వెళ్ళిన తరువాత, తన అనుచరులను పరిశీలించినప్పుడు, అబూ ఖైసమా కనిపించలేదు. ఇందుకు ప్రవక్త (స)కు చాలా విచారం కలిగింది, "నేను అతనిపై ఎంతో మంచి అభిప్రాయం పెట్టుకున్నాను, కానీ అతను ఈ జిహాద్‌లో వెనుకబడి పోయాడు" అని అనుకున్నారు. ప్రవక్త (స) ముందుకు వెళుతుండగా, ఎవరో, "హుజూర్ ! వెనుక నుండి ఎవరో వస్తున్నారు" అని చెప్పారు. ప్రవక్త (స) ఆ వైపు చూసి, ఇలా అన్నారు: కున్ అబా ఖైసమా?. ఆ దుమ్ము తొలగి, ఆ వ్యక్తి దగ్గరకు వచ్చినప్పుడు, ప్రజలు చూసి, అతడు అబూ ఖైసమా గానే అని గుర్తించారు. దీనిపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, తన కోరికను ఇంత త్వరగా నెరవేర్చినందుకు అల్లాహ్‌ను ప్రశంసించారు.

ఇప్పుడు కున్ అబా ఖైసమా అనేదానికి అర్థం మరెవరో వస్తున్నా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తి అబూ ఖైసమా గా మారిపోవాలని ఆదేశించారని' కాదు. బదులుగా దేవుడు దయచేసి, ఈ వచ్చే వ్యక్తి అబూ ఖైసమా కావాలని' కున్ అబా ఖైసమా అని అర్థం. కాబట్టి, అరబీ భాషలో కోరికను వ్యక్త పరచడానికి కూడా కొన్నిసార్లు 'కున్' అనే పదాన్ని ఉపయోగించడం అనేది ఒక జాతీయము.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 5, పేజి 250, ప్రచురణ 2004 ఖాదియాన్)**

వారు ఏ సూక్తి గురించి వివరించారో నేను దానిని చదవలేదు కానీ ఏదేమైనా 'కున్' అనే పదానికి సంబంధించిన వివరణ పూర్తయింది. మిగతా విషయాలు ఇన్షా అల్లాహ్ తరువాత వివరింతును.

రబ్వా లోని మస్జిద్ పై జరిగిన దాడిలో గాయపడిన వారందరి కోసం ప్రార్థించండి. అల్లాహ్ తీవ్రంగా గాయపడిన వారిని తన ప్రత్యేక రక్షణలో ఉంచి, వారికి త్వరగా సంపూర్ణ స్వస్థత ప్రసాదించుగాకా!. పాకిస్తాన్‌లో వ్యతిరేకుల ప్రతి పన్నాగాన్ని అల్లాహ్ నిర్వీర్యం చేయుగాకా!. రబ్వాలో కూడా నేడు ఖత్మ్-ఎ-నబువ్వత్ పేరుతో ఒక సభ జరుగుతోంది, మరియు మౌల్వీలు చెప్పాలనుకున్న చెత్త, దుర్భాష మాట్లాడి ఉంటారు లేదా మాట్లాడి ఉండవచ్చు. బహుశా ఆ సభ ముగిసిపోయి ఉంటుంది. అల్లాహ్ వారికీడు నుండి రక్షించుగాకా!.

ఇదే విధంగా బంగ్లాదేశ్‌లోని అహ్మదీయుల కోసం కూడా ప్రార్థించండి. అక్కడ కూడా వ్యతిరేకుల దురుద్దేశాలు కనిపిస్తున్నాయి. అల్లాహ్ అక్కడ కూడా ప్రతి అహ్మదీని సురక్షితంగా ఉంచుగాకా.

పాలస్తీనా ప్రజలకోసం కూడా ప్రార్థించండి. అల్లాహ్ వారిపై దయచూపుగాకా! అన్యాయం చేసే వారి నుండి వారికి విముక్తి ప్రసాదించుగాకా. యుద్ధ విరమణ అని చెప్పబడుతున్నది కేవలం పేరుకే. గత రెండు రోజులలో జరిగిన సంఘటనలు, అది కేవలం నామమాత్రపు యుద్ధ విరమణ అని రుజువు చేశాయి. అల్లాహ్ ఆ బాధిత ప్రజలను అన్యాయం నుండి కాపాడుగాకా!, అన్యాయం చేసేవారిని శిక్షించుగాకా!.

# జుమా ప్రసంగము

**తహ్రీక్-ఎ-జాదిద్ 1934లో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చే ప్రారంభించబడింది. అహ్రార్‌లు ఆ సమయంలో జమాత్‌పై వ్యతిరేకత ప్రారంభించడంతో దీని అవసరం ఏర్పడింది. వారు తీవ్రమైన గొడవ సృష్టించి, వ్యతిరేకత తుఫానును రేకెత్తించారు మరియు భూమిపై నుండి అహ్మదీయత్‌ను సమూలంగా నిర్మూలిస్తామని, ఖాదియాన్‌లో ఏమీ మిగలకుండా చేస్తామని, దానిని పూర్తిగా నాశనం చేస్తామని ప్రకటించారు.**

---

**తహ్రీక్-ఎ-జదీద్ పథకం కిందనే ప్రపంచ వ్యాప్తంగా మిషనరీలకు శిక్షణ ఇవ్వబడుతుంది, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఆరు లేదా ఏడు దేశాలలో జామియాలు (విశ్వవిద్యాలయాలు) స్థాపించబడ్డాయి. అక్కడి నుండి మిషనరీలకు శిక్షణ ఇచ్చి, ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశాన్ని తెలియజేయడానికి ప్రపంచమంతటా పంపబడుతున్నారు.**

---

**గత సంవత్సరం తహ్రీక్-ఎ-జదీద్ యొక్క 91వ సంవత్సరం, అది ఇప్పుడు పూర్తయింది, మరియు ఈ రోజు నేను 92వ సంవత్సరం ప్రారంభాన్ని ప్రకటిస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, జమాత్‌కు 19.55 మిలియన్ల త్యాగాన్ని సమర్పించే అవకాశం లభించింది, ఇది గత సంవత్సరం కంటే సుమారు 15 లక్షల 64 వేల పౌండ్స్ పెరుగుదల.**

---

**భారతదేశంలో, మొదటి పది రాష్ట్రాలు: కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, జమ్మూ, కాశ్మీర్, కర్ణాటక, పంజాబ్, బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ.**
**ఆర్థిక త్యాగాల పరంగా భారతదేశంలోని మొదటి పది స్థానిక జమాత్‌లు: హైదరాబాద్, కోయంబత్తూరు, తమిళనాడు, ఖాదియాన్, కాలికట్, మేలపాలయం మంజేరి, కేరళ, బెంగళూరు, కెరాంగ్, కోల్‌కతా, కెరోలాయ్.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ క్రీ.శ 07 నవంబర్ 2025, ( 07 నభువ్వత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ۔ (البقرۃ:262)

ఈ సూక్తి యొక్క అనువాదం ఈ విధంగా ఉంది: "అల్లాహ్ మార్గంలోతమ సంపదను ఖర్చు చేసే వారి సారూప్యత ఒక ధాన్యపు గింజను పోలి ఉంటుంది, ఇది ఏడు కంకులై, ప్రతి ఒక కంకిలో వంద గింజలు పండుతుంది. మరియు అల్లాహ్ తాను కోరుకున్న వారికి దానిని మరింత పెంచుతాడు మరియు అల్లాహ్ సర్వ వర ప్రదాత, సర్వజ్ఞుడు." (పవిత్ర ఖురాన్, బఖరా, సూక్తి 262)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, నవంబర్ 1 నుండి, తహ్రీక్-ఎ-జాదిద్ యొక్క కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతుంది. తహ్రీక్-ఎ-జాదిద్ కొత్త సంవత్సరం అధికారికంగా ప్రకటించబడింది మరియు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వివిధ జమాత్‌లు చేసిన ఆర్థిక త్యాగాలను కూడా ప్రస్తావించడం జరుగుతుంది. అదేవిధంగా, ఆర్థిక త్యాగాలు చేయడం యొక్క ప్రాముఖ్యతను కూడా క్లుప్తంగా ప్రస్తావించడం జరుగుతుంది.

ఆర్థిక త్యాగం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించే ముందు, నేను తహ్రీక్-ఎ-జాదిద్ నేపథ్యాన్ని క్లుప్తంగా ప్రస్తావిస్తాను. తహ్రీక్-ఎ-జాదిద్ 1934లో స్థాపించబడింది – నేను ఈ చరిత్రను ప్రస్తావిస్తాను ఎందుకంటే కొంత మంది కొత్త అహ్మదీలు, యువకులు మరియు పిల్లలు ఉన్నారు, వారికి తెలియదు. నేను చెప్పినట్లుగా, తహ్రీక్-ఎ-జాదిద్ 1934లో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చే ప్రారంభించబడింది. అహ్రార్‌లు ఆ సమయంలో జమాత్‌పై వ్యతిరేకత ప్రారంభించడంతో దీని అవసరం ఏర్పడింది. వారు తీవ్రమైన గొడవ సృష్టించి, వ్యతిరేకత తుఫానును రేకెత్తించారు మరియు భూమిపై నుండి అహ్మదీయత్‌ను సమూలంగా నిర్మూలిస్తామని, ఖాదియాన్‌లో ఏమీ మిగలకుండా చేస్తామని, దానిని పూర్తిగా నాశనం చేస్తామని ప్రకటించారు. అదే విధంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పవిత్ర సమాధి ఉన్న బహిష్తి మఖ్బరాను అపవిత్రం చేయాలని కూడా వారు సంకల్పించారు. ఇటువంటి వ్యక్తులకు ఇది ఒక సాధారణ పని. ఆ సమయంలో, ప్రభుత్వం జమాత్‌కు సరిగ్గా రక్షణ కల్పించడం లేదు. వాస్తవానికి, అది విరోధులకు మద్దతు ఇస్తోందని చెప్పడం సముచితం. అటువంటి సమయంలో, హజ్రత్ ముస్లేహ్-మౌవూద్ (ర.అ.) జమాత్‌ను ఒక నిధిని స్థాపించమని ప్రోత్సహించారు, తద్వారా వారు ఇస్లాం మరియు అహ్మదీయత్ సందేశాన్ని ప్రపంచ నలుమూలలకు వ్యాపింపజేయగలరు. మరియు విరోధుల దుశ్చర్యలు, గొడవలను ఎదుర్కోవడానికి మరియు జమాత్‌కు వ్యతిరేకంగా వ్యాపిస్తున్న ప్రచారాన్ని ఖండించడానికి జమాత్ యొక్క సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయగలరు. అంతేకాకుండా, కేవలం ప్రచారాన్ని ఖండించడమే కాకుండా, ఇస్లాం అహ్మదీయత్ సందేశాన్ని వ్యాపింప జేయడం, ప్రచారం యొక్క హక్కులను కూడా నెరవేర్చాలి. ఎందుకంటే అప్పటి వరకు జమాత్ తబ్లీగ్ యొక్క హక్కులను సమర్థవంతంగా నెరవేర్చలేదు. ఈ ఉద్దేశ్యంతో, హజ్రత్ ముస్లేహ్-మౌవూద్ (ర.అ.) తహ్రీక్-ఎ-జదీద్ పథకాన్ని ప్రకటించారు. తద్వారా దేశంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా ఇస్లాం మరియు అహ్మదీయత్ సందేశాన్ని వ్యాపింప జేయాలని, తద్వారా విరోధులు ఏ ప్రదేశంలోనూ మన ప్రయత్నాలకు హాని కలిగించడానికి ప్రయత్నించకుండా ఉండాలని కూడా ఆయన అన్నారు. ఒక చోట వ్యతిరేకత ఉంటే, మరొక చోట పురోగతి కనిపించాలి మరియు జమాత్ యొక్క పరిపాలనా మరియు సంస్థాగత నిర్మాణం నిరంతరం విస్తరిస్తూ ఉండాలి అని ఆశించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఈ రోజు మనం అహ్మదీయత్, నిజమైన ఇస్లాం సందేశం ప్రపంచంలోని ప్రతి మూలకు చేరిందని చూడగలుగుతున్నాము, మరియు మన మిషనరీలు ప్రపంచ వ్యాప్తంగా చురుకుగా సేవ చేస్తున్నారు. వివిధ దేశాలలో, మనము మసీదులను నిర్మించాము, మన పాఠశాలలు నడుస్తున్నాయి, మన ఆసుపత్రులు పనిచేస్తున్నాయి మరియు మన మిషనరీలకు ధార్మిక సేవ చేసే అవకాశం లభిస్తోంది. సాహిత్యం ప్రచురించబడుతోంది, ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేసే కేంద్ర స్టూడియోతో పాటు అనేక దేశాలలో ఎంటిఏ స్టూడియోలు స్థాపించబడ్డాయి మరియు రేడియో స్టేషన్లు కూడా స్థాపించబడ్డాయి. ఈ ప్రయత్నాలన్నింటికీ అయ్యే ఖర్చులు పాక్షికంగా ఇతర నిధుల ద్వారా కూడా సమకూర్చబడినప్పటికీ, వాటికి మద్దతు ఇవ్వడంలో తహ్రీక్-ఎ-జదీద్ కీలక పాత్ర పోషిస్తుంది.

తహ్రీక్-ఎ-జదీద్ పథకం కిందనే ప్రపంచ వ్యాప్తంగా మిషనరీలకు శిక్షణ ఇవ్వబడుతుంది, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఆరు లేదా ఏడు దేశాలలో జామియాలు (విశ్వవిద్యాలయాలు) స్థాపించబడ్డాయి. అక్కడి నుండి మిషనరీలకు శిక్షణ ఇచ్చి, ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశాన్ని తెలియజేయడానికి ప్రపంచమంతటా పంపబడుతున్నారు. ఇక అహ్రార్ ఉద్యమం యొక్క వాదన విషయాని కొస్తే, వారు ఖాదియాన్‌ను ఇటుక ఇటుకగా కూల్చివేసి, అహ్మదియ్యత్‌ను భూమిపై నుండి తుడిచి పెడతామని అన్నారు. మన ప్రత్యర్థులు ఈ రోజు కూడా అవే నినాదాలను లేవనెత్తుతున్నారు.

ఇటీవలే, వారు రబ్వాలో తమ సమావేశాలను నిర్వహించి, ఈ నినాదాలనే మళ్ళీ పునరావృతం చేశారు. కానీ ప్రతి సంవత్సరం, ఈ నినాదాలకు సమాధానం జమాత్ యొక్క పురోగతి మరియు అభివృద్ధి ద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క స్పష్టమైన ఆశీర్వాదాల ద్వారా ఇవ్వబడుతోంది. బైఅత్ చేసి జమాత్‌లో చేరేవారు ఈ ప్రత్యర్థులకు సమాధానంగా పనిచేస్తారు. నేడు, 220 దేశాలలో విస్తరించి ఉన్న జమాత్ విస్తరణ కూడా ఒక సమాధానంగా పనిచేస్తుంది. అహ్మదీయత్‌ను ఉనికి లేకుండా తుడిచివేస్తామని మీరు చెప్పుకుంటున్నారు. కాని సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ కృప వలన జమాత్ మరింత అభివృద్ధి చెందుతుంది. చెందుతూ పోతుంది. ఇదే వారికి సమాధానం.

మొత్తానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆచరణాత్మక మద్దతు మరియు సహాయం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వాగ్దానం నిజమని మరియు ఇప్పటికీ సత్యవంతముగానే ఉందని రుజువు చేస్తుంది. అహ్మదీయత్, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కృపతో, ఒక వ్యక్తి, ఒక సంస్థ, లేదా ఒక ప్రభుత్వం

నాటిన చెట్టు కాదు. ఇది దేవుడే నాటిన చెట్టు – ఇది ఒక శక్తివంతమైన, వర్ధిల్లుతున్న చెట్టు, దీని కొమ్మలు మొత్తం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాయి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని విస్తరిస్తూ మరియు ఫలాలను ఇస్తూనే ఉన్నాడు. ఈ జమాఅత్ ముందుకు సాగుతుంది మరియు మరింత బలంగా పెరుగుతుంది.

నేను పఠించిన సూక్తిలో, అల్లాహ్ తన మార్గంలో తమ సంపదను ఖర్చు చేసేవారి ఉదాహరణ ఒక గింజ లాంటిదని చెబుతున్నాడు – అనువాదం ముందు ఇవ్వబడినట్లుగా – అది పది వెన్నులను పెంచుతుంది మరియు ప్రతి వెన్నులో వంద గింజలు ఉంటాయి. వాస్తవానికి, అల్లాహ్ దానిని మరింత గుణిస్తాడు. మీరు తన మార్గంలో ఖర్చు చేసే దానికి ఎన్నడు ప్రతిఫలం ఇవ్వకుండా ఉండను అని అల్లాహ్ వాగ్దానం చేశాడు. బదులుగా, మీ త్యాగాన్ని ఏడు వందల రెట్లు లేదా అంతకంటే ఎక్కువ పెంచే శక్తి ఆయనకు ఉంది. ఈ ప్రకటన ద్వారా, అల్లాహ్ విశ్వాసుల హృదయాలను తెరిచి తన లక్ష్యంలో స్వేచ్ఛగా ఖర్చు చేయడానికి ప్రేరేపించాడు – అల్లాహ్ మత ప్రచారం కోసం, ఈ యుగంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు మహ్దీ మౌవూద్‌కు అప్పగించబడిన కర్తవ్యం మరియు నేడు వారి జమాత్‌కు అప్పగించబడిన కర్తవ్యం కోసం ఖర్చు చేయండి. ఫలితముగా మనం ఈ ప్రయోజనం కోసం ఖర్చు చేసినప్పుడు, అల్లాహ్ మన సంపదలో తన శుభములను ప్రసాదిస్తాడు. మనము ప్రతి సంవత్సరం వీటిని చూస్తాము మరియు నేను ఇలాంటి ఉదాహరణలను ప్రస్తావిస్తూనే ఉన్నాను. ఈ సంవత్సరం కూడా, అల్లాహ్ ప్రజల హృదయాలను ఎలా తెరిచాడు అనే దానికి లెక్కలేనన్ని ఉదాహరణలు ఉన్నాయి – మరియు చాలా చోట్ల, ప్రజలు ఆర్థిక సమస్యలకు ఎటువంటి ఆందోళన చెందకుండా నిస్వార్థంగా త్యాగం చేస్తూనే ఉన్నారు. ప్రతిఫలంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి అవసరమైన వాటిని అందిస్తున్నాడు లేదా వారికి హృదయ సంతృప్తిని ప్రసాదిస్తున్నాడు, తద్వారా వారి త్యాగం యొక్క ఫలితాలు వెంటనే కనిపించకపోయినా, వారు వేటినైతే త్యజించి త్యాగాలు చేస్తూ ఆనందాన్ని అనుభవిస్తున్నారో, అట్టి ఆర్థిక త్యాగాలు చేసినందుకు బదులుగా అల్లాహ్ తాలా వారు త్యజించిన వాటిని వారికి అనుగ్రహిస్తున్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలాంటి వారికి ఈ లోకంలోనూ, పరలోకంలోనూ ప్రతిఫలం లభిస్తుందని పేర్కొన్నాడు. చాలామంది తమ త్యాగాల ఫలాలను ఈ జీవితంలోనే అనుభవిస్తారు, అయితే పరలోకంలో లభించే ప్రతిఫలం అపారమైనది. పూర్వ పండితులు కూడా ఈ సూక్తిని ఇదే విధంగా వ్యాఖ్యానించారు. ఉదాహరణకు, ఇమామ్ రాజీ రహ తన వ్యాఖ్యానంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒకరి సంపదను అనేక రెట్లు తిరిగి ఇస్తానని వాగ్దానం చేశాడని రాశారు. అల్లాహ్ తాలా తనకున్న ప్రాణం పోసే, మరణాన్ని ఇచ్చే శక్తిని ఆధారంగా పేర్కొన్నాడని ఆయన రాశారు. ఈ దైవిక శక్తి లేకపోతే, ఆయన మార్గంలో ఖర్చు చేయాలనే ఆజ్ఞకు ఎలాంటి విలువ ఉండదు, ఎందుకంటే ప్రతిఫలం ఇవ్వడానికి లేదా శిక్షించడానికి ఎవరూ లేకపోతే, ఆయన మార్గంలో ఖర్చు చేయడం నిరర్థకం అవుతుంది. ప్రతిఫలం లేదా శిక్ష లేకపోతే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్, "నా మార్గంలో ఖర్చు చేయండి, నేను మీకు ప్రతిఫలం ఇస్తాను" అని చెప్పడు. దీని అర్థం, ఆయన మార్గంలో త్యాగం చేసేవారికి ఆయన మాత్రమే ప్రతిఫలం ఇస్తాడు, అదేవిధంగా, పాపం చేసేవారిని ఆయన శిక్షిస్తాడు. ఈ సందర్భంలో, ఆయన ఇలా రాశారు: మరో మాటలో చెప్పాలంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఖర్చు చేసే వారితో ఇలా అంటున్నాడు: "నేను మిమ్మల్ని సృష్టించానని మరియు మీపై నా అనుగ్రహాలను పూర్తి చేశానని మీకు తెలియదా?. ప్రతిఫలం ఇవ్వడానికి మరియు బహుమతిని ప్రసాదించడానికి నాకున్న శక్తి గురించి మీకు తెలుసు. కాబట్టి, మీకు ఉన్నటు వంటి ఈ జ్ఞానం మీరు సంపదను ఖర్చు చేయడానికి మిమ్మల్ని ప్రేరేపించాలి." ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే స్వల్పానికి బదులుగా సమృద్ధిని ప్రసాదిస్తాడు, మరియు ఒకే గింజను విత్తినవానికి ఆయన ఏడు వెన్నులను మొలిపిస్తాడని, మరియు ప్రతి వెన్నులో వంద గింజలు ఉంటాయి. ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ వారు ఇలా పేర్కొన్నారు. " యున్ఫిఖూన అమ్వాల హుం ఫీ సబీలిల్లాహి " అనగా "వారు తమ సంపదను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తారు", ఇక్కడ "అల్లాహ్ మార్గం" అంటే మతం అని అర్థం.

**(ఇమామ్ ఫఖరొద్దిన్ రాజీ, అల్-తఫ్సిరే-కబీర్, సంపుటి 4, పేజీ 39, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్)**

దేవుని మతం కోసం ఖర్చు చేస్తుంటారు. నిజానికి, అహ్మదీయ జమాత్‌లో అల్లాహ్ తన వాగ్దానాన్ని మరియు ఈ దైవిక హామీని ఎలా నెరవేరుస్తున్నాడో మనం నిరంతరం చూస్తున్నాము.

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా ఈ సూక్తిని వివరించారు: " ఒకవేళ మీరు ధార్మిక అవసరాల మీ సంపదను ఖర్చు చేస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒకే విత్తనం నుండి ఏడు వందల గింజలను ఉత్పత్తి చేసినట్లే, అతను మీ సంపదను అనేక రెట్లు పెంచి మీకు మరింత గొప్ప పురోగతిని ప్రసాదిస్తాడు .అల్లాహ్ ఈ పదాలలో అనగా " వల్లాహు యుజాఇఫు లిమన్ య్యషాఉ " సూచించినట్లుగా: ఇలా ఎల్లప్పుడూ జరుగుతూనే ఉందని చరిత్ర సాక్ష్యమిస్తుంది. హజ్రత్ అబూబకర్ రజి నిజంగా గొప్ప త్యాగాలు చేసాడు. కాని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి ఖలీఫాగా నియమించి, వారికి అపారమైన ప్రతిఫలంను అనుగ్రహించినప్పుడు, ఆ ప్రతిఫలం ముందు వారి త్యాగాలకు ఏ స్థాయి ఉంటుంది?. అదేవిధంగా, హజ్రత్ ఉమర్ రజి కూడ సమృద్ధిగా ఇచ్చాడు, అయినప్పటికీ వారికి కూడ చాలా ఎక్కువ స్థాయిలో ప్రతిఫలం లభించింది. హజ్రత్ ఉస్మాన్ రజి ఏమి చేసినా, దానికి బదులుగా, వేల రెట్లు ఎక్కువ ప్రతిఫలంను ఈ ప్రపంచంలోనే పొందడం జరిగింది. అదే విధముగా సహచరుల పరిస్థితులను మనం వ్యక్తిగతంగా పరిశీలిస్తే, వారితో కూడ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అదే విధంగా వ్యవహరించినట్లు మనకు తెలుస్తుంది. హజ్రత్ అబ్దుర్ రెహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఉదాహరణను తీసుకోండి. వారు మరణించే సమయంలో, వారి వద్ద మూడు మిలియన్ల దిర్హామ్‌లున్నాయి. నిజానికి వారు జీవితాంతం లక్షలాది దానధర్మాలు చేసినట్లు నమోదు చేయబడింది. అదేవిధంగా, సహచరులు తమ స్వస్థలాలను విడిచిపెట్టినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి మెరుగైన గృహాలను ప్రసాదించాడు. వారు సోదరులు మరియు సోదరీమణులను విడిచిపెట్టినప్పుడు, అల్లాహ్ వారికి మెరుగైన సోదరులు మరియు సోదరీమణులను ప్రసాదించాడు వారు తమ తల్లిదండ్రుల నుండి విడిపోయినప్పుడు, వారు తమ తల్లిదండ్రుల కన్నా ఎక్కువ ప్రేమాభిమానాలు కల్గిన దైవ ప్రవక్తను పొందారు. సంక్షిప్తంగా చెప్పదలచినచో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో త్యాగం చేసే వ్యక్తి ఎప్పుడూ గొప్ప ప్రతిఫలం పొందకుండ ఉండడు."

(తఫ్సీరే-కబీర్, వాల్యూమ్. 2, పేజీ. 604, ప్రచురణ 2004)

గత ప్రసంగాలలో, నేను బదర్ సహచరుల గురించి ప్రస్తావించాను. వివిధ దండయాత్రలు మరియు యుద్ధాలకు సంబంధించి దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితంలోని వృత్తాంతాలను ప్రస్తావించే ప్రస్తుత ప్రసంగాల శ్రేణిలో, సహచరుల ధర్మబద్ధమైన పనులు మరియు త్యాగాలు కూడా వెలుగులోకి వస్తాయి. అల్లాహ్ వారికి ఎలా ప్రతిఫలం ఇవ్వడం కొనసాగించాడో ఆలోచించండి, చరిత్ర నుండి మనం గమనించవచ్చు, అల్లాహ్ వారిని వృధా చేయడానికి ఎప్పుడూ విడిచి పెట్టలేదు, బదులుగా వారిని సమృద్ధిగా ఆశీర్వదించాడు. అందువల్ల, అల్లాహ్ తన మార్గంలో ఖర్చు చేయడం గురించి లెక్కలేనన్ని సార్లు ప్రస్తావించాడు. అల్లాహ్ కొన్ని ప్రదేశాలలో మీరు ఇష్టపడే సంపద నుండి ఖర్చు చేయమని చెప్పాడు. మీరు దీని నుండి ఖర్చు చేస్తే, అతను మీకు ప్రతిఫలం ఇస్తాడు, అతను మీ సంపదను విస్తరిస్తూనే ఉంటాడు మరియు అతను తన అనుగ్రహాలతో మిమ్మల్ని ఆశీర్వదిస్తూనే ఉంటాడు. మరియు మనం అల్లాహ్ యొక్క ఈ ఆశీర్వాదాలను చూస్తూనే ఉన్నాము.

నేటికీ, మనస్ఫూర్తిగా త్యాగం చేసే ప్రతి అహ్మదీ కూడా ఈ ఆశ్వీర్వాదాలను పొందుతూనే ఉన్నాడు. త్యాగాలు చేసేవారు కూడా తమ సొంత అనుభవాలను నాకు వ్రాస్తారు. అల్లాహ్ వారిని త్యాగాలు చేయడానికి ఎలా అనుమతించాడో మరియు వారి విశ్వాసాన్ని ఎలా బలోపేతం చేశాడో చూడటం ఆశ్చర్యంగా ఉంది.

నేను కొన్ని ఉదాహరణలను ప్రస్తావిస్తాను, కానీ దానికి ముందు, నేను మొదట కొన్ని విజ్ఞాన మరియు చారిత్రక సూచనలను మరియు హదీసుల నుండి కూడా ప్రస్తావిస్తాను. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి హజ్రత్ మసీహ్ అలైహిస్సలాఖులం గారి ఒక ప్రకటనను వివరించారు. ఆ ప్రకటనలో హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అనగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఇలా అన్నారు:"" స్వర్గంలో మీ కోసం నిధులను కూడబెట్టుకోండి, అక్కడ చెదలు పట్టదు, చీడలు నాశనం చేయవు, దొంగలు చొరబడి దొంగిలించరు." ఇది సువార్తలలో యేసు బోధించిన బోధన. "కాని, మీరు మీ సంపదను అల్లాహ్ ఖజానాలో జమ చేస్తే,

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu,***

ఎవరూ దానిని దొంగిలించరు, కానీ మీరు ఒకదానికి ప్రతిగా కనీసం ఏడు వందలు రెట్లు పొందుతారు మరియు దీని కంటే ఎక్కువ కూడ ఎటువంటి పరిమితి లేకుండా పొందవచ్చును అని పవిత్ర ఖురాన్ చెబుతుంది. అప్పుడు, యేసు స్వర్గంలో ధాన్యాన్ని కీటకాలు తినలేవని చెప్పాడు అయితే, పవిత్ర ఖురాన్ అది కీటకాల నుండి రక్షించబడటమే కాకుండా ఏడు వందల రెట్లు తిరిగి ఇవ్వబడుతుందని పేర్కొంది. నిశ్చయంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఏ మనిషి సహాయం అవసరం లేదు, కానీ తన దాసుల పట్ల తన దయతో, వారికి ఒక సత్కార్యం చేసే అవకాశాన్ని ప్రసాదించినప్పుడు, దాని ద్వారా వారి హోదాలను ఉన్నత స్థాయికి పెంచాలని ఆయన కోరుకుంటాడు."

**(తఫ్సీర్-ఎ-కబీర్, సంపుటి 2, పుటలు 604-605, ప్రచురణ 2004)**

వాస్తవానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ లోకంలోనే వారి కర్మల ప్రతిఫలాన్ని ఏడు వందల రెట్లు పెంచగలడు, కానీ ఆయన ఈ సత్కార్యాల ప్రతిఫలాన్ని పరలోకంలో అనేక రెట్లు అధికంగా ప్రసాదిస్తాడు. కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క వాగ్దానం ఏమిటంటే, ఆయన కేవలం ఈ లోకంలోనే కాకుండా, ఈ లోకంలో మరియు పరలోకంలో కూడా ఏడు వందల రెట్లు అధికంగా పెంచుతాడు. ఈ విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్హు గారు కూడా వివరించారు. వారు ఇలా పేర్కొన్నారు:

"ఒక విషయం బాగా గుర్తుంచుకోండి, ప్రవక్తలు ఆర్థిక విరాళాలు అడిగినప్పుడు, అది వారి స్వంతం కోసం కాదు, నిజానికి, విరాళాలు ఇచ్చేవారికి ప్రయోజనం చేకూర్చడానికే. అంటే, విరాళాలు ఇచ్చేవారు త్యాగాలు చేసినప్పుడు, అది వారి స్వంత ప్రయోజనం కోసమే వారికి ఆర్థిక త్యాగం చేయమని చెప్పబడుతుంది, తద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై తన అనుగ్రహాన్ని కురిపించి, వారి సంపదను పెంచుతాడు."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారు ఇలా అన్నారు: సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సామీప్యాన్ని పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయి, మరియు ఇది కూడా ఆ మార్గాలలో ఒకటి. దీని ప్రస్తావన ఈ అధ్యాయం (అంటే సూరా-బఖరా) ప్రారంభంలో నాలుగవ సూక్తిలో పేర్కొనడం జరిగింది. అనగా "మిమ్మా రజఖ్‌నాహుం యున్‌ఫిఖూన్". మరల బఖర అధ్యాయంకు చెందిన 178వ సూక్తిలో కూడ " ఆతల్ మాల అలా హుబ్బిహీ " అని పేర్కొన్నాడు. అదే విధముగా మరల " అన్‌ఫిఖూ మిమ్మా రజఖ్‌నాహుం " అని బఖర అధ్యాయపు 255వ సూక్తిలో పేర్కొన్నాడు. మరల ఇలా తెలిపారు. ఇప్పుడు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడం అనే విషయం వివరంగా వివరించబడింది. సువార్తలో ఒక వాక్యం ఉంది: "నిన్ను అడిగిన ప్రతి ఒక్కరికీ ఇవ్వు." అయితే, పవిత్ర ఖురాన్ ఈ విషయాన్ని ఐదు విభాగాలుగా ఎలా వివరిస్తుందో గమనించండి . అది దీనిని చాలా వివరంగా వివరించింది. మొదటి ప్రశ్న ఏమిటంటే: ఒకరికి మరియు ఎందుకు ఇవ్వాలి? అందుకు సమాధానంగా, దేవుని వాక్యాన్ని వ్యాపింపజేయడానికి ఇవ్వాలని చెప్పబడింది. దీనికి ఒక ఉదాహరణ ఏమిటంటే, ఒక వ్యక్తి భూమిలో ఒక విత్తనాన్ని నాటితే, ఉదాహరణకు, ఒక జొన్న గింజను నాటితే, దాని నుండి అనేక కంకులు మొలకెత్తుతాయి. అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అంటాడు:" వల్లాహు యుజాఇఫు లిమన్ య్యషాఉ " అనగా అల్లాహ్ తాను కోరిన వారికి రెట్టింపు చేస్తాడు. అంటే, కొన్ని చోట్ల పది రెట్లు ప్రతిఫలం గురించి, మరికొన్ని చోట్ల ఏడు వందల రెట్లు ప్రతిఫలం గురించి ప్రస్తావించబడింది. ఈ వ్యత్యాసం అవసరం, సమయం మరియు పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి నదీ తీరాన ఉన్నాడు అది శీతాకాలం, మరియు వర్షం పడుతోంది. అటువంటి పరిస్థితిలో, ఎవరైనా అతన్ని నీటి కోసం అడిగితే, అప్పటికే అన్ని చోట్లా నీరు ఉన్నప్పుడు అతను వారికి ఒక గ్లాసు నీరు ఇస్తే, అది గొప్ప పని కాదు. కానీ ఒక వ్యక్తి మధ్యాహ్నం అడవిలో ఉన్న, తీవ్రమైన దాహంతో, మరణానికి దగ్గరగా ఉన్న, జ్వరం మరియు నొప్పితో బాధపడుతున్న మరొక వ్యక్తికి నీరు ఇస్తే, అది ఒక గొప్ప పని. ఈ విధమైన వ్యత్యాసాల ఆధారంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతిఫలాలలో తేడాలను కేటాయించాడు. కొన్ని త్యాగాలు వాటి అవసరం కారణంగా చాలా గొప్పవిగా ఉంటాయి, అందువల్ల, అవసరం చాలా ఎక్కువగా ఉన్నందున, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతిఫలాన్ని ఏడు వందల రెట్లు లేదా అంతకంటే ఎక్కువగా పెంచుతాడు అయితే, ఇతర సమయాల్లో త్యాగం అంత గొప్పది కానప్పటికీ, త్యాగం ఇంకా అవసరం కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని ప్రతిఫలం లేకుండా వదిలిపెట్టడు. బదులుగా, అక్కడ కూడా ఆయన రెట్టింపు లేదా పది రెట్లు ప్రతిఫలం ఇస్తాడు.

ఈ ఉదాహరణలను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారు సంపదను ఖర్చు చేయడం గురించి ఇచ్చారు. ఈ సందర్భంలో, వారు హజ్రత్ రబియా బస్రీకి సంబంధించిన మరో సంఘటనను కూడా వివరించారు. ఒక రోజు, హజ్రత్ రబియా బస్రీ తన ఇంట్లో ఉన్నప్పుడు కొంతమంది అతిథులు వచ్చారు. ఇంట్లో కేవలం రెండు రొట్టె ముక్కలు మాత్రమే ఉన్నాయి, మరియు ఆ రెండు రొట్టె ముక్కలను దానంగా ఇచ్చేయమని ఆమె తన పనిమనిషికి చెప్పింది. ఆ పనిమనిషి ఇలా బదులిచ్చింది, "ఇది విచిత్రంగా ఉంది, ఇంటికి అతిథులు వచ్చారు, అయినా కూడా ఈ కొద్దిపాటి రొట్టెను కూడా పేదలకు ఇచ్చేయమని మీరు చెబుతున్నారా?" కొద్దిసేపటి తర్వాత, బయట నుండి ఒక స్వరం వినిపించింది. ఒక స్త్రీ వచ్చి, పొరుగున నివసించే ఒక ధనవంతురాలైన మహిళ కొంత ఆహారాన్ని పంపించిందని చెప్పింది. ఆ ఆహారం వచ్చినప్పుడు, హజ్రత్ రబియా బస్రీ లెక్కించి చూడగా అందులో పద్దెనిమిది రొట్టెలు ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో ఆమెకున్న సంబంధం మరియు ఆయనపై ఆమెకున్న విశ్వాసం ఎంత గొప్పవంటే, తాను చేసిన దానికి అల్లాహ్ తప్పకుండా ప్రతిఫలం ఇస్తాడని ఆమెకు ఖచ్చితంగా తెలుసు ఆమె రెండు రొట్టెలు ఇచ్చింది, కాబట్టి దానికి బదులుగా ఇంకా ఎక్కువ, కనీసం రెండింతలు లేదా పదింతలు ఎక్కువ లభించాలి. ఆమె ఇలా అంది, "ఈ పద్దెనిమిది రొట్టెలు నా కోసం కాదు. నాకు ఇరవై మంది అతిథులు ఉన్నారు, కాబట్టి అల్లాహ్ నుండి నాకు ఇరవై రొట్టెలు లభించాలి. ఇవి నా కోసం కాదు." ఆమె ఇలా అంది, "నేను వీటిని అంగీకరించను వాటిని వెనక్కి పంపించండి." ఆమె దాసి, అవి అల్లాహ్ నుండి ఆశీర్వాదంగా పంపబడ్డాయని చెప్పి, వాటిని ఉంచుకోమని ఆమెను వేడుకుంది అయితే, రబియా పట్టుబట్టి, "లేదు, ఇవి నా కోసం పంపబడలేదు" అని చెప్పింది. సరిగ్గా అప్పుడే, అదే ధనవంతురాలైన పొరుగు మహిళ తన దాసిని పిలిచి, "ఎక్కడికి వెళ్ళావు? నేను రబియా బస్రీ కోసం మరికొంత ఆహారాన్ని సిద్ధం చేశాను" అని చెప్పింది. ఆ ఆహారం వచ్చినప్పుడు, అందులో సరిగ్గా ఇరవై రొట్టెలు ఉన్నాయి. ఈ విధంగానే, పుణ్యాత్ములు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై దృఢమైన విశ్వాసం కలిగి ఉండేవారు. అందువలన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కూడ వారి నమ్మకాన్ని నెరవేర్చేవాడు.

ఈ విషయమై, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ మార్గంలో ఎందుకు ఖర్చు చేయాలి? అనే దాని గురించి వివరించారు. వారు ఇలా అన్నారు, మొదటగా, అది కేవలం అల్లాహ్ యొక్క ప్రీతిని పొందడం కోసమే అయి ఉండాలి. మరో మాటలో చెప్పాలంటే, తాము ఏదో ఉపకారం చేస్తున్నట్లుగా ఇవ్వకూడదు. నిజానికి, అది అల్లాహ్ యొక్క ప్రీతిని మరియు ఆయన సంతోషాన్ని పొందడం కోసం అయి ఉండాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనపై లెక్కలేనన్ని అనుగ్రహాలను కురిపించాడు కాబట్టి ఖర్చు చేయండి. ఆ తర్వాత, ఆయన ధర్మం కోసం ఖర్చు చేయండి, ఎందుకంటే ఆయన స్థాపించిన ధర్మం కోసం ఇవ్వడం అవసరం. మరి ఎలా ఇవ్వాలి? అది కేవలం అల్లాహ్ ప్రీతి కోసమే అయి ఉండాలి. ఇంతకు ముందు చెప్పినట్లుగా, తాము ఏదో ఉపకారం చేస్తున్నట్లుగా భావించడం కోసమై ఉండకూడదు.

**(హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 1, పుటలు 420-421)**

జమాఅత్ కోసం త్యాగం చేసే వ్యక్తి, జమాఅత్‌పై ఎలాంటి ఉపకారం చేయడం లేదు. అంతేకాదు, ఒక వ్యక్తి అల్లాహ్ మార్గంలో మనస్ఫూర్తిగా ఖర్చు చేసినప్పుడు, అల్లాహ్ దానిని అనేక రెట్లు పెంచడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: "దేవుని మార్గంలో తమ సంపదను ఖర్చు చేసేవారు, దేవుడు వారి సంపదను ఆశీర్వదించడాన్ని చూస్తారు. ఎలాగైతే భూమిలో ఒకే గింజను నాటినప్పుడు, అది కేవలం ఒకే విత్తనం అయినప్పటికీ, దేవుడు దాని నుండి ఏడు వెన్నులను మొలిపిస్తాడు, మరియు ప్రతి వెన్నులో వంద గింజలు ఉంటాయి. అదే విధంగా. మరో మాటలో చెప్పాలంటే, మొదట ఇచ్చిన దాని కంటే ఎక్కువ ప్రతిఫలాన్ని ఆయన ప్రసాదిస్తాడు (మొదట ఇచ్చిన దానిని దేవుడు పెంచుతాడనేది ప్రాథమిక సూత్రం). అలా చేయడానికి దేవునికి శక్తి ఉంది వాస్తవానికి, మనమందరం దేవుని యొక్క ఈ శక్తి వలనే జీవిస్తున్నాము. దేవుడు తన సంకల్పంతో వస్తువులను పెంచే శక్తి లేనివాడైతే, ఈ ప్రపంచమంతా నశించిపోతుంది, మరియు భూమిపై ఒక్క ప్రాణి కూడా మిగలదు."

| వర్తమాన ఖలీఫా వాక్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



**(చష్మా-ఎ-మారిఫత్, రూహానీ ఖజాయిన్, సంపుటి 23, పుటలు 170-171)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:"స్వప్న వ్యాఖ్యాన శాస్త్రంలో, సంపద ఒకరి కాలేయంతో సూచించబడుతుంది. (ఒకరు తమ కాలేయాన్ని తీసివేసినట్లు కలగంటే, దాని అర్థం వారు తమ సంపదను ఖర్చు చేశారని). అందుకే దానధర్మాలు చేయడం అనేది ఒక రకంగా తమ ప్రాణాన్ని త్యాగం చేయడంతో సమానం. అంటే ఆర్థిక త్యాగాలు చేయడం చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఒక వ్యక్తి దానం చేసినప్పుడు, అతను అపారమైన చిత్తశుద్ధిని మరియు స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాడు. అయితే, ఆచరణ మద్దతు లేనిదే కేవలం మాటలు మరియు ఆచరణాత్మకముగా ఒక విషయాన్ని నిరూపించనంత వరకు అది నిష్ప్రయోజనమనేది వాస్తవం. అరబిక్‌లో దానాన్ని 'సదకా' అని పిలవడానికి కారణం, అది సత్యవంతుల (సాదిఖీన్) యొక్క లక్షణం."

**(మల్ఫూజాత్, సంపుటి 1, పుట 238, ప్రచురణ 2004)**

ఒక హదీసులో ఇలా ఉల్లేఖించబడింది, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "ఉదారవంతులందరిలో అత్యంత ఉదారవంతుడు ఎవరో నేను మీకు చెప్పనా?" ప్రజలు అన్నారు, "ఖచ్చితంగా, ఓ అల్లాహ్ ప్రవక్తా! (స). అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "ఉదారత చూపే వారందరిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అత్యంత ఉదారవంతుడు." ఆ తర్వాత, తనను తాను ఉద్దేశించి, దైవ ప్రవక్త ఇలా అన్నారు, "మానవాళి అందరిలో, నేను అత్యంత ఉదారవంతుడిని."

**(మజ్మా అల్-జవాయిద్, వాల్యూమ్. 1, కితాబుల్-ఇల్మ్, బాబ్ ఫి మన్ నషర్ ఇల్మాన్, హదీస్ 760, పేజీ. 224)**

మరల ప్రవక్త (స) ప్రార్థన, ఉపవాసం మరియు ఆర్థిక త్యాగం వైపు దృష్టిని ఆకర్షించారు. మరొక కథనంలో, ప్రవక్త (స) ఇలా అన్నారు. "ప్రార్థన, ఉపవాసం మరియు అల్లాహ్ జ్ఞాపకం, అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసిన సంపద యొక్క ప్రతిఫలాన్ని ఏడు వందల రెట్లు పెంచుతుంది."

**(సునన్ అబీ దావుద్, కితాబ్ అల్-జిహాద్, బాబ్ ఫి తజైఫ్ జిక్రి ఫి సబిలిల్లా, హదీస్ 2498)**

అందువల్ల, ఇది ఆర్థిక త్యాగాలు చేసే వారికి, తమ ఆరాధన స్థాయిని కూడా పెంచుకోవడానికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. కేవలం ఆర్థిక త్యాగం చేస్తే సరిపోతుందని వారు భావించకూడదు దానికి తోడుగా, వారు తమ ప్రార్థనలు మరియు ఆరాధనల స్థాయిని కూడా ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలి. ఆర్థిక త్యాగం చేసిన తర్వాత ఆరాధన నుండి విముక్తి లభించిందని ఎవరూ భావించకూడదు. ఉదహరించిన హదీసులో చెప్పినట్లుగా, ఆర్థిక త్యాగాలతో పాటు ప్రార్థన మరియు ఉపవాసం కూడా అవసరమని దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలిపారు. ఇవే ఒకరిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు దగ్గర చేసే పనులు, ఆ తర్వాత సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని ఆశీర్వదిస్తాడు మరియు వారి సంపదను నిరంతరం పెంచుతాడు.

త్యాగాలు చేసేవారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు కూడా, అవసరంలో ఉన్నప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసే వారి అనేక ఉదాహరణలను మనం చూస్తున్నాము. అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడం వల్ల ఆయన ప్రసన్నత లభిస్తుందని మరియు తమ త్యాగం వృధా కాదని వారు ఆశిస్తారు. మరియు నిశ్చయంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి త్యాగాలను వృధా కానివ్వడు.

ఒక హదీసులో దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, ఏ దానం అత్యధిక ప్రతిఫలాన్ని తెచ్చిపెడుతుంది?" అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సమాధానమిచ్చారు,

"అత్యుత్తమ దానం ఏమిటంటే, మీరు ఆరోగ్యంగా ఉండి, సంపద అవసరం ఉన్నప్పుడు, సంపదపై కోరిక కలిగి, పేదరికం గురించి భయపడుతూ, శ్రేయస్సు కోసం ఆశిస్తున్నప్పుడు ఇచ్చేది. మీరు ఈ స్థితిలో ఉన్నప్పుడు, దానం చేయడంలో ఆలస్యం చేయవద్దు."

ప్రాపంచిక కోరికలు ఉన్నప్పటికీ, మీ ఆకాంక్షలు ఉన్నప్పటికీ, తమకు ఆకాంక్షలు ఉన్నప్పటికి అల్లాహ్ మార్గంలో దానధర్మాలు చేయాలి. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కొనసాగిస్తూ, "మీరు మరణానికి దగ్గరవుతున్నప్పుడు, 'ఇంత సొమ్ము ఫలానా వారికి, అంత సొమ్ము ఫలానా వారికి ఇవ్వండి' అని చెప్పే పరిస్థితి రాకూడదు, ఎందుకంటే అప్పటికి ఆ సంపద ఇక మీది కాదు అది అప్పటికే మీ వారసులకు చెంది ఉంటుంది." అని తెలిపారు.

**(సహీ-బుఖారీ, కితాబుల్-వసయా, బాబ్-సదాఖహ్ 'ఇందల్-మౌత్, హదీస్ 2748)**

అందువల్ల, మంచి ఆరోగ్యంతో మరియు అవసరంలో ఉన్నప్పుడు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడమే నిజమైన త్యాగమని దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధించారు. మీరు అలా చేస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీకు ఈ లోకంలో మరియు పరలోకంలో మరింత ప్రసాదిస్తాడు.

మన జమాత్‌లోని పెద్దల ఉదాహరణలు కూడా ఇలాగే ఉండేవి. వారు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేటప్పుడు తమ సంపదను ఎప్పుడూ లెక్కించలేదు దానికి బదులుగా, వారు స్వేచ్ఛగా మరియు ఉదారంగా ఇచ్చేవారు. అదేవిధంగా, ప్రవక్త (స) సహచరుల నుండి మనకు ఉదాహరణలు కనిపిస్తాయి. ఒకసారి ప్రవక్త (స) తన వదిన హజ్రత్ అస్మా బిన్త్ అబూ బకర్ రజికు ఇలా ఉపదేశించారని చెప్పబడింది,

"అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేటప్పుడు లెక్కించవద్దు లేకపోతే, అల్లాహ్ మీకు ప్రతిఫలంగా ఇచ్చే వాటిని కూడా లెక్కించి ఇస్తాడు."

దైవ ప్రవక్త ఇంకా ఇలా అన్నారు, "మీ డబ్బు సంచులను లోభత్వంతో మూసి ఉంచకండి.

**(సహీ-బుఖారీ, కితాబు జ్జకాత్, బాబ్ తహ్రీది అలా స-సదఖా, హదీసులు 1433)**

మరో మాటలో చెప్పాలంటే, ఎవరైనా తమ డబ్బును ఎక్కడ నిల్వ చేసినా మూసివేయకూడదు లేదా లోభత్వంతో కూడబెట్టకూడదు. లేకుంటే, అది ఎల్లప్పుడూ మూసి ఉంటుంది మరియు ఏ సంపద కూడా దానిలోకి ప్రవేశించదు. అందువల్ల, అల్లాహ్ కొరకు సంపద ఖర్చు చేస్తే, ప్రతిఫలంగా ఎక్కువ లభిస్తుందని దైవ ప్రవక్త (స) బోధించారు. కాబట్టి, విశాల హృదయంతో ఖర్చు చేయాలి.

జమాత్ నుండి మన ముందు అనేక ఉదాహరణలు ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి అద్భుతమైన త్యాగాలు చేశారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో, వారి లక్ష్యాన్ని నెరవేర్చడానికి మరియు వారికి సాధ్యమైన విధంగా సహాయం చేయడానికి వారు రజి ఉదారంగా ఖర్చు చేశారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్వయంగా ఒక సందర్భంలో దీనిని ప్రస్తావించారు. మరల వారిని గూర్చి ఇలా అన్నారు. అనుమతి ఉంటే, వారు రజి ప్రతిదీ ఇచ్చేవారు. అంటే, హజ్రత్ హకీం నూరొద్దీన్, ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఈ లక్ష్యం కోసం తన వద్ద ఉన్నదంతా త్యాగం చేసేవారు. వారు రజి పూర్తి ఆధ్యాత్మిక భక్తిని చూపించినట్లే, శారీరక సహవాసం మరియు నిరంతర హాజరు హక్కును కూడా నెరవేర్చారు. నేను వారికి అనుమతి ఇవ్వలేదు, లేకుంటే, వారు ప్రతిదీ ఇచ్చేవాడు. హుజూర్ (అ) వారి కొన్ని లేఖల నుండి కొన్ని పంక్తులను ఉదాహరణగా చూపుతాను అని అన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ హజ్రత్ మౌలానా నూరొద్దీన్ సాహెబ్ రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధిలో ఇలా వ్రాసారు. "నేను మీ కోసం త్యాగం చేయబడతాను. నా దగ్గర ఉన్నది నాది కాదు - అది మీదే. ఓ నా మార్గదర్శి మరియు నా గురువు, నా మొత్తం సంపద మరియు ఆస్తి ధార్మిక సేవలో ఖర్చు చేయబడితే, నేను నా నిజమైన లక్ష్యాన్ని సాధించినవాడినని నేను చాలా నిజాయితీగా సమర్పించుకుంటున్నాను."


**(ఫతహ్-ఎ-ఇస్లాం, రూహానీ ఖజాయిన్ , వాల్యూమ్. 3, పేజీలు. 35-36)**

చూడండి! అల్లాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సహచరులైన అబూ బకర్, ఉమర్ మరియు ఉస్మాన్ మరియు ఇతర ఆర్థిక త్యాగాలు చేయునట్టి అనుచరులను ఎలా ప్రసాదించాడో, అదేవిధంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కు కూడ, తన యజమానికి పూర్తి శిష్యరికం చేయడం వలన, అబూ బకర్ సిద్దీఖ్ యొక్క ఉదాహరణను ప్రతిబింబించే విధముగా అన్ని రకాలుగా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్న అంకితభావంతో ఉన్న సేవకులను అనుగ్రహించాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

అల్లాహ్ తాలా తన వైపు నుండి చేసిన వాగ్దానము ఏమనగా అల్లాహ్ తాలా కొరకు ఖర్చు చేయువారికి నేను కొన్ని రెట్లు పెంచి తిరిగి ఇస్తాను. ప్రపంచంలోనే

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వారికి చాలా అధికముగా లభిస్తుంది. మృతి చెందిన తరువాత కూడ అతనికి ఎంతటి ప్రశాంతత ప్రతిఫలముగా లభిస్తుందో అతడు చూస్తాడు. ”

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“ మొత్తానికి నేను ఇప్పుడు మీకు ఇస్లాం అభివృద్ధి కొరకు మీ సంపదను ఖర్చుచేయండి అని మీ అందరికి తెలియజేస్తున్నాను. ”

**(మల్ఫూజాత్ సంపుటి 8, పేజి 394, ముద్రణ 1984)**

శుభములు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో కూడ లభిస్తాయి. కేవలం ఇది మాటల వరకే పరిమితం కాదు. నేడు కూడ మనం ఇలాంటి దృశ్యాలను చూస్తుంటాము. ఇవి కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలానికి చెందిన సంఘటనలే కావు. నేడు నా ముందు కూడ ఇలాంటి అనేక సంఘటనలు ఉన్నాయి. అల్లాహ్ మార్గం ఖర్చు చేయడం వలన అల్లాహ్ తాలా మా సంపదలో ఎంతగానో సంవృద్ధిని పెంచాడని, మా జీవన సమస్యలను దూరం చేశాడని, మా విశ్వాసాలను పటిష్టం చేశాడని వ్యక్తపరుస్తుంటారు.

ఇప్పుడు నేను కొన్ని సంఘటనలను తెలియజేస్తాను.

అల్బేనియాకు చెందిన ఒక మిషనరీ, తన అల్బేనియన్ స్నేహితుడైన బిలాల్ యూసుఫ్ సాహిబ్ గురించి రాశారు. అతను చాలా సామాన్యమైన మరియు వినయశీలి అయిన ఒక నిరుపేద వ్యక్తి. అక్కడ జరిగిన జల్సా సమయంలో, అతను ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, కేవలం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రీతి కోసం ఒక వారం పాటు సేవ చేశాడు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది స్వచ్ఛంద సేవకులు జల్సాలలో ఇలాంటి సేవనే అందిస్తారు. కొందరు తమ వ్యక్తిగత ఇబ్బందులు ఉన్నప్పటికీ, మరికొందరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారి అవసరాలు తీరినప్పటికీ ఈ సేవ చేస్తారు. బిలాల్ సాహిబ్ విషయంలో, తన సేవలు అందించిన తర్వాత, అతను సాయంత్రం 4 గంటలకు తన సాధారణ ఉద్యోగానికి వెళ్ళేవాడు. ఒక రోజు, అతను తన తహ్రీక్-ఎ-జదీద్ విరాళంగా 75 యూరోలు ఉన్న ఒక కవరుతో వచ్చాడు. అల్బేనియా తూర్పు ఐరోపాలోని ఒక పేద దేశం. అతను, “నా విరాళంగా ఇవ్వడానికి ఈ మొత్తాన్ని చాలా రోజుల నుండి పోగు చేశాను” అని చెప్పాడు. ఆ కవరుపై అతను అల్బేనియన్ భాషలో ఇలా రాశాడు: “అపారమైన ఆనందంతో జమాత్‌కు సమర్పించడమైనది.” కొందరు 75 యూరోలు చాలా తక్కువ అని అనవచ్చు, కానీ ఆ మిషనరీ రాసిన దాని ప్రకారం, ఆ మొత్తం అతని ఆదాయంలో 15 శాతానికి సమానం, అయినప్పటికీ అతను తన ఇంటికి అద్దె కూడా చెల్లించాల్సి ఉంది.

ఒక ప్రాపంచిక వ్యక్తి ఇలా అనవచ్చు, “ఈ కొద్దిపాటి 75 యూరోలతో ఈ ప్రజలు ఇస్లాంను ఎలా వ్యాప్తి చేయగలరు? కేవలం కొన్ని యూరోలు ఇస్లాం వ్యాప్తికి ఎలా సహాయపడతాయి, అదే సమయంలో ఇస్లాంకు వ్యతిరేకంగా ఉన్న సంస్థలు మరియు ప్రభుత్వాల వద్ద బిలియన్ల కొద్దీ పౌండ్లు ఉన్నాయి? వారు ఆ డబ్బును ఇస్లాం వ్యతిరేకత కోసం ఖర్చు చేస్తున్నారు.” అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ చిన్న త్యాగాలపై అపారమైన అనుగ్రహాన్ని కురిపిస్తాడు, వాటి ద్వారానే అహ్మదీయ ముస్లిం జమాత్ మిషన్లను స్థాపించగలుగుతోంది.

ఇలాంటి వారు చాలా మంది ఉన్నారు .75 యూరోలు ఇచ్చినది అతను ఒక్కడే కాదు; అంతకంటే తక్కువ ఇచ్చేవారు కూడా ఉన్నారు. కానీ జమాత్, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఈ చాలా చిన్న మొత్తాలతోనే ప్రపంచవ్యాప్తంగా తన పనులను కొనసాగిస్తోంది. ఈ సామాన్యమైన మొత్తాల ద్వారా, అది ప్రపంచ వ్యాప్తంగా ఇస్లాం సందేశాన్ని వ్యాప్తి చేస్తోంది. అల్లాహ్ అనుగ్రహంతో, దాని పురోగతి ఇస్లాంకు వ్యతిరేకంగా బిలియన్ల డాలర్లు ఖర్చు చేసే వారి కంటే చాలా రెట్లు ఎక్కువగా ఉంది.

అదేవిధంగా, ఇంకా పేద దేశాలలో, ఇస్లాం ప్రారంభ రోజుల నాటి త్యాగాలను గుర్తుచేసే దృశ్యాలను మనం చూస్తాము. లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మొదటిసారిగా ఆర్థిక త్యాగాల కోసం పిలుపునిచ్చిన సమయం నాటి దృశ్యాలను చూస్తున్నాము. లేదా హజ్రత్ ముస్లే-ఎ-మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారు తహ్రీక్-ఎ-జదీద్‌ను ప్రారంభించిన రోజు, “ఈ రోజు, శత్రువు పూర్తిగా సిద్ధమై మనపై దాడి చేశాడు; కాబట్టి, అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి” అని చెప్పిన కాలం నాటి దృశ్యాలను మనం చూస్తాము. ఈ పిలుపుపై ప్రజలు గొప్ప త్యాగాలు చేశారు. పేద మహిళలు తమ కోళ్లను, ఆ కోళ్ల గుడ్లను అమ్మి తమ ఆర్థిక విరాళాలను అందించారు. ఇవి పైకి చిన్న త్యాగాలలా కనిపించాయి. ఆ సమయంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు భారతదేశం అంతటా మూడు సంవత్సరాలలో 27,000 రూపాయలు సేకరించాలని చెప్పారు. అయితే, త్యాగ స్ఫూర్తి కారణంగా, జమాత్ కేవలం ఒక్క సంవత్సరంలోనే లక్ష రూపాయలు సేకరించింది. ఈ రోజు కూడా, ముఖ్యంగా పేద దేశాలలో, ఇటువంటి త్యాగాల ఉదాహరణలను చూడవచ్చు.

**(అల్ హకమ్ సంపుటి 25, సంఖ్య 8, తేది 21 ఫిబ్రవరి 1923 పేజి 7)**
**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 7, పేజి 35)**

ఇండోనేషియాలో, జాదీ ముజఫర్ సాహిబ్ అనే ఒక సభ్యుడు ఉన్నారు, ఆయన ఒక రోజు జమాత్‌కు చెందిన ఒక వృద్ధురాలు తన భార్య వద్దకు వచ్చిందని చెప్పారు. ఆమె తనతో పాటు కొన్ని కట్టెల మోపులను తీసుకువచ్చింది, వాటిని వారు కొనుగోలు చేస్తారనే ఉద్దేశ్యంతో. తమకు కట్టెల అవసరం లేదని, ఎందుకంటే తాము ఇప్పటికే కట్టెలు కొనుగోలు చేశామని ఆయన చెప్పారు. వారు ఒక చిన్న పట్టణంలో లేదా గ్రామంలో నివసిస్తున్నారు. అటువంటి పట్టణాలలో లేదా అభివృద్ధి చెందని దేశాలలో, నివాసితులు వంట కోసం కట్టెలను ఉపయోగిస్తారు. అక్కడ గ్యాస్ అందుబాటులో లేదు. బహుశా వారు తమ అవసరాల కోసం చిన్న కిరోసిన్ స్టవ్‌లను ఉపయోగిస్తారు. ఏదేమైనా, కట్టెలను ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. తమకు ఉపయోగించుకోవడానికి ఇతర మార్గాలు కూడా ఉన్నందున, తాము ఎక్కువ కట్టెలను ఉపయోగించలేదని, అందుకే తమకు ఇంకా కట్టెలు అవసరం లేదని ఆమెకు చెప్పానని ఆయన అన్నారు. అయినప్పటికీ, ఆ పేద వృద్ధురాలు ఆ మోపులను తన తలపై మోసుకుని స్వయంగా తీసుకువచ్చిందని చూసి, ఆయన భార్య ఆమెపై జాలిపడి ఆ కట్టెలను కొనాలని నిర్ణయించుకుంది. ఇండోనేషియా కరెన్సీ విలువ చాలా తక్కువ, మరియు సంఖ్యలు సాధారణంగా లక్షలలో ఉంటాయి, కాబట్టి వారు ఆ కట్టెల మోపును లక్ష రూపాయలకు కొనుగోలు చేశారు. ఇది కేవలం కొన్ని పాకిస్తానీ రూపాయలకు సమానం. వారు దానిని కొనుగోలు చేసి, ఆ వృద్ధురాలికి డబ్బు చెల్లించినప్పుడు, ఆమె ఇలా అన్నారని ఆయన చెప్పారు, “మీ నుండి డబ్బు తీసుకుని నా కోసం ఖర్చు పెట్టుకోవడానికి నేను వీటిని తీసుకురాలేదు. తహ్రీకే-జదీద్ కోసం నా వంతు సహకారం అందించడానికి నేను వీటిని తీసుకువచ్చాను. దయచేసి ఈ మొత్తాన్ని నా తహ్రీకే -జదీద్ విరాళంగా సేకరించండి.” ఆయన భార్య కూడా లాజ్నా అధికారిణి, ఆమె అక్కడే ఆ మొత్తం డబ్బును అప్పగించి, తన కోసం ఒక్క పైసా కూడా తీసుకోకుండా వెళ్ళిపోయింది.

అదేవిధంగా, ఇండోనేషియాకు చెందిన మరో సభ్యురాలు, సిసిలా సాహిబా, కొన్ని సంవత్సరాల క్రితం తమ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేదని చెబుతారు. ఆమెకు ఏడేళ్ల కొడుకు ఉన్నాడు, మరియు మరొక బిడ్డకు జన్మనివ్వబోతోంది. రెండవ బిడ్డ పుట్టినప్పుడు, ఈద్ పండుగ సమీపిస్తోంది, మరియు తహ్రీక్-ఎ-జదీద్ కోసం ముగ్గురి తరపున వాగ్దానం చేసిన మొత్తం అది 12 లక్షల రూపాయలు ఇంకా చెల్లించాల్సి ఉంది. నేను ఇప్పటికే చెప్పినట్లుగా, అక్కడ కరెన్సీ విలువ చాలా తక్కువగా ఉంటుంది, కానీ మనం ఇంతకు ముందు పూర్వీకులలో చూసిన అదే స్ఫూర్తిని ఇక్కడ కూడా చూస్తాము. మరల ఇలా తెలిపారు. వారి వాగ్దానం 1.2 మిలియన్ల రూపాయలు అయినప్పటికీ, వారు తమ తహ్రీక్-ఎ-జదీద్ విరాళాన్ని చెల్లించి, ప్రార్థనల కోసం ఖలీఫాకు లేఖ రాయాలని కోరుకున్నారు. వారు అన్ని ప్రయత్నాలు చేశారు, కానీ వారి పేదరికం కారణంగా అది అసాధ్యంగా అనిపించింది. ఆమె బ్యాంకు ఖాతాలో చాలా తక్కువ మొత్తం ఉంది, కానీ ఒక రోజు, ఆమె తన ఖాతాను తనిఖీ చేసినప్పుడు, ఆశ్చర్యకరంగా అందులో పన్నెండున్నర లక్షల రూపాయలు ఉన్నాయి. అదంతా ఇచ్చేస్తే తమ వద్ద ఏమీ మిగలదని ఆమె చెబుతుంది. అయినప్పటికీ, ఆమె తన భర్త, తన తరపున మరియు వారి పెద్ద కుమారుడి తరపున 1.2 మిలియన్ల రూపాయలను చెల్లించాలని, మరియు మిగిలిన 50,000 రూపాయలను తమ నవజాత శిశువు తరపున చెల్లించాలని నిర్ణయించుకుంది. ఈ విధంగా, వారు మొత్తం మొత్తాన్ని చెల్లించారు, దాంతో వారి వద్ద ఏమీ మిగల్లేదు. అయినప్పటికీ వారు ఏమాత్రం విచారం చెందలేదు; బదులుగా, వారు తమ వాగ్దానాన్ని నెరవేర్చినందుకు మరియు తమ నవజాత శిశువును కూడా అందులో చేర్చినందుకు వారి ఎంతో ఆనందాన్ని పొందారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దయను ప్రసాదించిన విధానం ఏమిటంటే, ఒక వారంలోపే వారికి 12 మిలియన్ల రూపాయల ఆదాయం లభించింది. ఇది చూసి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పదింతలు తిరిగి ఇస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చాడని వారు నమ్మారు. అల్లాహ్ తన వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చాడు.

అదేవిధంగా, ఘనా నుండి వచ్చిన మిషనరీ, ఖలీఫతుల్ మసీహ్ ప్రసంగాల నుండి విశ్వాసాన్ని ప్రేరేపించే సంఘటనలను సభ్యులకు వివరించినప్పుడు, ఈ సంఘటనలతో తీవ్రంగా ప్రభావితుడైన ఒక ఘనా సభ్యుడు, తన వద్ద ఉన్న చివరి మొత్తాన్ని అల్లాహ్ మార్గంలో విరాళంగా ఇచ్చాడని రాశారు. అతను మసీదు నుండి బయటకు వచ్చిన వెంటనే, అతని జీవిత గమనాన్ని మార్చే రెండు ఫోన్ కాల్స్ వచ్చాయని అతను వివరించాడు; ఇద్దరు సంభావ్య క్లయింట్లు అతన్ని సంప్రదించారు, ప్రతి ఒక్కరూ లాభదాయకమైన అవకాశాలను అందించారు, దీని ద్వారా అతను ఇప్పుడే విరాళంగా ఇచ్చిన మొత్తానికి ఇరవై రెట్లు ఎక్కువ సంపాదించాడు. ఈ అసాధారణ సంఘటన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన మార్గంలో త్యాగం చేసేవారికి ఎలా వేగంగా మరియు అద్భుతంగా ప్రతిఫలమిస్తాడో అనుటకు ఉదాహరణగా నిలుస్తుంది. పైగా ఇది అతని విశ్వాసాన్ని కూడా బాగా బలపరిచింది.

అదేవిధంగా, కెన్యా నుండి వచ్చిన ఒక స్థానిక మిషనరీ భార్య తన మొదటి బిడ్డను ప్రసవించుటకు ముందు, అనేక సమస్యలు తలెత్తాయని, ఇది చాలా ఆందోళన కలిగించిందని రాసింది. వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె ఇలా చెబుతోంది, “నేను నా భర్తతో నా చింతలన్నింటినీ పంచుకున్నాను మరియు నేను ఎంత ఆందోళన చెందుతున్నానో అతనికి చెప్పాను.” ఆమె భర్త ఇలా జవాబిచ్చాడు,

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రార్థించు, ఆయన మాత్రమే మనకు సహాయకుడు. కానీ మనం వెంటనే చేయగలిగేది త్యాగం చేయడం; తహ్రీక్-ఎ-జాదిద్ సంవత్సరం ముగియ బోతున్నందున, మన ప్రతిజ్ఞలో మిగిలి ఉన్న మొత్తాన్ని చెల్లించి, ఆ విషయాన్ని అల్లాహ్‌కు అప్పగిద్దాం. ఆయన ఖచ్చితంగా మనల్ని ఆశీర్వదిస్తాడు." ఈ ప్రజల విశ్వాసం యొక్క పరిస్థితి అసాధారణమైనది. ఆమె ఆయన సలహా ప్రకారం చేసింది. కొన్ని రోజుల తర్వాత, ఆమె హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలలో చూసింది. వారు నల్ల కోటు, తలపాగా ధరించి, చేతిలో కర్ర పట్టుకుని ఉన్నారు. వారు ఆమెతో, "చింతించకండి. ప్రసవం సురక్షితంగా మరియు ఆరోగ్యంగా జరుగుతుంది. కాని అది మీ ప్రక్క నుండి ప్రసవం జరుగుతుంది." అని చెప్పారు. కాలక్రమేణా, డాక్టర్లు ఆమె కడుపులో ఒక వైపుకు ఆపరేషన్ చేసి బిడ్డను సురక్షితంగా ప్రసవింప జేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తలేదు. ఇది పూర్తిగా తన త్యాగం ఫలితంగా తనకు ప్రసాదించిన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయ అని ఆమె గట్టిగా నమ్ముతుంది. ఆమె గర్భవతిగా ఉన్నప్పుడు, వైద్యులు అనేక ఆందోళనలను లేవనెత్తినప్పటికీ ఇలా జరిగిందని ఆమె చెప్పింది.

ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి అనుభవాల ద్వారా సుదూర దేశాలలో నివసిస్తున్న అహ్మదీయుల విశ్వాసాన్ని బలపరుస్తాడు మరియు అదే సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యాన్ని సమర్థించే సంకేతాలను వ్యక్తపరుస్తాడు.

గినికినాకరి నుండి మిషనరీ-ఇన్-ఛార్జ్ ఇలా వ్రాశారు: తాను ఖలీఫతుల్ మసీహ్ వారి ప్రసంగాల నుండి విశ్వాసాన్ని ప్రేరేపించే వృత్తాంతాలను వివరిస్తూ, ముఖ్యంగా తహ్రీక్-ఎ-జదీద్ సంవత్సరం ముగింపుకు వస్తున్నందున, ఆర్థిక విరాళాలలో మరింత త్యాగాలు చేయడానికి సభ్యుల దృష్టిని ఆకర్షిస్తున్నానని తెలిపారు. బడ్జెట్ ఇంకా పూర్తి కాలేదని, లక్ష్యాన్ని సాధించడానికి వారు కృషి చేయాలని ఆయన సభ్యులకు గుర్తు చేశారు. అదే సాయంత్రం, ఒక వ్యక్తి మిషన్ హౌస్‌కు వచ్చి, అది గౌ॥ ముహమ్మద్ అల్-హసన్ కౌబీ పంపారని చెబుతూ ఒక కవరును అందజేశాడు. ఆ కవరును తెరిచి చూడగా, అందులో మూడు వందల యూరోలు ఉన్నాయి, ఇది దాదాపు మూడు మిలియన్ల గినియన్ ఫ్రాంకులకు సమానం. నిర్ధారించుకోవడానికి కౌబీ సాహిబ్‌కు ఫోన్ చేయగా, ఆయన ఇలా వివరించారు, "మన బడ్జెట్ ఇంకా పూర్తి కాలేదని మీరు చేసిన ప్రసంగం విన్న తర్వాత, నేను నా కార్యాలయానికి తిరిగి వచ్చాను. అక్కడ నా టెబుల్‌లో ఈ మొత్తంతో పాటు, ఈ డబ్బుతో చెల్లించాల్సిన పెండింగ్ ఖర్చుల యొక్క పొడవైన జాబితా కనిపించింది. నేను వెంటనే ఆ జాబితాను చెత్తబుట్టలో పారేసి, ఈ మొత్తాన్ని తహ్రీకే -ఎ-జదీద్ కోసం మీకు పంపించాను." ఆయన ఆ సంవత్సరానికి తహ్రీక్-ఎ-జదీద్ చందాను అప్పటికే పూర్తిగా చెల్లించారు, మరియు అది ఒక గణనీయమైన మొత్తం.

ఇవి నిజంగా ఆఫ్రికాలో నివసిస్తున్న ప్రజల నుండి వచ్చిన అద్భుతమైన మరియు అసాధారణమైన త్యాగ సంఘటనలు. నిస్సందేహంగా, ఈ పనులు వారి హృదయాలను విశ్వాసంతో నింపుతాయి మరియు ఇటువంటి పనులు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేత మాత్రమే ప్రేరేపించబడతాయి, ఎందుకంటే ఇది ఏ మానవుని పని కాదు. ఈ అనుభవాల ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి త్యాగాన్ని ఎలా సమృద్ధిగా ఆశీర్వదిస్తాడో వారు వ్యక్తిగతంగా చూస్తారు, ఇది వారిని మరింత త్యాగాలు చేయడానికి ప్రేరేపిస్తుంది.

లెక్కలేనన్ని సంఘటనలు ఉన్నాయి, మరియు వాటన్నింటినీ ప్రస్తావించడం సాధ్యం కాదు. నేను ఎంచుకున్న వాటిలో కూడా అన్నింటినీ ప్రస్తావించలేక పోతున్నాను. అయినప్పటికీ, వాటిలో కొన్నింటిని నేను ప్రస్తావిస్తాను.

భారతదేశంలోని తహ్రీక్-ఎ-జదీద్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి గురించి వ్రాశారు. అతను 7,000 రూపాయలు వాగ్దానం చేశాడు, కానీ ఉద్యోగం కోల్పోవడం వల్ల తన వాగ్దానాన్ని నెరవేర్చలేక పోయాడు. అయినప్పటికీ, మరుసటి సంవత్సరం అతను తన వాగ్దానాన్ని 10,000 రూపాయలకు పెంచాడు. మునుపటి మొత్తం చెల్లించకపోయినా ఎందుకు పెంచారని అడిగినప్పుడు, అతను దృఢమైన విశ్వాసంతో ఇలా సమాధానమిచ్చాడు, "నేను అల్లాహ్ మార్గంలో ఇస్తున్నాను కాబట్టి, అల్లాహ్ స్వయంగా మార్గాన్ని చూపిస్తాడు." కొన్ని రోజుల్లోనే, అతనికి అంతకు ముందు కంటే మెరుగైన ఉద్యోగం లభించింది; అతను రెండు సంవత్సరాల బకాయిలను చెల్లించగలిగాడు మరియు కొత్త సంవత్సరం కోసం, తన వాగ్దానాన్ని 7,000 రూపాయల నుండి 20,000 రూపాయలకు పెంచాడు, దానిని కూడా నెరవేర్చాడు. ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని సానుకూల ఆలోచనకు ప్రతిఫలం ఇచ్చాడు.

అదేవిధంగా, ఇండోనేషియా నుండి మరో వృత్తాంతం ఉంది.

ఇవి నిజంగా అద్భుతమైన సంఘటనలు, మరియు ఇవి ఏమాత్రం కేవలం యాదృచ్ఛికాలు కావు, ఎందుకంటే వాటిని అనుభవించిన వారికి వారు ఏ పరిస్థితులలో త్యాగాలు చేస్తున్నారో, వారి హృదయాలలో త్యాగం చేయాలనే ఆలోచన మొదట ఏ పరిస్థితులలో పుడుతుందో మరియు ఆ తర్వాత సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క శక్తి వారి కళ్ళ ముందే ఎలా వ్యక్తమవుతుందో పూర్తిగా తెలుసు.

అయినప్పటికీ, అతను ఇలా వ్రాశాడు: కొంతకాలం క్రితం, బహదూర్ జాన్ అనే ఒక అత్యంత భక్తిపరుడైన మరియు నిజాయితీ గల అహ్మదీ, టాక్సీ డ్రైవర్‌గా తన పనిని కొనసాగించడానికి ఒక టాక్సీ కంపెనీ నుండి కారును కొనుగోలు చేశాడు. వాహనం కొన్న తర్వాత, దానిని రిజిస్టర్ చేయించుకోవడానికి ట్రాఫిక్ పోలీసు కార్యాలయానికి వెళ్ళానని అతను చెప్పాడు. ఈ కారు రిజిస్ట్రేషన్‌ను కోర్టు నిషేధించిందని వారు అతనికి తెలియజేశారు. అతను ఇలా వ్రాశాడు, "నేను కారు కొన్నప్పుడు, ప్రతి వివరాలను జాగ్రత్తగా తనిఖీ చేశాను, మరియు ప్రతిదీ చట్టానికి అనుగుణంగానే ఉంది. అయితే, నేను కారు కొన్న టాక్సీ కంపెనీ భారీ అప్పుల్లో ఉందని, ఈ కారణంగానే ఆ కంపెనీ తన వాహనాలలో దేనినీ అమ్మకుండా కోర్టు నిషేధాజ్ఞ జారీ చేసిందని నేను తర్వాత కనుగొన్నాను." ఆ సమయంలో, ఆ కంపెనీకి 35 కార్లు ఉండేవి, వాటన్నింటిపై చట్టపరమైన నిషేధం విధించబడింది. కంపెనీ మాజీ యజమానులు ఇలా అన్నారు, "మేము కోర్టులో కేసు వేశాము; దయచేసి తీర్పు వెలువడే వరకు వేచి ఉండండి, ఇన్షా-అల్లాహ్, విషయం పరిష్కారమైన తర్వాత మీకు కారు లభిస్తుంది, మరియు అంతా సవ్యంగా ఉంటుంది." అతను కొనసాగిస్తూ, "ఆ సమయంలో, నా తహ్రీక్-ఎ-జదీద్ వాగ్దానం చెల్లించాల్సి ఉంది. ఈ ప్రాపంచిక చింతలలో మునిగిపోకముందే నేను దానిని చెల్లించాలని నాలో నేను అనుకున్నాను." అలా అతను వెంటనే తహ్రీక్-ఎ-జదీద్ మరియు వక్ఫ్-ఎ-జదీద్ రెండింటికీ తన బకాయిలను చెల్లించాడు. అతను ఇలా తెలిపాడు, "కేవలం కొన్ని రోజుల తర్వాత, నేను అనుకోకుండా కంపెనీ వెబ్‌సైట్‌ను తనిఖీ చేశాను, మరియు నా ఆశ్చర్యానికి అవధులు లేవు, నేను కొనుగోలు చేసిన కారుపై ఉన్న ఆంక్ష తొలగించబడిందని తెలుసుకున్నాను. నేను దానిని అస్సలు నమ్మలేకపోయాను మరియు బహుశా నేను ఏదైనా పొరపాటు చేశానేమో అని అనుకున్నాను. అందువల్ల, నేను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వద్దకు వెళ్ళాను, అతను రికార్డును పరిశీలించి, 35 కార్లలో కేవలం ఒకదానిపై మాత్రమే నిషేధం తొలగించబడిందని ధృవీకరించాడు. మిగిలిన 34 వాహనాలపై ఆంక్షల తొలగింపు కోర్టు తీర్పు ఫలితంపై ఆధారపడి ఉంది. ఆంక్ష తొలగించబడినది నేను కొనుగోలు చేసిన కారే. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఆయన మార్గంలో ఖర్చు చేసినందుకు తక్షణ ప్రతిఫలంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాపై తన కృపను కురిపించాడు." అహ్మదీలపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎలా ఆశీర్వదిస్తాడో తన కళ్ళతో స్వయంగా చూసిన అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలు ఇవేనని అతను వ్యక్తం చేశాడు.

మరల మాలిలోని సికాసో ప్రాంతం నుండి, ఆ మిషనరీ ఇలా వ్రాశారు: సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారి నైతిక శిక్షణ కోసం అద్భుతమైన మార్గాలను చూపిస్తున్నాడు మరియు వారి హృదయాలను ఆర్థిక త్యాగం వైపుకు మళ్లిస్తున్నాడు. ఆ నగరం నుండి కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారిలో ఒకరైన మూసా సాహిబ్, పది లక్షల సిఫా ఫ్రాంకుల మొత్తంతో వచ్చి, ఈ మొత్తంలో ఐదు లక్షలను తన ఇంటికి హిస్సా జాయిదాద్‌గా, నాలుగు లక్షలను వసియ్యత్ కొరకు చందాగా, మరియు ఒక లక్షను తహ్రీక్-ఎ-జదీద్ మరియు వక్ఫ్-ఎ-జదీద్ కొరకు స్వీకరించాలని చెప్పారు. ఈ విరాళం గురించి మరియు దాని వెనుక ఉన్న కారణం గురించి అతన్ని అడిగినప్పుడు, అతను చాలా కాలంగా వివిధ ప్రాపంచిక పనుల కోసం డబ్బు ఆదా చేస్తున్నానని వివరించాడు. అతని దృష్టి మరియు ప్రార్థనలు పూర్తిగా ఈ భౌతిక ప్రణాళికలను నెరవేర్చడంపైనే కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే, గత రాత్రి, తహజ్జుద్ ప్రార్థన చేసిన తర్వాత, అతను పడుకున్నప్పుడు, తెల్లని వస్త్రాలు ధరించిన ముగ్గురు వ్యక్తులు తన వద్దకు వచ్చినట్లు కలలో చూశాడు. వారిలో మొదటి వ్యక్తి అతనితో ఇలా అన్నాడు, "అహ్మదీ అయినప్పటికీ, నీ దృష్టి పూర్తిగా ప్రాపంచిక విషయాలపైనే ఉంది. (సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విశ్వాసులకు నైతికంగా మరియు ఆధ్యాత్మికంగా ఎలా శిక్షణ ఇస్తాడో ఆలోచించు) నీవు నీ చింతను పరలోకం వైపు మళ్లించడం నీకు మంచిది." అప్పుడు రెండవ వ్యక్తి ఇలా అన్నాడు, "నీవు ఇంకా నీ ఇంటికి సంబంధించిన హిస్సా .జాయిదాద్ చెల్లించలేదు కాబట్టి ఈ బాధ్యతను నెరవేర్చు." ఆ తర్వాత, మూడవ వ్యక్తి అతనితో ఇలా అన్నాడు, "నీ ఖాతాలో నాలుగు మిలియన్ల ఫ్రాంకులు ఉన్నాయి; వసియ్యత్ కోసం నీవు వాగ్దానం చేసిన మొత్తాన్ని వెంటనే చెల్లించు." అందువల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి ఈ స్పష్టమైన మార్గదర్శకత్వం పొందిన తర్వాత, ఒక అహ్మదీగా ఈ డబ్బును మరే ఇతర ప్రయోజనం కోసం ఉపయోగించడం తనకు సమ్మతం కాదని అతను భావించాడు. కావున మీరు ఈ నగదును తీసుకొని నా అన్ని రకాల చందాలకు చెల్లించండి అని అతను అభ్యర్థించాడు.

ఇటువంటి సంఘటనలు ఈ కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారి విశ్వాసాన్ని బలపరచడమే కాకుండా, చాలా కాలంగా ఉన్న అహ్మదీల విశ్వాసాన్ని కూడా పునరుజ్జీవింప జేస్తాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ ప్రజలకు ఎలా మార్గనిర్దేశం చేస్తాడో మనం కూడా ఆలోచించాలి.

మన ప్రత్యర్థులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దానం అబద్ధమని మరియు ఇది కేవలం ప్రచారం లేదా డబ్బు సంపాదించే వ్యాపార రూపం అని ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ, సుదూర ప్రాంతాలలో నివసించే వారిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా ఎలా మార్గనిర్దేశం చేస్తున్నాడో గమనించండి వారు ఇటీవలనే అహ్మదీయత్‌లో చేరినవారు, వసియ్యత్ సంస్థలో కూడా చేరినవారు,

అయినప్పటికీ వారు బహుశా ఎంటిఏ ద్వార తప్ప, ఆ కాలపు ఖలీఫాను ఎప్పుడూ కలవలేదు లేదా చూడలేదు. వారిలో చాలామంది ఇంకా జమాత్ సాహిత్యాన్ని ప్రాథమిక విషయాలకు మించి ఎక్కువగా చదివి ఉండకపోవచ్చు, అయినప్పటికీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి విశ్వాసాన్ని బలపరుస్తూనే ఉన్నాడు, ఎందుకంటే వారు త్యాగాలు చేసినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి త్యాగాలను అంగీకరించి, వారికి మరింత మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాడు. ఇలాంటి సంఘటనలు ఇంకా చాలా ఉన్నాయి. ఒక పెద్ద జాబితా ఉంది. కానీ ప్రస్తుతానికి నేను వాటిని వదిలేస్తున్నాను. జమాత్ సభ్యులు చూపిన త్యాగ స్ఫూర్తి ద్వారా మరియు జమాత్‌ల నుండి అందిన త్యాగాల నివేదికల ద్వారా ఈ సంవత్సరంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ జమాత్‌కు ప్రసాదించిన కొన్ని దైవిక అనుగ్రహాలు మరియు ఆశీర్వాదాల గురించి నేను క్లుప్తంగా ప్రస్తావిస్తాను.

ఇవి నిస్సందేహంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలు, మరియు నూతన మరియు పాత అహ్మదీయులలో వారి నైతిక మరియు ఆధ్యాత్మిక శిక్షణ విషయంలో అటువంటి భావాలను మరియు ఉత్సాహాన్ని పెంపొందించడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎలా ప్రేరేపిస్తున్నాడో మరియు తద్వారా వారి హృదయాలను త్యాగాలు చేయడానికి ఎలా పురికొల్పుతున్నాడో మనం ఆలోచించాలి.

ప్రపంచంలోని వివిధ దేశాల నుండి అందిన వార్షిక నివేదికల ప్రకారం: మొదటగా, గత సంవత్సరం తహ్రీక్-ఎ-జదీద్ యొక్క 91వ సంవత్సరం, అది ఇప్పుడు పూర్తయింది, మరియు ఈ రోజు నేను 92వ సంవత్సరం ప్రారంభాన్ని ప్రకటిస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, జమాత్‌కు 19.55 మిలియన్ల త్యాగాన్ని సమర్పించే అవకాశం లభించింది, ఇది గత సంవత్సరం కంటే సుమారు 15 లక్షల 64 వేల పౌండ్స్ పెరుగుదల. ప్రపంచవ్యాప్తంగా మొత్తం విరాళాల స్థానం విషయానికొస్తే పాకిస్తాన్ మినహా, ఎందుకంటే వారు ఈ ర్యాంకింగ్‌లో చేర్చబడలేదు. ప్రస్తుతం జర్మనీ మొదటి స్థానంలో ఉంది, ఆ తర్వాత యునైటెడ్ కింగ్‌డమ్ ఉంది.

యునైటెడ్ కింగ్‌డమ్ గత సంవత్సరంలో గణనీయమైన సహకారం అందించింది మరియు జర్మనీకి చాలా దగ్గరగా చేరుకుంది. వారు ఇదే విధంగా తమ ప్రయత్నాలను కొనసాగిస్తే, వచ్చే ఏడాది జర్మనీని అధిగమించవచ్చని నేను భావిస్తున్నాను. అదేవిధంగా, యుఎస్ఏ కూడా గణనీయమైన పెరుగుదలను సాధించింది; అదేవిధంగా, కెనడా కూడా గత సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదలను సాధించింది. భారతదేశం, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మధ్యప్రాచ్య జమాత్‌లు మరియు ఘనా కూడా గణనీయమైన పెరుగుదలను సాధించాయి. మారిషస్ మరియు నెదర్లాండ్స్ కూడా గణనీయమైన మెరుగుదల చూపిన వాటిలో ఉన్నాయి.

తమ మొత్తం సహకారం పరంగా చెప్పుకోదగ్గ కృషి చేసిన ఇతర దేశాలలో, అవి ఏ స్థానాన్ని సాధించకపోయినా, బాగా రాణించాయి, బెల్జియం, స్వీడన్, ఫ్రాన్స్, హాలండ్ (ఇది ఇప్పటికే ప్రస్తావించబడింది), కబాబీర్, బంగ్లాదేశ్, బుర్కినా ఫాసో, న్యూజిలాండ్ - బుర్కినా ఫాసోలో పరిస్థితులు నిజంగా దారుణంగా ఉన్నాయి - తరువాత సియెరాలియోన్, బెనిన్, మాలి (మాలిలో పరిస్థితులు కూడా చాలా దారుణంగా ఉన్నాయి మరియు ఉగ్రవాదులు దాడులు కొనసాగిస్తున్నారు), నైజర్, టర్కీ, జార్జియా మరియు మధ్యప్రాచ్యం మరియు ఆస్ట్రేలియాలోని జమాత్‌లు ఉన్నాయి.

ఆఫ్రికాలో, వారి మొత్తం సహకారం పరంగా మొదటి ఐదు జమాత్‌లు: ఘనా, మారిషస్, నైజీరియా, బుర్కినా ఫాసో, టాంజానియా, ఆ తర్వాత జాబితా కొనసాగుతుంది.

ఈ సంవత్సరం తహ్రీక్-ఎ-జదీద్‌లో పాల్గొన్న వారి మొత్తం సంఖ్య 1.7 మిలియన్లకు చేరుకుంది. నివేదికల ప్రకారం, రెండు సంవత్సరాల క్రితం ప్రకటించిన దఫ్తర్ షషమ్ ఆరవ రిజిస్టర్‌రిలో 43,586 మంది సభ్యులు చేరారు. తహ్రీక్-ఎ-జదీద్‌లో పాల్గొనే కొత్త వారందరినీ దఫ్తర్ షషమ్ ఆరవ రిజిస్టర్‌రి కింద నమోదు చేసి, ఆపై వారి నివేదికలను వకాలత్ మాల్‌కు సమర్పించాలని జమాత్‌లు గమనించాలి.

జర్మనీలోని మొదటి పది జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: రోడ్‌గౌ, ఓస్నాబ్రూక్, పిన్నెబర్గ్, నిడ్డా, ఫ్లోర్‌షీమ్, రోడర్‌మార్క్, బ్రెమెన్, న్యూ వీడ్, ఫ్రైడ్‌బర్గ్ మిట్టే మరియు కోబ్లెంజ్.

మొదటి పది అమారత్‌ల విషయానికొస్తే, అవి: హాంబర్గ్, ఫ్రాంక్‌ఫర్ట్, గ్రోస్-గెరౌ, వీస్‌బాడెన్, రీడ్‌స్టాడ్ట్, మాన్‌హైమ్, డైట్జెన్‌బాచ్, మోర్‌ఫెల్డెన్-వాల్డోర్ఫ్, రస్సెల్‌హీమ్ మరియు డార్మ్‌స్టాడ్ట్.

యునైటెడ్ కింగ్‌డమ్‌లో, మొదటి ఐదు ప్రాంతాలు: ఇస్లామాబాద్, బైతుల్ ఫుతూహ్, ఫజల్ మస్జిద్, బైతుల్ ఇహ్సాన్, నార్త్ ఈస్ట్ రీజియన్.

యుకెలోని పది పెద్ద స్థానిక జమాత్‌లు: ఇస్లామాబాద్, యాష్, వార్సెస్టర్ పార్క్, సౌత్ చీమ్, వాల్సాల్, ఫార్న్‌హామ్ నార్త్, ఆల్డర్‌షాట్ సౌత్, ఫజల్ మస్జిద్, ఫార్న్‌హామ్ సౌత్, ఎవెల్.

గణనీయంగా రాణించిన చిన్న జమాత్‌లలో లీమింగ్టన్ స్పా, స్పెన్ వ్యాలీ, కీగ్లీ, బ్రెంట్‌వుడ్ మరియు జామియా యుకె ఉన్నాయి.

యుఎస్ఏలో, విరాళాల పరంగా మొదటి పది జమాత్‌లు: నార్త్ వర్జీనియా, మేరీల్యాండ్, లాస్ ఏంజిల్స్, సియాటిల్, చికాగో, డల్లాస్, సిలికాన్ వ్యాలీ, నార్త్ జెర్సీ, సౌత్ వర్జీనియా, సెంట్రల్ జెర్సీ, బాల్టిమోర్, డెట్రాయిట్.

కెనడాలో, ప్రముఖ స్థానిక అమారత్‌లు: వాఘన్, కాల్గరీ, పీస్ విలేజ్, వాంకోవర్, టొరంటో వెస్ట్, బ్రాంప్టన్ ఈస్ట్, మిస్సిసాగా.

విరాళాల పరంగా కెనడాలోని చెప్పుకోదగ్గ జమాత్‌లు హామిల్టన్ మౌంటెన్, హామిల్టన్, ఎడ్మంటన్ వెస్ట్, హదీఖ అహ్మద్, ఒట్టావా ఈస్ట్, ఒట్టావా వెస్ట్, విన్నిపెగ్, రెజీనా, వాడ్రాయిల్ మరియు యెల్లోనైఫ్.

పాకిస్తాన్‌లో, మొత్తం సహకారాల ఆధారంగా, ప్రముఖ జమాత్‌లు: లాహోర్, రబ్వా, కరాచీ, జిల్లా స్థాయిలో: ఇస్లామాబాద్, ఫైసలాబాద్, సియాల్‌కోట్, సర్గోధా ఉమర్‌కోట్, నరోవాల్, మీర్పూర్ ఖాస్, రహీమ్ యార్ ఖాన్, టోబా టెక్ సింగ్,లయ్యా.

పాకిస్తాన్‌లోని నగరాల్లో గణనీయమైన త్యాగాలు చేసిన జమాత్‌లలో కొన్ని: అమరత్ టౌన్‌షిప్ లాహోర్, అమరత్ డిఫెన్స్ లాహోర్, అమరత్ దారుల్ జిక్ర్ లాహోర్, అమరత్ అల్లామా ఇక్బాల్ టౌన్ లాహోర్, అమరత్ బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, బహావల్నగర్, క్వెట్టా, బహావల్పూర్, లోధ్రాన్ మరియు సాహివాల్.

భారతదేశంలో, మొదటి పది రాష్ట్రాలు: కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, జమ్మూ, కాశ్మీర్, కర్ణాటక, పంజాబ్, బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ.

ఆర్థిక త్యాగాల పరంగా భారతదేశంలోని మొదటి పది స్థానిక జమాత్‌లు: హైదరాబాద్, కోయంబత్తూరు, తమిళనాడు, ఖాదియాన్, కాలికట్, మేలపాలయం మంజేరి, కేరళ, బెంగళూరు, కెరాంగ్, కోల్‌కతా, కెరోలాయ్.

ఆస్ట్రేలియా నుండి, మొదటి పది జమాత్‌లు: మెల్బోర్న్ లాంగ్వారిన్, మెల్బోర్న్ బెర్విక్, మార్స్‌డెన్ పార్క్, పెన్రిత్, మెల్బోర్న్ వెస్ట్, కాజిల్ హిల్, అడిలైడ్ వెస్ట్, మెల్బోర్న్ క్లైడ్, పెర్త్, మెల్బోర్న్ ఈస్ట్.

తహ్రీక్-ఎ-జదీద్ యొక్క వివిధ సంవత్సరాల రిజిస్టర్ల విషయానికొస్తే, ఇంతకు ముందు చెప్పినట్లుగా, 92వ సంవత్సరం ఇప్పుడు ప్రారంభమైంది. ప్రతి రిజిస్టర్ యొక్క మునుపటి ఖాతాలు ఈ క్రింది విధంగా కొనసాగుతున్నాయి:

దఫ్తర్ అవ్వల్ (మొదటి రిజిస్టర్) తన 92వ సంవత్సరంలోకి ప్రవేశించింది,
దఫ్తర్ దౌమ్ (రెండవ రిజిస్టర్) తన 82వ సంవత్సరంలోకి,
దఫ్తర్ సౌమ్ (మూడవ రిజిస్టర్) తన 61వ సంవత్సరంలోకి,
దఫ్తర్ చహారుమ్ (నాల్గవ రిజిస్టర్) తన 41వ సంవత్సరంలోకి, మరియు
దఫ్తర్ పంజుమ్ (ఐదవ రిజిస్టర్) 22వ సంవత్సరంలోకి
దఫ్తర్ షషమ్ (ఆరవ రిజిస్టర్) తన మూడవ సంవత్సరంలో ఉంది.

ముందు చెప్పినట్లుగా, తహ్రీక్-ఎ-జదీద్‌లో కొత్తగా చేరిన వారందరినీ దఫ్తర్ షషమ్ ఆరవ రిజిస్టర్‌రి కింద చేర్చాలి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

"నా ప్రియమైన మిత్రులారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ పట్ల కరుణ చూపడానికి నాకు హృదయపూర్వక ఉత్సాహాన్ని ప్రసాదించాడని మరియు మీ విశ్వాసాన్ని మరియు దైవిక జ్ఞానాన్ని పెంచడానికి ఆయన నాకు దైవిక జ్ఞానాన్ని ప్రసాదించాడని నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈ విజ్ఞానము, శుభములు అంతర్దృష్టి మీకు మరియు మీ సంతానానికి చాలా అవసరం. అందువల్ల, ధార్మిక సేవలో మీ స్వచ్ఛమైన సంపదతో సహాయం చేయమని నేను మిమ్మల్ని పిలవడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రతి వ్యక్తి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనకు ప్రసాదించిన సాధనాలు మరియు సామర్థ్యం ప్రకారం, ఈ మార్గానికి తోడ్పడాలి మరియు ఈ విషయంలో ఎటువంటి అయిష్టతను చూపకూడదు మరియు అల్లాహ్ మరియు అతని దూతల కంటే తన సంపదకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. అప్పుడు, నా సామర్థ్యం మేరకు, నా రచనలు మరియు సాహిత్యం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు ప్రసాదించిన విజ్ఞానమును, శుభములను (అంతర్దృష్టులను) ఆసియా మరియు యూరప్ దేశాలలో వ్యాప్తి చేస్తాను."

**(ఇజాలా-ఎ-ఔహామ్, రూహాని ఖజాయిన్ వాల్యూమ్. 3, పేజీ. 516)**

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అప్పగించిన లక్ష్యాన్ని నెరవేర్చడం ఇప్పుడు మన విధి. ఈ ఆర్థిక త్యాగాల ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆసియా, యూరప్, అమెరికా, ఆఫ్రికా, అరబ్ దేశాలు, దక్షిణ అమెరికా మరియు పసిఫిక్ దీవులలో ఇస్లాం సందేశాన్ని అందరికీ తెలియజేయడానికి మనకు వీలు కల్పిస్తున్నాడు. ఐరోపాలో నివసించేవారు సమర్పించే ఆర్థిక త్యాగాలు మాత్రమే కాదు; వాస్తవానికి, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల ప్రజలు, నేను చెప్పినట్లుగా, ముందుకు వచ్చి వారి ఆర్థిక త్యాగాలలో రాణించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి త్యాగాలను అంగీకరించి, వారిని మరియు వారి సంపదను ఆశీర్వదించుగాకా!. మరియు ఆయన మన ప్రయత్నాలకు అనేక రకాల ఆశీర్వాదాలను ప్రసాదించి, వారి ఉత్తమ ఫలితాలను తీసుకురాగాకా!. ప్రపంచవ్యాప్తంగా స్థాపించబడిన ఏకైక దేవుని పాలనను మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జెండాను ఎగరవేయడాన్ని మనం త్వరగా చూస్తాము.

❀ ❀ ❀

# హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని వ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి సంక్షిప్త జీవన పరిచయం:

హజ్రత్ మీర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ (రజి) గారు ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ (అలైహిస్సలాతు వస్సలాం)గా వాగ్దానం చేసిన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ సాహెబ్ ఖాదియాని మరియు హజ్రత్ నుస్రత్ జహాన్ బేగం (విశ్వాసుల తల్లి) దంపతులకు 1889 జనవరి 12న జన్మించారు. అదే సంవత్సరం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు అల్లాహ్‌తాలా ఆదేశానుసారం తన శిష్యుల నుండి బైఅత్ స్వీకరించి అహ్మదీయ జమాఅత్‌ను స్థాపించారు. అయితే కొన్ని దీర్ఘకాలిక అనారోగ్య కారణాల వలన హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు మాధ్యమిక విద్యను అభ్యసించలేక పోయారు. తన యవ్వనంలో, వారు రజి 'తష్'హీజుల్ అజ్'హాన్' అనే పత్రికను స్థాపించి, జమాఅత్ సేవలో చురుకైన సభ్యుడిగా కొనసాగారు. మరియు తన తండ్రితో పాటు అనేక ప్రయాణాలలో పాల్గొన్నారు. 1908 మే 26న, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజికు 19 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిర్జా గులాం అహ్మద్ సాహెబ్ ఖాదియాని గారు లాహోర్‌లో మృతి చెందారు. మరుసటి రోజు, అనగా 1908 మే 27న, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిర్జా గులాం అహ్మద్ సాహెబ్ వారసుడిగా మొదటి ఖలీఫాగా ఎంపికైన హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి బైఅత్ హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు చేశారు. తన తండ్రి మరణానంతరం, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి పర్యవేక్షణలో ఖురాన్, సహీ బుఖారీ, మస్నవి మరియు కొంత వైద్యశాస్త్రాన్ని అభ్యసించడం కొనసాగించారు, ప్రథమ ఖలీఫాతో వారికి సన్నిహిత స్నేహం ఏర్పడింది. వారు రజి సమాజం కోసం వివిధ పత్రికలకు వ్యాసాలు రాయడం కూడా ప్రారంభించారు మరియు తరచుగా సమాజంలోని వివిధ పండితులతో మతపరమైన చర్చలలో పాల్గొనేవారు. హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు సెప్టెంబర్ 1912లో ఈజిప్ట్ మరియు అరేబియాను సందర్శించారు, ఈ పర్యటనలో వారు రజి హజ్ తీర్థయాత్రను పూర్తి చేశారు. జూన్ 1913లో ఖాదియాన్‌కు తిరిగి వచ్చిన తర్వాత, వారు రజి 'అల్-ఫజల్' అనే వార్తాపత్రికను ప్రారంభించాడు. సమాజంలో, ఈ వార్తాపత్రిక జమాఅస సభ్యుల నైతిక పెంపకం, ఇస్లామిక్ విద్య మరియు జమాఅత్ చరిత్ర పరిరక్షణకు ఒక సాధనంగా పనిచేస్తుంది.

**ఖలీఫాగా ఎన్నుకోబడడం:-**

1914 మార్చి 13న, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ సాహెబ్ రజి భారతదేశంలోని ఖాదియాన్‌లో మధ్యాహ్నం 2 గంటల తర్వాత కొద్దిసేపటికే మృతి చెందారు. మరుసటి రోజు, జమాఅత్‌లోని ప్రముఖ సభ్యుడైన ముహమ్మద్ అలీ ఖాన్‌కు అప్పగించబడిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ సాహెబ్ రజి గారి వీలునామాను అసర్ నమాజ్ తర్వాత మస్జిద్ నూర్‌లో బిగ్గరగా చదివారు. ఆ వీలునామా చదవడం ముగియక ముందే, సమాజ సభ్యులు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు వీలునామాలో వివరించిన వారసుడి ప్రమాణాలకు ఉత్తమంగా సరిపోతారని భావించి, హజ్రత్ మిర్జా మహమూద్ అహ్మద్ సాహెబ్‌ను తమ బైఅత్‌ను అంగీకరించాలని కోరడం ప్రారంభించారు. వారు రజి మౌల్వీ సయ్యద్ సర్వర్ షా రజి సహకారంతో అక్కడ ఉన్నవారి నుండి బైఅత్ తీసుకున్నారు. బైఅత్ ప్రమాణం పూర్తయిన తర్వాత, వారు రజి దుఆ చేసి, ఒక సంక్షిప్త ప్రసంగం చేశారు. 1914 మార్చి 14న హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారు ఖలీఫతుల్ మసీహుస్సాని (అనగా రెండవ ఖలీఫా) గా ఎన్నికయ్యారు. వారి రజి నాయకత్వంలో, మిషనరీ కార్యకలాపాల పరిధి మరింతగా విస్తరించింది మరియు విశ్వవిద్యాలయ స్థాయి వరకు అహ్మదియ్యా మదర్సా స్థాపించబడింది. వారు రజి తమ ఖిలాఫత్ కాలంలో, 46 విదేశీ మిషన్లను స్థాపించారు. మరియు అంజుమన్ తహ్‌రీకే జదీద్‌ను స్థాపించారు. ఇది అహ్మదియ్యా ముస్లిం సమాజ సభ్యుల నుండి నిధులను సేకరించి, మిషనరీలకు శిక్షణ ఇచ్చి, వారిని వివిధ దేశాలకు పంపుతుంది. మిషన్లు స్థాపించబడిన చాలా ప్రదేశాలలో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారు మసీదులను కూడా నిర్మించారు. వివిధ భాషలలో పత్రికలు మరియు ఆవర్తన పత్రికల ప్రచురణ కూడా ప్రారంభించబడింది. ఆంగ్లం మాట్లాడే దేశాల ప్రయోజనం కోసం వారు రజి ఖురాన్‌ను వివరణాత్మక వ్యాఖ్యానంతో ఆంగ్లంలోకి అనువదించడం కూడా ప్రారంభించారు.

**లాహోర్ అహ్మదియ్యా ఉద్యమం:**

1914లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ సాహెబ్ రజి మృతి చెందిన కొద్దికాలానికే, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి మరియు ఇతర ప్రముఖ అహ్మదీ ప్రముఖుల మధ్య ముందుగా ఉన్న సైద్ధాంతిక మరియు పరిపాలనా పరమైన విభేదాలు తీవ్రమయ్యాయి. ఫలితంగా, మౌలానా ముహమ్మద్ అలీ నేతృత్వంలోని ఒక వర్గం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఖిలాఫత్‌ను వ్యతిరేకించి, వారి రజి బైఅత్ చేయడానికి నిరాకరించింది. ఫలితముగా వారు చివరికి ఖాదియాన్‌ను విడిచిపెట్టి లాహోర్‌కు తరలివెళ్ళారు. ఇది నిజమైన చీలికకు మరియు లాహోర్ అహ్మదియ్యా వర్గం ఏర్పడటానికి దారితీసింది. అసమ్మతివాదులకు మరియు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కు మధ్య వ్యక్తిగత విభేదాలు ఉన్నాయని, దీనికి వారి సాపేక్ష యువత, అనుభవం లేకపోవడం మరియు పేలవమైన విద్యా నేపథ్యం కారణమని భావించినప్పటికీ, ముహమ్మద్ అలీ మరియు అతని మద్దతుదారుల విభేదాలు ప్రధానంగా జమాఅత్‌లో నాయకత్వం ఏ రూపంలో ఉండాలనే దానిపై, ఖలీఫా మరియు అంజుమాన్ (కార్యనిర్వాహక మండలి) యొక్క సాపేక్ష అధికారంపై కేంద్రీకృతమై ఉన్నాయి.

1905 సంవత్సరం చివరిలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ మరణాన్ని ఊహించి 'అల్-వసియ్యత్' ( వీలునామా) అనే పేరుతో ఒక చిన్న గ్రంథాన్ని ప్రచురించారు. అందులో వారు (అ) సదర్ అంజుమన్ అహ్మదియ్యా (కేంద్ర అహ్మదియ్యా మండలి)ని స్థాపించారు. ఇది జమాఅత్ నిర్వహించడానికి మరియు ఇస్లాం ప్రచారానికి మద్దతుగా నిధులను సేకరించి పంపిణీ చేయడానికి ఏర్పాటు చేయబడిన ఒక కార్యనిర్వాహక సంస్థ.

1908లో తమ మరణం వరకు ఈ మండలికి స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే అధ్యక్షత వహించారు. వారి మరణానంతరం, హజ్రత్ మౌల్వీ హకీం నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అయితే ముహమ్మద్ అలీ మరియు అతని మద్దతుదారులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ వీలునామాలో మండలిని తమ ప్రతినిధిగా, ఒక సంప్రదింపుల సంస్థగా నియమించారని వాదించారు. అంతేగాకుండా సమాజంలో ఒకే వ్యక్తి సంపూర్ణ అధికారాన్ని కలిగి ఉండటం మరియు దాని నుండి సంపూర్ణ విధేయతను కోరడం అనే ఆలోచనను నిరంకుశంగా భావించి, వారు జమాఅత్‌లో ఖిలాఫత్ (ఖలీఫా వ్యవస్థ) అనే భావనను తిరస్కరించారు.

**సహాయ నిరాకరణ ఉద్యమం:**

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఒక ముఖ్యమైన రాజకీయ వ్యక్తిగా ఎదిగారు మరియు ఆల్-ఇండియా ముస్లిం లీగ్ నాయకత్వంతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నారు. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ ఓటమి తరువాత, ఇది భారతదేశంలోని ముస్లింలపై తీవ్ర ప్రభావం చూపింది, 1919లో టర్కీ భవిష్యత్తు ఉనికిని చర్చించడానికి లక్నోలో ఆల్ ఇండియా ముస్లిం కాన్ఫరెన్స్ జరిగింది. ఆ కాన్ఫరెన్స్‌కు హాజరు కావాలని హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఆహ్వానించారు, కానీ వారు రజి వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయారు. అయితే, వారు రజి 'టర్కీ భవిష్యత్తు మరియు ముస్లింల కర్తవ్యం' అనే విషయంపై ఒక పుస్తకాన్ని రాశారు, దానిని సమావేశంలో చదివి వినిపించారు.

**వివిధ మతాల మధ్య అవగాహన:**

1919లో, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ప్రపంచంలోని ప్రధాన మతాలపై పరిశోధన చేయడానికి అనేక మంది యువ ప్రతిభావంతులైన అహ్మదీలను నియమించారు. వారు రజి 'మతం యొక్క ఆవశ్యకత' మరియు 'భవిష్యత్తులో శాంతి ఇస్లాంపై ఆధారపడటం' అనే అంశాలపై అనేక బహిరంగ ఉపన్యాసాలు కూడా ఇచ్చారు. 1920లో, హిందువులు మరియు ముస్లింల మధ్య అవగాహన మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి, హిందువులు ఖురాన్ అధ్యయనం కోసం ఇరవై మంది విద్యార్థులను ఖాదియాన్‌కు పంపాలని వారు రజి సూచించారు, మరియు వేదాల అధ్యయనం కోసం ఇద్దరు ముస్లిం విద్యార్థులను స్వయంగా కొన్ని హిందూ కేంద్రాలకు పంపారు. వారు రజి అహ్మదీ పురుషులు మరియు మహిళల కోసం ఖురాన్ వివరణపై ఉపన్యాసాలు కూడా ఇచ్చారు.

**సదర్ అంజుమన్ అహ్మదీయ్యాలో సంస్కరణలు:**

1919లో హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు సదర్ అంజుమన్ అహ్మదీయ్యా (కేంద్ర కార్యనిర్వాహక డైరెక్టరేట్)లో కొన్ని సంస్కరణలు కూడా చేశారు. వారు రజి అంజుమన్‌లో విద్య, ఖజానా, సాహిత్యం మరియు సాధారణ వ్యవహారాల వంటి ప్రత్యేక విభాగాల వ్యవస్థను ప్రారంభించారు. ప్రతి విభాగానికి ఒక కార్యదర్శి (నాజిర్) అధిపతిగా నియమించారు.

తరువాతి సంస్కరణలలో విదేశీ వ్యవహారాల విభాగాన్ని ప్రవేశపెట్టడం, మరియు ప్రారంభంలో పంజాబ్‌లో మాత్రమే ప్రాంతీయ అమారత్ వ్యవస్థను స్థాపించడం వంటివి ఉన్నాయి. ప్రతి ప్రావిన్స్ యొక్క అమీర్ వివిధ ప్రాంతాల అహ్మదీయ ముస్లిం సమాజం కోసం ఖలీఫా ఆధ్వర్యంలో పనిచేస్తారు.

**మజ్లిస్-ఇ-షూరా స్థాపన:-**

1922లో హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి మజ్లిస్-అష్-షూరా లేదా జమాఅత్ యొక్క సలహా మండలిని స్థాపించారు. ఈ మజ్లిస్‌లో జమాఅత్ లోని వివిధ ప్రాంతాల నుండి ఎన్నికైన ప్రతినిధులు ఉంటారు, వారు సంవత్సరానికి ఒకసారి సమావేశమై తమకు సమర్పించిన విషయాలపై సలహాలు మరియు అభిప్రాయాలను అందిస్తారు. అయితే, తుది నిర్ణయం ఖలీఫాకు వదిలివేయబడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో, ఈ మండలికి ఖలీఫా అధ్యక్షత వహిస్తారు. ఆర్థిక, ప్రాజెక్టులు, విద్య మరియు సమాజ సభ్యులకు సంబంధించిన ఇతర సమస్యల వంటి ముఖ్యమైన విషయాలపై ఖలీఫాకు సలహా ఇవ్వడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఖలీఫా సమావేశాల సమయంలో వ్యాఖ్యానించవచ్చు, సూచనలు జారీ చేయవచ్చు, ప్రతిపాదనలపై తన నిర్ణయాలను ప్రకటించవచ్చు లేదా తదుపరి పరిశీలన కోసం విషయాన్ని వాయిదా వేయవచ్చు. అయితే, చాలా సందర్భాలలో ఖలీఫా మెజారిటీ ఇచ్చిన సలహాను అంగీకరిస్తారు. జాతీయ స్థాయిలో, ఈ మండలికి అమీర్ (జాతీయ అధ్యక్షుడు) అధ్యక్షత వహిస్తారు. కార్యకలాపాలు ముగిసిన తర్వాత, సిఫార్సులను ఆమోదం కోసం ఖలీఫాకు పంపుతారు, వాటిని ఖలీఫా అంగీకరించవచ్చు, తిరస్కరించవచ్చు లేదా పాక్షికంగా అంగీకరించవచ్చు.

**ఆర్య సమాజ్ యొక్క శుద్ధి ఉద్యమం:**

ఇరవైవ దశకం ప్రారంభంలో ఆర్య సమాజ్ (ఒక హిందూ సంస్కరణ ఉద్యమం) ఇతర మతాలకు (చాలా సందర్భాలలో ఇస్లాంకు) మారిన వారిని, ముఖ్యంగా రాజపుత్రుల సమూహమైన మల్కానాలను, తిరిగి హిందూ మతంలోకి తీసుకు రావడానికి శుద్ధి మిషనరీ ప్రచారాన్ని ప్రారంభించింది. 1922 మరియు 1923 మధ్య శుద్ధి ప్రచారం వారి కార్యకలాపాలలో కొంత విజయం సాధించింది. మరియు ఆగ్రాలోనూ, పంజాబ్‌లోనూ చురుకుగా పనిచేసింది. ఈ కార్యకలాపం గురించి హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజికు తెలిసినప్పుడు, ఈ కార్యకలాపం తీవ్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇస్లాం బోధనలను ప్రచారం చేయడానికి మరియు ప్రజలను హిందూ మతంలోకి మారకుండా కాపాడటానికి మిషనరీల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, వారు రజి ఒక ప్రతి ప్రచారాన్ని ప్రారంభించారు.

1923లో, శుద్ధి ఉద్యమం యొక్క పురోగతిని నిరోధించడానికి వారు రజి అహ్మదీల ప్రతినిధి బృందాన్ని ఆ ప్రాంతానికి పంపారు, ఈ చర్య భారతదేశంలోని ముస్లిం ఉన్నత వర్గాలలో వారికి కొంత ప్రజాదరణను సంపాదించి పెట్టింది. తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్న తర్వాత, ఆర్య సమాజ్ వారు సెప్టెంబర్ 1923లో శుద్ధి ఉద్యమాన్ని ముగించినట్లు ప్రకటించారు. .. ఇరవైవ దశకం చివరి భాగంలో మరియు ముప్పైవ దశకం ప్రారంభంలో, హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఆదేశాల మేరకు భారత ఉపఖండం అంతటా ఇస్లామిక్ ప్రవక్త ముహమ్మద్ జీవితాన్ని స్మరించుకుంటూ వివిధ సమావేశాలు మరియు సభలు (జల్సా సీరతున్-నబీ) నిర్వహించబడ్డాయి, వీటికి ముస్లింలు మరియు ముస్లిమేతరులు కూడా హాజరయ్యారు, ఈ ఆచారాన్ని నేటికీ అహ్మదీలు కొనసాగిస్తున్నారు.

**మధ్యప్రాచ్యం మరియు యూరప్‌కు ప్రయాణం:-**

1924లో, 12 మంది ప్రముఖ అహ్మదీలతో కలిసి, హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి వివిధ మధ్యప్రాచ్య మరియు యూరోపియన్ దేశాలను సందర్శించారు. వారు రజి పోర్ట్ సయీద్ నుండి కైరోకు, అక్కడి నుండి జెరూసలేం, హైఫా మరియు మక్కాకు ప్రయాణించారు. వారు రజి రైలులో డమాస్కస్‌కు ప్రయాణించారు, అక్కడ వారికి చాలా ప్రచుర్యం లభించింది. అక్కడ వారు రజి ప్రముఖ పండితులతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దానాల గురించి చర్చించారు మరియు డమాస్కస్‌లోని మేధావి వర్గంతో వివిధ సమావేశాలు నిర్వహించారు. ఆగస్టు 16న వారు ఇటలీ చేరుకుని, రోమ్‌లో 4 రోజులు బస చేశారు. వారు రజి ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండ్‌ను కూడా సందర్శించారు, అక్కడ అనేక ఉపన్యాసాలు ఇచ్చారు, సమావేశాలు నిర్వహించారు మరియు పలువురు జర్నలిస్టులు వారిని ఇంటర్వ్యూ చేశారు.

**లండన్‌కు ప్రయాణం:-**

లండన్‌కు చేరుకున్న తర్వాత, వారు రజి బాబ్ లుద్ (లుద్ ద్వారం) గురించి ప్రస్తావించే ఒక ప్రవచనాత్మక హదీస్‌ను నెరవేర్చడానికి నేరుగా లుద్ ద్వారం వద్దకు వెళ్లారు. మరియు సెయింట్ పాల్స్ కేథడ్రల్ ప్రవేశ ద్వారం వెలుపల సుమారు 300 మంది ముస్లింలతో కలిసి సుదీర్ఘ ప్రార్థనలో పాల్గొన్నారు. అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాంపై వారి ప్రసంగం 1924లో వెంబ్లీలో జరిగిన జీవన మతాల సదస్సులో చదివి వినిపించబడింది, అక్కడ ఇస్లాంకు ప్రాతినిధ్యం వహించడానికి సదస్సు నిర్వాహకులు వారిని ఆహ్వానించారు. లండన్‌లో వారు రజి ఫజల్ మసీదుకు శంకుస్థాపన కూడా చేశారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం లభించింది. మసీదు నిర్మాణం 1926లో పూర్తయింది మరియు దాని నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా జమాఅత్‌లోని మహిళలు భరించారు. ఆ భారతదేశం నుండి బయలుదేరే ముందు తాను చూసిన ఒక దివ్య స్వప్నానికి అనుగుణంగా, దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను నెరవేర్చడంలో తన సందర్శనకు ఒక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉందని నమ్ముతూ, విలియం ది కాంకరర్ యొక్క ఆచార అనుకరణను నిర్వహించడానికి వారు రజి పెవెన్సీని కూడా సందర్శించాడు.బ్రిటన్‌లో ఉన్నప్పుడు, వారు మొదటి ప్రపంచ యుద్ధంలో భారతదేశం నుండి పోరాడి వీరమరణం పొందిన బ్రిటన్ సైన్యపు యొక్క అమరవీరుల స్మారక చిహ్నమైన ఛత్రి (బ్రైటన్)ని కూడా సందర్శించారు. మరియు బ్రైటన్ పెవిలియన్ ముందు మైదానంలో ప్రార్థనలు చేశారు.

**అఖిల భారత కాశ్మీర్ కమిటీ:-**

1931లో కాశ్మీర్ ముస్లింల పౌర హక్కుల స్థాపన మరియు వారిపై జరుగుతున్న అణచివేతను తగ్గించడానికి అఖిల భారత కాశ్మీర్ కమిటీ స్థాపించబడింది. ఆ కమిటీకి హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు మొదటి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వారు విభిన్న అభిప్రాయాలు ఉన్న ముస్లిం నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, కాశ్మీర్ ముస్లింల ప్రయోజనం కోసం ఐక్యంగా కృషి చేయడానికి ప్రయత్నించారు. అలా చేయడంలో వారు రజి గొప్ప విజయం సాధించారని ప్రసిద్ధి. ఈ కమిటీ కాశ్మీర్ ముస్లింల దృష్టిని విద్యను అభ్యసించడం వైపు మళ్లించింది మరియు హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి స్వయంగా ఈ దిశగా ఆచరణాత్మక సహాయం అందించాడు. ఇది కాశ్మీర్ ముస్లింలలో వాణిజ్యం, వ్యాపారం మరియు రాజకీయాలలో భాగస్వామ్యాన్ని కూడా ప్రోత్సహించింది.

అయితే, ఈ కమిటీ భారత జాతీయ కాంగ్రెస్ మరియు అహ్మదీయ వ్యతిరేక అహరారీ ప్రచారం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. అహ్మదీయ జమాఅత్ తమ బోధనలను వ్యాప్తి చేయడానికి ఈ కమిటీని ఏర్పాటు చేసిందని అహరార్లు ఆరోపించారు మరియు హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి నాయకత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1931లో ఒక సభలో ప్రసంగిస్తూ హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఈ విధంగా సలహా ఇచ్చారు:

ఇక్కడ హాజరైన వారిలో ఎవరైన అహరార్లు ఉంటే, వారు వెళ్లి తమ స్నేహితులకు చెప్పాలని నేను హెచ్చరిస్తున్నాను! ఈ రాళ్ల గురించి నేను అస్సలు పట్టించుకోను, ఈ కారణంగా నేను వారిపై కోపంగా లేను. కాశ్మీర్‌లోని అణచివేతకు గురైన సోదరుల కోసం వారు ఈ పుకార్లను ఆపాలి. వారు రానివ్వండి; నేను అధ్యక్ష పదవిని వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నాను, కానీ ముస్లింలలో మెజారిటీ తీసుకున్న నిర్ణయాన్ని తాము పాటిస్తామని వారు వాగ్దానం చేయాలి. ఈ రోజు మనం వారి నైతికతను చూశాం, వారు కూడా వచ్చి మన నైతికతను చూడనివ్వండి. అధ్యక్ష పదవి నుండి వైదొలిగిన తర్వాత కూడా, నేను మరియు నా జమాఅత్ వారి సహచరుల కంటే కాశ్మీర్ ప్రజలకు ఎక్కువ సహాయం చేస్తామని నేను వారికి హామీ ఇస్తున్నాను. అధ్యక్ష పదవి నాకు గౌరవానికి సంబంధించిన విషయం కాదు. సేవ చేయడం ద్వారా గౌరవం లభిస్తుంది. ఒక దేశానికి నాయకుడు అంటే దానికి సేవ చేసేవాడే... ఆ తరువాత మొత్తానికి అహరార్ పార్టీ ఆందోళనల కారణంగా హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 1932లో అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

**హింస:-**

మజ్లిస్-ఎ-అహరారుల్-ఇస్లాం అనేది స్వల్పకాలం కొనసాగిన ఒక వేర్పాటువాద రాజకీయ ఉద్యమం, వీరు పూర్వ ఖలీఫావాదులు. వారు కొన్ని విషయాలలో భారత జాతీయ కాంగ్రెస్‌తో విభేదించారు మరియు ఆ తర్వాత 1931లో లాహోర్‌లో జరిగిన ఒక సమావేశంలో తమ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. కాంగ్రెస్ నుండి ఉదారంగా నిధులు పొందిన అహ్రార్లు ముస్లిం లీగ్ విధానాలను కూడా వ్యతిరేకించారు. జాతీయవాదం మరియు మతపరమైన విషయాలలో

భారతదేశంలోని ముస్లింలకు మార్గనిర్దేశం చేయడమే తమ లక్ష్యాలని వారు ప్రకటించారు మరియు రాజకీయ స్థాయిలో భారతదేశంలోని అహ్మదీయ ముస్లిం సమాజాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1931లో వారు ఖాదియాన్ సమీపంలో వరుస సమావేశాలు మరియు బలమైన చట్టపరమైన నిరసనను నిర్వహించారు, అక్కడ వారు అహ్మదీయులకు వ్యతిరేకంగా విద్వేషాన్ని రెచ్చగొట్టారు. దీని తరువాత అహ్మదీయులపై తీవ్రమైన హింసాకాండ సంఘటనలు జరిగాయి, వీరిలో చాలామంది అనేక ప్రదేశాలలో దాడికి గురయ్యారు, కొట్టబ్డారు, రాళ్ల విసరడం జరిగింది. దోపిడీకి గురయ్యారు. వారి మసీదులు ఆక్రమించడానికి ప్రయత్నించారు. అయితే హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు మాత్రం అహ్మదీయులందరికీ ప్రతీకారం తీర్చుకోవద్దని సలహా ఇచ్చారు, ప్రార్థనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు మరియు హింస నుండి దూరంగా ఉండడం జమాఅత్ సభ్యులకు అనివార్యమని వివరించారు.

మన ఆధ్యాత్మిక లేదా శారీరక జీవితాలను త్యాగం చేయమని లేదా మనల్ని వ్యతిరేకించే వారి చేతిలో హింసకు గురికావాలని పిలుపు వచ్చినప్పుడు మనం మన బాధ్యతలను అంగీకరించాలి. త్యాగం లేకుండా సాధించిన విజయం నిస్సారమైనది. త్యాగమే దైవిక అనుగ్రహానికి ప్రాణశక్తి. మూసా (అ) ఆ అగ్నిని చూసినప్పుడు, దేవుడు అతనితో 'నిశ్చయంగా నేను నీ ప్రభువును' అని చెప్పాడు, అంటే అతను దేవునిని చేరుకోవాలంటే దాని గుండా వెళ్ళవలసి ఉంటుందని సూచించాడు. కాబట్టి, మీరు కూడా విజయం వైపు పయనించే మార్గంలో అగ్ని వంటి ఇతర ప్రమాదాల గుండా వెళ్ళవలసి ఉంటుంది.

**'నూతన పథకం':-**

1934లో, వివిధ దేశాలలో మిషన్‌ల స్థాపన మరియు అహ్మదీల నైతిక పెంపకం కోసం ఒక ద్విముఖ పథకాన్ని ప్రారంభించడానికి తనకు దైవిక ప్రేరణ లభించిందని హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ప్రకటించారు. ఈ చొరవలో భాగంగా, సభ్యులు మిషనరీ పని కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని మరియు విదేశాలలో ప్రచారం కోసం ఒక ప్రత్యేక నిధికి డబ్బు విరాళంగా ఇవ్వాలని పిలుపునిచ్చారు, దీని ఫలితంగా 46 విదేశీ మిషన్లు స్థాపించబడ్డాయి.

తహ్‌రీకే –జదీద్ మరియు వక్ఫ్–ఎ–జదీద్ లేదా వరుసగా 'నూతన పథకం' మరియు 'నూతన అంకితభావం', ప్రారంభంలో అహ్మదీలను అణచివేసే వారిపై ఆధ్యాత్మిక పోరాటంగా భావించబడింది. ఇది సభ్యుల ముందు అనేక డిమాండ్లు మరియు పరిమితులను ఉంచింది, అవి: సాధారణ జీవితాలను గడపడం, ఆహారం, దుస్తులు మొదలైన వాటిపై పరిమితులు; అన్ని రకాల విలాసాలు మరియు వినోదాలపై తాత్కాలిక నిషేధం. తమ ధర్మం కోసం తమ సమయాన్ని మరియు డబ్బును అంకితం చేయాలని ఇది సమాజ సభ్యులకు పిలుపునిచ్చింది. కాలక్రమేణా, ఈ పథకం సాధారణంగా ఇస్లాంను మరియు ప్రత్యేకంగా అహ్మదీయ విశ్వాసాలను సమర్థిస్తూ విస్తారమైన సాహిత్యాన్ని సృష్టించింది. ఈ నిధులను భారత ఉపఖండం వెలుపల అహ్మదీయ మిషనరీలకు శిక్షణ ఇవ్వడానికి, వారిని పంపడానికి మరియు వారి పోషణ కోసం కూడా ఖర్చు చేశారు. దీనిలో భాగంగా, అహ్మదీయ బోధనలను ప్రచారం చేయడానికి ఉత్తమ మార్గాన్ని కనుగొనడానికి పంజాబ్‌లో సర్వే చేయడానికి హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 5 మందిని నియమించారు. సమాజ సభ్యులకు మిషనరీలుగా మారడానికి శిక్షణ ఇచ్చే ఒక వ్యవస్థీకృత పద్ధతి మొదటిసారిగా స్థాపించబడింది. అహరారీ వ్యతిరేకతను ఉద్దేశించి హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ఇలా అన్నారు:

ఇస్లాం ప్రచారాన్ని విస్తరించడానికి, యువత ముందుకు వచ్చి మత సేవ కోసం తమ జీవితాలను అంకితం చేయాలని నేను కోరాను. ఇప్పటికే వందలాది మంది యువకులు నా పిలుపుకు స్పందించారు. ఈ గ్రాడ్యుయేట్లకు నెలకు కేవలం 15 రూపాయలు మాత్రమే భత్యంగా ఇస్తున్నారు. ఇది వారి ప్రాథమిక అవసరాలను కూడా కష్టంగా తీర్చే ఒక చిన్న భత్యం. అయినప్పటికీ, ఆ స్వల్ప మొత్తంతో జీవిస్తూ వారు ఇతర దేశాలకు ప్రయాణించి ఇస్లాం సందేశాన్ని ప్రచారం చేస్తున్నారు. సమాజ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని నేను ఆహ్వానించాను, అదే సమయంలో గొప్ప త్యాగాలకు ఇంకా సమయం రాలేదని కూడా చెప్పాను. నేను కేవలం 27,000 రూపాయల కోసం విజ్ఞప్తి చేశాను, అయితే జమాఅత్ 1,08,000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసింది, అందులో 82,000 రూపాయలకు పైగా ఇప్పటికే అందాయి. (జుమా ప్రసంగం 27 సెప్టెంబర్ 1935)

మత ప్రచారం నిర్వహించడంతో పాటు, ఈ పథకం ఒక అంతర్గత బాధ్యతను కూడా కలిగి ఉంది మరియు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో అహ్మదీల బోధన మరియు నైతిక పెంపకం కోసం తమ జీవితాలను అంకితం చేయాలని జమాఅత్ సభ్యులను కోరింది. తరువాత, ఈ పథకానికి శాశ్వత కార్యాలయాలు స్థాపించబడ్డాయి. అహ్మదీయ ముస్లిం సమాజం యొక్క తర్వాతి ఖలీఫాల నాయకత్వంలో ఈ పథకం అంతర్జాతీయ స్థాయికి విస్తరించింది.

**సహాయక సంస్థలు:-**

జమాఅత్ యొక్క సభ్యుల సంఖ్య మరియు కార్యకలాపాలు విస్తరించడంతో, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు వయస్సు మరియు లింగం ఆధారంగా ప్రత్యేక సహాయక సంస్థలను స్థాపించారు. పదిహేను సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళల కోసం లజ్నా ఇమావుల్లా 1922లో మరియు ఏడు నుండి పదిహేను సంవత్సరాల వయస్సు గల బాలికల కోసం నాసిరతుల్ అహ్మదీయ 1938లో స్థాపించబడ్డాయి. పురుషులను మూడు సమూహాలుగా విభజించారు: పదిహేను నుండి నలభై సంవత్సరాల వయస్సు గల యువకుల కోసం ఖుద్దాముల్ అహ్మదీయ; ఏడు నుండి పదిహేను సంవత్సరాల వయస్సు గల బాలుర కోసం అత్ఫాలుల్ అహ్మదీయ, ఈ రెండూ 1938లో స్థాపించబడ్డాయి; మరియు నలభై సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషుల కోసం అన్సారుల్లా, ఇది 1940లో స్థాపించబడింది. ఇలా చేయడంలో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి యొక్క ప్రధాన లక్ష్యం, జమాఅత్ సభ్యుల ధార్మిక మరియు నైతిక శిక్షణ పరంగా మరియు ఇస్లాం ప్రచారం పరంగా అత్యున్నత స్థాయి కార్యాచరణను కొనసాగించడం. అంతేకాకుండా, సభ్యులు తమ సంబంధిత వర్గాలలో మరియు వయస్సు సమూహాలలో మరింత స్వేచ్ఛగా మరియు సౌకర్యవంతంగా పనిచేయగలరనే ఉద్దేశ్యంతో ఈ ఉపశాఖలను నిర్వహించడం జరిగింది.

**హిజ్రీ-శంసి క్యాలెండర్:-**

గ్రిగోరియన్ క్యాలెండర్ సౌర కదలికలపై ఆధారపడి ఉంటుంది మరియు హజ్రత్ ఏసు క్రీస్తు (అ) జననంతో ప్రారంభమవుతుంది, అయితే హిజ్రీ (ఇస్లామిక్) క్యాలెండర్ చంద్ర కదలికలపై ఆధారపడి ఉంటుంది మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళడంతో ఇది 622 నుండి ప్రారంభమవుతుంది.

1940లో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఆదేశాలు మరియు పర్యవేక్షణలో, చాలా పరిశోధనలు మరియు లెక్కల తర్వాత, ఒక కొత్త క్యాలెండర్ రూపొందించబడింది, అదే హిజ్రీ-శంసి (సౌర-హిజ్రా) క్యాలెండర్. ఈ క్యాలెండర్ సౌర గణనలపై ఆధారపడి ఉన్నప్పటికీ, ఇది ఏసు క్రీస్తు (అ) జననానికి బదులుగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంల వలసతో ప్రారంభమవుతుంది. ఈ పద్ధతి ప్రకారం, 2026 వ సంవత్సరం 1405 హిజ్రీ-షంసీ సంవత్సరానికి సమానం, అంటే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళి 1,405 సంవత్సరాలు గడిచాయి. ఈ క్యాలెండర్‌లోని ప్రతి నెలకు సంబంధించిన సంఖ్య మరియు కాలపరిమితి క్రైస్తవ క్యాలెండర్ మాదిరిగానే ఉంటుంది (చంద్రమాసం సౌరమాసం కంటే కొన్ని రోజులు తక్కువగా ఉంటుంది). సౌర-హిజ్రీ క్యాలెండర్‌లోని ప్రతి నెలా ఇస్లాం ప్రారంభ చరిత్రలోని ఒక ముఖ్యమైన సంఘటనపై ఆధారపడి ఉంటుంది:

సులహ్ (శాంతి): జనవరి
తబ్లీగ్ (బోధన): ఫిబ్రవరి
అమాన్ (రక్షణ): మార్చి
షహాదత్ (అమరవీరత్వం): ఏప్రిల్
హిజ్రత్ (వలస): మే
ఇహ్‌సాన్ (పరోపకారం): జూన్
వఫా (విశ్వసనీయత): జూలై
జహూర్ (ఆవిర్భావం): ఆగస్టు
ఇఖా (సోదరభావం): సెప్టెంబర్
తబూక్ (తబూక్ దండయాత్ర): అక్టోబర్
నబువ్వత్ (ప్రవక్తత్వం): నవంబర్
ఫత్ (విజయం): డిసెంబర్

**ముస్లేహ్ మౌవూద్ గా ప్రకటన:-**

1944లో భారతదేశ వ్యాప్తంగా జరిగిన అనేక బహిరంగ సభలలో, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారంగా చెప్పబడిన 'వాగ్దాత కుమారుడు' తానేనని ప్రకటించారు. భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో జరిగిన అనేక సమావేశాలలో, ఈ ప్రకటన దైవ సందేశాలు మరియు కలల ఆధారంగా ఉందని వారు రజి వివరించారు.

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఖురాన్‌ను వివిధ భాషలలోకి అనువదించి ప్రచురించడాన్ని కూడా పర్యవేక్షించారు. వారి పది సంపుటాల "తఫ్సీర్-ఎ-కబీర్" ఖురాన్‌పై ఒక సంపూర్ణ వ్యాఖ్యానం. మతపరమైన మరియు లౌకిక విషయాలపై వారి పాండిత్యం సాహిత్య వర్గాలలో సుప్రసిద్ధం. వారు విద్యా సంస్థలలో వివిధ అంశాలపై ప్రసిద్ధ ఉపన్యాసాలు చేశారు. వాటికి ఆనాటి మేధావులు మరియు నాయకులు హాజరయ్యారు. (19వ పేజీలో)

# హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి భవిష్యవాణి నేపథ్యం.

(సలీఖ్ అహ్మద్ నాయక్, మురబ్బి సిల్‌సిలా ఖాదియాన్.)

అల్లాహ్ తాలా ఈ విపత్కర కాలంలో ఇస్లాం మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య నిదర్శనం కోసం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి అనేక అద్భుతమైన సంకేతాలను అనుగ్రహించాడు. ఆయా సంకేతాలలో అత్యంత వైభవంతమైనది, అసాధారణమైనది ముస్లేహ్ మౌవూద్ రజి భవిష్యవాణి ఒకటి. ఇస్లాం సిద్ధాంతపరంగా, విశ్వాస పరంగా తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మరియు ముస్లిం సమాజం బలహీనమైన స్థితిలో, చెల్లాచెదురైన సమయంలో ఈ భవిష్యవాణిని ప్రకటించడం జరిగింది. ఈ భవిష్యవాణికి గల కారణాలు, దీని అసాధారణమైన ప్రాధాన్యత, వైభవము, ముస్లేహ్ మౌవూద్ అంటే ఎవరు? అనే అంశాలన్నింటిని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో ఎంతో వివరణాత్మకముగా పేర్కొన్నారు.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలం గారి అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న రచనా గ్రంథము " బరాహీనే అహ్మదియ్య" ప్రజల ముందుకు రావడంతో ఒకవైపు ముస్లిం సమాజంలో సంతృప్తి, సంతోషాలు అంబరాన్ని అంటుకున్నాయి. ఎందుకనగా ఈ గ్రంథము ఇస్లాం యొక్క సత్యతకు బలమైన నిదర్శంగా నిలిచింది. మరొవైపు ఇస్లాం వ్యతిరేకుల గొంతులలో కొరకరాని కొయ్యగా మారింది. ఫలితముగా వారిలో ఆందోళనలు మొదలైనాయి. కావున ఈ చారిత్రాత్మక మైన గ్రంథములో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచాన్ని ఉద్దేశిస్తూ ఒక గొప్ప సంతకేతాన్ని గూర్చిన శుభవార్తను ప్రకటిస్తూ ఇలా తెలిపారు:

" మొత్తానికి సర్వశక్తివంతుడైన అల్లాహ్ ఈ భవదీయ దాసుడిని ఈ కాలంలో జన్మింపజేసి, వందలాది ఆకాశ సంకేతాలను, రహస్యమయ అంశాలను, వాస్తవాలను, సత్యములను అనుగ్రహిస్తూ, వందలాది ఖచ్చితత్వంతో కూడిన విజ్ఞాన పూరిత ఆధారాల అవగాహనను అందిస్తూ, ఖుర్ఆన్ సత్య బోధనలను అన్ని జాతుల వరకు, అన్ని దేశాలకు విస్తరింపజేయాలని, ఆచరింపజేయాలని, ఆపై తన సత్యతను వారిపై నిరూపించాలని...... అదే విధముగా ప్రతి వ్యతిరేకుడు ఓటమిపాలై, సమాధాన రహితుడై తనకు తాను ఒక సాక్షిగా నిలవాడని ఆకాంక్షిస్తున్నాడు. "

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజి 596–597, అనుబంధపు, అనుబంధం)

ఈ శుభవార్త ప్రకటనను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం భారతదేశం వరకే పరిమితం చేయకుండా తమ లేఖల ద్వారా ఇతర దేశాలకు కూడ చేరవేశారు. హుజూర్ (అ) తమ శక్తిసామర్థ్యం మేరకు, సాధ్యమైనంత వరకు ఇస్లాం వ్యతిరేకులపై సత్యనిదర్శన జయమును సాధించారు.

కావున ఎప్పుడైతే ఇస్లాం యొక్క వాస్తవికత మరియు సత్యత్వపు సజీవ తేజో సంకేతాల గురించి ప్రపంచ నలుమూలలో చర్చించుకొనుచున్నప్పుడు, ప్రతి వ్యతిరేకికి ఈ సంకేతాలను తిలకించమని సాధారముగా ఆహ్వానించునప్పుడు, ఆ మధ్య కాలంలోనే అనగా 1885లో ఖాదియాన్‌కు చెందిన కొంత మంది ధార్మిక పెద్దలు మరియు చిన్న వ్యాపార వేత్తల నుండి ఒక లేఖ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకున్నది. అందులో ఈ విన్నపం గలదు.

"సత్యాన్వేషకులు ఒక సంవత్సరం పాటు మా వద్దకు వచ్చి ఖాదియాన్‌లో బస చేసినట్లయితే మానవశక్తికి అతీతమైన ఇస్లాం సత్య నిదర్శన సంకేతాలను అల్లాహ్ తాలా తన వైపు నుండి తప్పకుండా చూపుతాడు అనే అంశంతో కూడిన లేఖలను మీరు లండన్ మరియు అమరికాలకు రిజిష్టర్ ద్వార పంపుచున్నారు కదా!, మేము నిజానికి మీ పొరుగువారము, ఒకే నగర వాసులం కావున లండన్ , అమెరకా వారి కంటే ఎక్కువ అర్హులము.(అనగా మాకు చూపించము)........... కాని మేము భూమ్యాకాశములను తలక్రిందులు చేయునట్టి, సృష్టి ధర్మము నియమాళను తెంచునట్టి సంకేతాలను కోరుకోవడం లేదు. కేవలం మానవ శక్తికి అతీతమైన సంకేతాలను, అవి కూడ సత్యవంతుడైన, పవిత్రుడైన పరమేశ్వరుడి నుండి నీ సత్పుర్షత్వం, ధార్మికాభిమానం వలన దయతో నీ దుఆలను ఆమోదించడం వలన వెలువడునట్టి వాటిని మాత్రమే కోరుకుంటున్నాము. మరియు నీ దుఆలు ఆమోదించిన తరువాత సంకేతం వెలువడుటకు ముందే నీకు తెలియజేయాలి, లేదా తన గోప్యమైన కొన్ని విషయాలను నీకు తెలియజేయాలి. ఆ రహస్యమయమైన విషయాలను గూర్చి భవిష్యవాణి రూపంలో నీకు అందజేయాలి. లేదా అనాధిగా తన ప్రియదాసులకు, సన్నిహితులకు, భక్తులకు, దైవజనులకు సహాయ సహకారాలు అందిస్తూ వెన్నుదన్నుగా నిలిచినట్లుగా అద్భుత మార్గాల ద్వారా నీకు కూడ సహాయం అందించాలి........అదే విధముగా సంకేతాలను చూపించుటకు నిర్ణయించబడిన సంవత్సరం 1885 సెప్టెంబర్ నుండి ప్రారంభమై, 1886వ సంవత్సరపు చివరి వరకు నిర్ధారించవలెను. " (మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పేజి 92–94)

ఆ లేఖ చివరిలో 10 మంది హైందవ పండితుల సంతకాలు ఉన్నాయి. ఆ లేఖ అందిన తరువాత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధానంగా ఇలా వ్రాసారు:

"...... దైవ అద్భుతాన్ని విక్షించాలని ఆకాంక్షిస్తూ లేఖను పంపిన మిత్రులారా!. సగౌరవంగా తెలియునదేమనగా, ఆకాశ సంకేతాలను చూడాలని విన్నవిస్తూ మీరు వ్రాసిన లేఖ నాకు అందినది. ఈ లేఖ నిజానికి సత్యము, వాస్తవముతో కూడి ఉన్నది. 10 మంది మేధావుల ఒక బృంధం ఆ లేఖను వ్రాసింది. అందువలన నేను కృతజ్ఞత భావంతో మీ ఆకాంక్షను స్వీకరిస్తున్నాను. మీరు వ్రాసిన లేఖలో మీరు తెల్పిన నిబంధనలకు మీరు కట్టుబడి ఉన్నచో తప్పకుండా సర్వశక్తి వంతుడైన, వైభవంతుడైన అల్లాహ్ సహాయ సహకారాలతో తప్పకుండా ఒక సంవత్సర కాలంలో మానవ శక్తులకు అతీతమైన ఒక అద్భుత ఆకాశ సంకేతాన్ని చూపించడం జరుగుతుంది. ఈ భవదీయుడు న్యాయబద్ధమైన ఆకాంక్షను కల్గిన మీ లేఖను చదివి ఎంతో సంతోషిస్తున్నాడు. ..."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 1, పేజి 95)

హజ్రత్ అఖ్దస్ (అ) గారి ఈ ప్రకటన ద్వార స్పష్టముగా తెలియునదేమనగా, హుజూర్ (అ) హైందువుల లేఖ చూసి హర్షం వ్యక్తం చేశారు. ఎందుకనగా వారు ఇస్లాం సత్యనిదర్శనం కోసం ఒక సంకేతాన్ని చూపమని తమ కోరికను వ్యక్తపరిచారు. కావున హుజూర్ (అ) వారి కోరికను ఏకేశ్వరుడైన అల్లాహ్ సన్నిధిలో పూర్తి శ్రద్ధ, సంపూర్ణ విశ్వాసంతో విన్నవించారు. నిజానికి అల్లాహ్‌పై ఉన్నటు వంటి నమ్మకంతోనే, అతని సహకారంతో సమాచారంను పొందిన తరువాత హుజూర్ (అ) ఇస్లాం సత్యమును గూర్చి ప్రకటన చేశారు.

హుజూర్ (అ) ఎంతో ఆవేదనతో, ఎంతో వినయంతో, ఎంతో బాధతో అట్టి సంకేతం కోసం దుఆలు చేశారు. అంతేగాకుండా దుఆలలో ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా, ఇంకా ఏకాగ్రత, శ్రద్ధ కేంద్రీకృతమవడం కోసం హుజూర్ (అ) ఏకాంతంగా ఉండడాన్ని ఎంచుకున్నారు. ఈ లక్ష్యము కొరకే హుజూర్ (అ) తమ కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను వదిలి హోషియార్‌పూర్‌కు వెళ్ళారు.అక్కడ ఏకాంతంలో, స్వచ్ఛతతో, దైవంతో ముడిపడి ఉండుటకు అల్లాహ్ తాలా సన్నిధిలో హుజూర్ (అ) సజ్దాలు చేస్తూ ఉండిపోయారు.

మొత్తానికి కరుణాప్రపూర్ణుడు, దయాసాగరుడైన అల్లాహ్ హుజూర్ (అ) గారి తల్లడింపును, చింతనను, ఇస్లాం సత్యనిదర్శనము కొరకు కల్గియున్న ఆవేధనను ఆమోదిస్తూ హుజూర్ (అ)ను శాంతింపజేస్తూ దుఆలన్నింటిని ఆమోదించారు. ఆపై ఒక వైభవంతమైన సంకేతాన్ని గూర్చి శుభవార్తను అందించాడు. అట్టి శుభవార్తను గూర్చి ప్రకటిస్తూ హుజూర్ అలైహిస్సలాం తమ 20 ఫిబ్రవరి 1886 నాటి ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.:

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُهٗ وَعَزَّ اِسْمُهٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపము లన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా!, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్ధుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును.

కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖపర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల

ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. ముద్దుల కుమారుడు, గౌరవించబడు కుమారుడు.

مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ۔ مَظْهَرُ الْحَقِّ وَالْعُلَاءِ كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ

అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అంధ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. وَكَانَ اَمْرًا مَّقْضِيًّا.

(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100)

ఈ ప్రకటనలో హుజూర్ అలైహిస్సలాం తన సంతానం మరియు వంశం కొనసాగుటను, వ్యాపించుటను గూర్చి అల్లాహ్ తాలా వాగ్దానాలను అనుసరించి ఇలా ప్రస్తావించారు:

మరల వైభవోపేతుడైన అల్లాహ్ నాకు ఈ శుభవార్తను అందించాడు. నీ ఇళ్ళు శుభములతో నిండియుండును. నేను నా అనగ్రహాలు నీపై సంపూర్ణం చేశాను. నీ తరువాత పొందునట్టి కొంత మంది పవిత్ర మహిళల నుండి నీకు చాలా సంతానం కల్గును. నేను నీ సంతానాన్ని అధికముగా వృద్ధి చేయుదును. శుభప్రదముగా చేయుదును. కాని వారిలో కొందరు బాల్యంలోనే మృతి చెందెదరు. నీ సంతానం అనేక దేశాలలో వ్యాపిస్తుంది. నీ చిన్నాన్న, పెదనాన్న పిల్లల వంశ వృక్ష కొమ్మలు కత్తిరించబడును. త్వరలోనే వారు వారసులను కోల్పోయి అంతమైపోతారు. ఒకవేళ వారు ప్రాయశ్చిత్తం చేసుకోక పోయినచో వారిపై ఆపదలు వచ్చిపడుతాయి. చివరికి వారు ఆనవాళ్ళు లేకుండా పోతారు. వారి ఇళ్ళు వితంతువులతో నిండిపోతాయి. వారి ఇంటి గోడలపై దైవాగ్రహం కురుస్తుంది. ఒకవేళ వారు పాశ్చాత్తాపం చెందినచో, అల్లాహ్‌తో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నచో అల్లాహ్ నీ శుభములను చుట్టు ప్రక్కల వారికి కూడ పంచును. వెలవెల వెలిసిపోతున్న ఇళ్ళు కూడ నీ వలన జనాసంద్రాలుగా మారుతాయి. భయబ్రాంతులతో నిండిన ఇళ్ళు కూడ శుభములతో నిండిపోతాయి. నీ సంతానం అంతం కాదు. ప్రళయ దినం వరకు కొనసాగుతూనే ఉంటుంది. ప్రళయ దినము వరకు అల్లాహ్ నీ నామమును సగౌరవంగా సుస్థిరపర్చును. నీ వాగ్దానాలన్నింటిని ప్రపంచ అంచుల వరకు వ్యాపింపజేయును. నేను నిన్ను తీసుకుంటాను. నా వైపు ఆహ్వానిస్తాను. కాని నీ నామము ఈ భూమండలంపై ఎన్నడు కనుమరుగు కాదు. నీ అపఖ్యాతి కొరకు ఎదురు చూసేవారు, నీ అపజయమును చూడాలనుకున్నవారు, నీ అంతమును ఆలోచించువారు స్వయముగా అపజయముతో , నిస్సహాయ స్థితిలో మరణించెదరు. కాని అల్లాహ్ నీకు సంపూర్ణ విజయాన్ని ప్రసాదించును. నీ కోరికలన్నింటిని నెరవేర్చును. నేను నీ స్వచ్ఛప్రియులను , నిండుమనస్సుకల్గిన అభిమానుల బృంధాన్ని అధికము చేయుదును. వారి సంతానంలో, వారి సంపదలో శుభములను కల్పిస్తాను. వారిని అనేకులను చేయుదును. తద్వారా వారు ముసల్మానులకు చెందిన ఇతర వర్గీయులపై ప్రళయ దినము వరకు ఆధిక్యతను సాధించెదరు. వ్యతిరేకుల, శత్రువు వర్గాలను అల్లాహ్ వదిలిపెట్టడు. వారిని మరిచిపోడు. ఉన్నతమైన స్వచ్ఛత కల్గినవారు తమ తమ ప్రతిఫలములను పొందెదరు. నీవు నా దృష్టిలో ఇస్రాయీలి సంతతికి చెందిన ప్రవక్తల వంటివాడవు. (అనగా చాయపరంగా వారిని పోలివుంటావు.) నా దైవత్వం వలే నీవు కూడ. నీవు నాతో నేను నీతో ఉన్నాము. చక్రవర్తులు, సంపన్నుల మనస్సులో నీ అభిమానం నింపే ఆ సమయం ఆసన్నమైనది, నిజానికి సమీపంలో ఉన్నది. అలా వారు నీ దుస్తువుల నుండి శుభములను అన్వేషించెదరు. ఓ తిరస్కారులారా! ఓ సత్య వ్యతిరేకులారా! ఒకవేళ మీరు నా దాసుని విషయంలో అనుమానంను కల్గియున్నచో, మేము మా దాసునిపై కురిపించిన అనుగ్రహాలు మరియు ఉపకారాలను మీరు సంకోచించుచున్నచో, ఒకవేళ సత్యవంతులైనచో మీరు కూడ ఇలా కరుణా ప్రపూర్ణమైన సంకేతమును తీసుకరండి. ఒకవేళ మీరు ప్రవేశపెట్టలేనిచో గుర్తుంచుకోండి! మీరు ఎన్నడు ప్రవేశపెట్టలేరు. కావున అవిధేయుల, అసత్యుల, హద్దులు మీరిన వారికోసం సిద్ధం చేయబడిన అగ్నికి భయపడండి."

ఈ ప్రకటన ప్రచురించిన మరుసటి మాసంలోనే హుజూర్ అలైహిస్సలాం 22 మార్చి 1886న మరొక ప్రకటనను ప్రచురించారు. అందులో ఈ భవిష్యవాణిని గూర్చి అల్లాహ్ తాలా చేసిన మరొక వాగ్దానాన్ని అందులో పేర్కొన్నారు. అదేమనగా,

"…….పైన పేర్కొనబడిన లక్షణాల గల కుమారుడు అల్లాహ్ వాగ్దానం మేరకు 9 సంవత్సరాల కాలంలో తప్పకుండా జన్మించును. త్వరగానైన, ఆలస్యముగానైన మొత్తానికి ఈ నిర్ణయిత సమయంలో జన్మించును. "

**(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 1, పేజి 113)**

మొత్తానికి అల్లాహ్ తాలా వాగ్దానం మేరకు ఆ వాగ్దాత కుమారుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని అల్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు భవిష్యవాణి ప్రకటన ప్రచురించిన నాటి నుండి 3 సంవత్సరాల తరువాత 12 జనవరి 1889న సోమవారం రోజున జన్మించారు. కావున అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రతి సంవత్సరం 20 ఫిబ్రవరి తేదిని భవిష్యవాణి ప్రకటన దినోత్సవంగా జరుపుకుంటుంది.

వస్సలాం, జజాకుముల్లాహ్.

**(17వ పేజి తరువాత)**

**పాకిస్తాన్‌కు వలస:-**

1947లో పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తరువాత. వారు రజి ఖాదియాన్ నుండి పాకిస్తాన్‌కు వలస వెళ్ళారు. అదే విధముగా జమాఅత్ సభ్యులను కూడ జాగ్రత్తగా తీసుకవెళ్ళారు. అహ్మదీయులకు పవిత్రమైన ప్రదేశాలను కాపాడటానికి, తన ఇద్దరు కుమారులతో సహా, దర్వేష్‌లు అని పిలువబడే 313 మంది పురుషులను ఖాదియాన్‌లో ఉంచారు. ప్రారంభంలో జమాఅత్ లాహోర్‌లో స్థిరపడింది. ఆ తరువాత జమాఅత్ 1948లో ఒక బీడు భూమిని గుర్తించి, దానిని కొనుగోలు చేసి తమ నాయకత్వం మరియు పర్యవేక్షణలో రబ్వా పట్టణాన్ని ప్రారంభించారు. రబ్వా త్వరగా జమాఅత్ యొక్క కొత్త ప్రధాన కార్యాలయంగా అభివృద్ధి చెందింది.

**1953 లాహోర్ అల్లర్లు:-**

1953లో అహ్మదీయులకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి, వాటిలో వీధి నిరసనలు, రాజకీయ ర్యాలీలు నిర్వహించబడ్డాయి మరియు రెచ్చగొట్టే కథనాలు ప్రచురించబడ్డాయి. ఈ ఆందోళనల ఫలితంగా 2,000 మంది అహ్మదీయులు మరణించారు. పర్యవసానంగా, మార్షల్ లా విధించబడింది మరియు గవర్నర్ జనరల్ ఫెడరల్ క్యాబినెట్‌ను రద్దు చేశారు.

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా ప్రకటించారు:

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీయ జమాత్‌ను స్థాపించాడు. ఒకవేళ ఈ ప్రజలు గెలిస్తే, మేము తప్పు మార్గంలో ఉన్నామని మేము అంగీకరిస్తాము, కానీ మేము సరైన మార్గంలో ఉన్నచో, వారు నిశ్చయంగా విఫలమవుతారు."

(అల్-ఫజల్, 15 ఫిబ్రవరి 1953).

**హత్యాయత్నం:-**

10 మార్చి 1954న, ఒక వ్యక్తి అసర్ నమాజు సమయంలో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి వెనుక మొదటి వరుసలో నిలబడగలిగాడు. నమాజు ముగిసిన వెంటనే, ఆ వ్యక్తి దూకి, తల దగ్గర మెడలో కత్తితో రెండుసార్లు పొడిచి వారి రజిపై దాడి చేశాడు. వారికి తీవ్ర గాయాల య్యాయి కానీ ప్రాణాలతో బయటపడ్డారు. పాక్షికంగా కోలుకున్న తర్వాత, నిరంతర అసౌకర్యం మరియు ఇబ్బంది కారణంగా తదుపరి వైద్య మరియు శస్త్రచికిత్సల కోసం వారు రజి యూరప్‌కు వెళ్ళారు. లెబనాన్‌లో కొద్దికాలం ఉన్న తరువాత వారు రజి ఏథెన్స్ మరియు రోమ్ మీదుగా స్విట్జర్లాండ్‌కు ప్రయాణించారు. వారు రజి తన ప్రయాణాన్ని కొనసాగించి, జ్యూరిచ్, నెదర్లాండ్స్, హాంబర్గ్ మరియు లండన్‌లో కొంత వైద్య చికిత్స పొందారు. చివరికి వైద్యులు, కత్తి కొన విరిగి గళ సిరలో ఇరుక్కుపోయినందున, దానిని తొలగించడానికి ఎటువంటి ప్రయత్నం చేయకూడదని నిర్ధారించారు.

తన ప్రయాణాలలో, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు యూరప్‌లోని అహ్మదీయ ముస్లిం జమాఅత్ యొక్క వివిధ మిషన్లను కూడా తనిఖీ చేసి, వెనిస్ మరియు ఆస్ట్రియాను సందర్శించారు. లండన్‌లో, వారు రజి యూరప్‌లో ఉన్న మిషనరీలందరితో ఒక సమావేశం నిర్వహించి, ఇతర వివిధ యూరోపియన్ దేశాలను సందర్శించారు.

**మరణం:-**

సంవత్సరాలు గడిచేకొద్దీ, హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఆరోగ్యం నెమ్మదిగా, నెమ్మదిగా క్షీణిస్తూ వచ్చింది. చివరికి వారు రజి నవంబర్ 8, 1965న తెల్లవారుజామున 2:20 గంటలకు పాకిస్తాన్‌లోని రబ్వాలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. హజ్రత్ మీర్జా నాసిర్ అహ్మద్ గారు ఖలీఫతుల్ మసీహుస్సాలిస్‌గా ఎన్నికైన తర్వాత, వారి రజి జనాజ నమాజ్ చదివించారు. ఈ కార్యక్రమం నవంబర్ 9, 1965న జరిగింది. మరియు 50,000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజిను రబ్వాలోని బహిష్తి మక్బరాలో తన తల్లి హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ (విశ్వాసుల తల్లి) నుస్రత్ జహాన్ బేగం గారి సమాధి పక్కన సమాధి చేశారు.

**వివాహాలు మరియు పిల్లలు:-**

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ నుస్రత్ జహాన్ బేగం (రజి) లకు జన్మించిన పెద్ద కుమారుడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ఏడుసార్లు వివాహం చేసుకున్నారు. ఈ వివాహాల ద్వారా వారికి మొత్తం ఇరవై ఎనిమిది మంది పిల్లలు కలిగారు, వారిలో ఐదుగురు బాల్యంలోనే మరణించారు. 1914లో హజ్రత్ మౌల్వీ హకీం నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి కుమార్తె అమ్తుల్ హై సాహెబా గారితో జరిగింది. ఇలా వారు రజి మొదటి ఖలీఫా గారికి అల్లుడు కూడా అయ్యారు. సమాప్తం

# హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి బాల్యపు సంఘటనలు.

**(హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి స్వీయ మాటలలో)**

ప్రతి సంవత్సరం మనం ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సహంగా గుర్తుంచుకుంటాము మరియు ఈ రోజు సమావేశాలను నిర్వహించుకుంటాము. ఈ క్రమంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు స్వయముగా తమ జీవితంను గూర్చిన కొన్ని అంశాలను ఇక్కడ పొందుపర్చుతున్నాము.

హజ్రత్ ముస్లేహ్మౌవూద్ రజి ఇలా తెలిపారు: బాల్యంలో నా ఆరోగ్యం చాలా దయనీయ స్థితిలో ఉండేది. ముందుగా పొడి దగ్గు ప్రారంభమైనది. ఆ తరువాత నా ఆరోగ్యం ఎంతగా క్షీణించినదనగా 11 నుండి 12 సంవత్సరాల మధ్యలో చావు బ్రతుకుతో పోరాడుచున్న స్థితిలో ఉన్నాను. సాధారణముగా నేను చాలా కాలం జీవించను అని భావించసాగారు. ఆ మధ్య కాలంలోనే నా కంటి చూపుకూడ మందగించినది. ఎంతగా అనగా చివరికి నా కన్నులలో ఒక కంటి చూపు పోయింది. అనగా ఆ కంటి ద్వారా ఏమి కనిపించేది కాదు. ఆ కన్ను ద్వారా చాలా కొద్దిగా మాత్రమే కనిపించేది. హుజూర్ రజి ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు ఆ నాటి స్థితిని కూడ ఈ విధముగా తెలిపారు. నేడు కూడ ఆ ఒక్క కన్ను తక్కువ చూపును కల్గియున్నది. ఆ తరువాత నేను ఇంకొంచం పెద్దవాడిని అయ్యాక వరుసగా ఆరు నుండి ఏడు నెలల వరకు జ్వరం కొనసాగింది. దానిని క్షయ వ్యాధిగా భావించారు. అనగా టి.బి వ్యాధి. మరల ఇలా తెలిపారు: ఈ కారణాల వలన నేను సరిగా చదువుకోలేదు. పాఠశాలకు కూడ వెళ్ళలేని పరిస్థితి. లాహోర్‌కు చెందిన మాస్టర్ పఖీరుల్లాహ్ గారు ఆ సమయంలో వారు లాహోర్‌లోనే ప్రసంగిస్తున్నారు. మాస్టర్ గారికి ముస్లిం టౌన్‌లో ఒక భవనం ఉన్నది. ఇలా తెలిపారు. వారు మా పాఠశాలలో లెక్కలు బోధించేవారు. వారు ఒకసారి నా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నేను సరిగా చదవడం లేదని, పదే పదే పాఠశాలకు రావడం మానివేస్తున్నాను అని ఫిర్యాదు చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నన్ను కోపగించుకుంటారని నేను చాలా భయపడ్డాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా సమాధానం ఇచ్చారు. చూడండి! మాస్టర్ గారు. అతడి ఆరోగ్యం సరిగా లేదు. కొన్ని విషయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో అతడు అప్పుడప్పుడు పాఠశాలకు వస్తున్నాడని మేము సంతోషపడుచున్నాము. కావున అతనిపై ఎక్కువ ఒత్తిడి చేయకండి. మరల ఇలా తెలిపారు: నాకు ఇంకా గుర్తుకున్న విషయమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఆ మాస్టర్ తో ఇలా అన్నారు. మేము అతనికి లెక్కలు నేర్పించి ఏమి చేయాలి, మేము అతని కోసం ఏదైన దుకాణంను తెరువాలా?.

మరల ఇలా తెలిపారు. నా ఆరోగ్యం ఇంతగా క్షిణించినది. ప్రాపంచిక పరమైన విద్యను అభ్యసించుటకు నేను ఏ మాత్రం అర్హుడిని కాను. నా చూపు కూడ మందగించినది. నేను ప్రైమరి, మిడిల్ మరియు ఎంట్రెన్స్ పరీక్షలన్ని ఫేలు అయ్యాను. ఏ పరీక్షలో కూడ పాస్ కాలేదు. కాని అల్లాహ్ తాలా నా గురించి నేను ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సాధిస్తానని తెల్పినాడు. కావున నేను ప్రాపంచిక విద్యను అభ్యసించకున్నను అల్లాహ్ తాలా నాకు ఎన్నో గొప్ప గొప్ప విజ్ఞానవంతమైన పుస్తకాలను నా పెన్ను ద్వారా వ్రాయించాడు. ప్రపంచీకులు వాటిని చదివి ఆశ్చర్యపోతున్నారు. ఇస్లామీయ సమస్యలకు ఇంతకు మించిన గొప్ప పరిష్కారములు మరేమియు లేవని అందరు స్వీకరించసాగారు. మరల వారు రజి ఇలా తెలిపారు: ప్రస్తుతం నేను తఫ్సీరే కబీర్ పేరున ఖుర్ఆన్ విశ్లేషణలకు చెందిన ఒక భాగాన్ని రచించాను. ఆ భాగాన్ని చదివి నేటి వరకు ఇంత గొప్ప విశ్లేషణను ఎవరు విశ్లేషించలేదని పెద్ద పెద్ద వ్యతిరేకులు కూడ అంగీకరించారు. నేను పదే పదే లాహోర్‌కు కూడ వస్తుంటాను. కాలేజిలకు చెందిన ప్రొఫేసర్లు, విద్యార్థులు, డాక్టర్లు, ప్రముఖ ప్లీడర్లు, వకీల్‌లు కూడ నన్ను కలుస్తుంటారని ఇక్కడి వారికి కూడ తెలుసు. అదే విధముగా నేటి వరకు ఏ ప్రముఖ ధార్మిక విధ్యావంతుడైన వచ్చి ఇస్లాం మరియు ఖుర్ఆన్‌లను గూర్చి నా ముందు ఆరోపణలు చేసినచో వారికి ఇస్లాం మరియు ఖుర్ఆన్ బోధనల ఆధారముగా సమాధానం ఇచ్చి వారిని సంతృప్తి పర్చని రోజు లేదు. చివరికి వారు కూడ వాస్తవానికి మేము ఇస్లాంపైన ఆరోపణలు చేయలేక పోయామని అంగీకరించేవారు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం మాత్రమే. ఇదియే నాకు తోడుగా ఉన్నది. అలా కాకుండా నిజానికి చూసినచో నేను ప్రాపంచిక పరముగా ఎలాంటి విద్యను అభ్యసించలేదు. కాని అల్లాహ్ తాలాయే నాకు తనకు తానుగా విద్యనేర్పించాడు అనే విషయాన్ని నేను నిరాకరించలేను. స్వయముగా తానే నాకు ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞాన సంపదను అనుగ్రహించాడు.

మరల వారు ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞానంల నుండి పొందు విషయంను అనగా అల్లాహ్ తాలా ఏ విధముగా వారికి విజ్ఞానంను నేర్పించాడు గూర్చి ఇలా తెలిపారు: నా బాల్యంలోనే నేను ఒక కలను చూశాను. అందులో ఒక గంట కనిపించినది. అందులో టన్ టన్ అనే శబ్ధం వినబడసాగింది. అలా ఆ శబ్ధం పెరిగి పెద్దది అవుతూ ఒక చిత్ర రూపంను ధరించిన ఫ్రేమ్ గా మారింది. ఆ ఫ్రేమ్‌లో ఒక రూపం ఏర్పడింది. కొంత సమయం తరువాత ఆ రూపం కదలాడ సాగింది. మరి కొంత సమయానికి అందులో నుండి ఒక వ్యక్తి క్రిందికి దూకి నా ముందుకు వచ్చాడు. ఆపై అతడు నేను దేవదూతను అని, తాను నాకు ఖుర్ఆన్ కరీంను నేర్పించుటకు వచ్చాడని తెలిపాడు. అందుకు నేను నేర్పించుము అని అన్నాను. అప్పుడు అతడు ఫాతియా అధ్యాయం యొక్క విశ్లేషణనే నేర్పించడం ప్రారంభించాడు. అతడు నేర్పుతూ ఉన్నాడు. అలా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ వరకు చేరుకున్నాడు. అప్పుడు ఇలా అన్నాడు. నేటి వరకు విశ్లేషకులందరు ఈ సూక్తి వరకు మాత్రమే విశ్లేషించారు. కాని నేను నీకు ఈ సూక్తి తదుపరి సూక్తుల విశ్లేషణను కూడ నేర్పిస్తాను అని అన్నాడు. అలా అతడు మొత్తం ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను నేర్పించాడు.

మరల ఇలా తెలిపారు:. నేను ఇంకా బాల్యంలోనే ఉన్నాను. స్కూల్‌లో చదువుకుంటున్నాను. మా స్కూల్‌కు చెందిన ఫుట్ బాల్ టీం అమృతసర్‌కు చెందిన కాల్సా కాలేజ్ టీంతో ఆడుటకు వెళ్ళింది. పోటి జరిగింది. మా టీం గెలిచింది. ఆ సమయంలో మన జమాఅత్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్న ముసల్మానులైనప్పటికి, ఒక విధముగా ముసల్మానులకు పరోక్షముగా గెలుపు లభించినందున అమృతసర్‌కు చెందిన ఒక సంపన్నుడు మా టీం సభ్యులు తేనీటి విందుకు ఆహ్వానించాడు. మేము అక్కడికి చేరుకున్న తరువాత ఉపన్యసించమని నన్ను నిలబెట్టారు. ఇందుకోసం నేను ఎలాంటి తయారి చేసుకోలేదు. కాని నన్ను నిలబెట్టిన తరువాత ఒక్కసారిగా నాకు ఆ దేవదూత ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ నేర్పిన విషయం గుర్తుకు వచ్చింది. కావున ముందుగా నేను అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్! నీ దేవదూత నాకు ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ నేర్పినట్లుగా నాకు కల వచ్చింది కావున అది నీవు నేర్పించినదా? లేక నా మనో వాంచల ఫలితమా? అని నేను ఈ సమయంలో పరీక్షించి తెలుసుకోవాలనుకుంటున్నాను అని దుఆ చేశాను.

ఒకవేళ ఆ కల నీవు చూపించినదే అయినచో నేటి వరకు ఈ ప్రపంచంలో ఎవరు ప్రస్తావించని విషయాన్ని ఈ రోజు నాకు నేర్పుము అని బలంగా కోరుకున్నాను. ఇలా దుఆ చేసిన వెంటనే అల్లాహ్ తాలా నా మనస్సులో ఒక అంశాన్ని ప్రేరేపించాడు. అప్పుడు నేను ఇలా ప్రసంగించాను. చూడండి! ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఘైరుల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాలీన్ అనే దుఆను నేర్పించాడు. అనగా ఓ ముసల్మానులారా! మీరు మీ 5 పర్యాయముల నమాజ్‌లలో ప్రతి రకాత్‌లో మమ్ములను మఘ్జూబ్ మరియు జ్జాల్లిన్‌లుగా కాకుండా చూడుము అని ఈ దుఆను పఠించండి. మఘ్జూబ్ అనే పదానికి అర్థం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌లలో స్వయముగా వివరించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. మఘ్జూబ్ అనగా యూదులు, జ్జాల్ అనగా క్రైస్తవులు. కావున ఘైరిల్ మఘ్జూబి అనగా ఓ దేవుడా! మమ్ములను యూదుల వలే కాకుండా చూడుము. వల జ్జాల్లీన్ అనగా మమ్ములను క్రైస్తవులుగా కాకుండా చూడుము. మనకు ఈ అంశంను గూర్చి వివరణ ఇంకా ఈ విషయం ద్వారా కూడ స్పష్టమవుతుంది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఈ సమాజంలో ఒక మసీహ్ అవతరించును. కావున ఎవరైతే వారిని తిరస్కరిస్తారో వారు ఖచ్చితముగా యూదుల స్వభావంను అలవర్చుకున్న వారగుదురు. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకానొక కాలంలో క్రైస్తవుల అల్లరులు హద్దులు మీరిపోవును. ప్రజలు రొట్టెల కోసం, ఉ

ద్యోగాల కోసం, సమాజంలో గౌరవాన్ని పొందడం కోసం క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తారు. లేదా తమ ఇస్లాం ధర్మ బోధనలను సరిగా అర్థం చేసుకోకుండా మోసపోయి కూడ క్రైస్తవాన్ని స్వీకరిస్తారు. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఈ ఫాతిహా అధ్యాయము మక్కా నగరంలో అవతరించినది. ఆ కాలంలో క్రైస్తవులు గాని, యూదులు గాని ఇస్లాం పట్ల అంతగా వ్యతిరేకత చూపేవారు కాదు. ఆ కాలంలో అందరి కంటే ఎక్కువగా మక్కాలో ఉన్నటు వంటి విగ్రహారాధకులు మాత్రమే ఇస్లాంను వ్యతిరేకించేవారు. అయినా కూడ ఓ అల్లాహ్ మేము విగ్రహారాధకులుగా మారకుండా చూడుము అనే దుఆను నేర్పించలేదు. కేవలం ఓ అల్లాహ్ ! మమ్ములను యూదులుగా, క్రైస్తవులుగా మారకుండా చూడుము అనే దుఆను మాత్రమే నేర్పించడం జరిగింది. ఈ అధ్యాయం ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా మక్కాలో శాశ్వతముగా విగ్రహారాధనను అంతమొందించబడును అని, వారి ఆనవాళ్ళు కూడ ఎక్కడ కనిపించవని అల్లాహ్ తాలా భవిష్యవాణి రూపంలో తెల్పినాడు. అందుకే వారిలా మారకుండా ఉండడం కోసం ముసల్మానులకు దుఆ నేర్పించవలసిన అవసరం రాలేదు. హాం యూదులు మరియు క్రైస్తవులు మాత్రమే మిగిలిపోతారు. కావున మీరు వారి విపత్తుల నుండి రక్షించబడడం కోసం ఎల్లప్పుడు ఈ దుఆను పఠిస్తూనే ఉండాలి అని నేర్పించడం జరిగింది. నా ఈ ప్రసంగం పూర్తి కాగానే పెద్ద పెద్ద సంపన్నులు నన్ను కలవడానికి వచ్చారు. ఆపై మీరు ఖుర్ఆన్ షరీఫ్‌ను చాలా బాగా అధ్యాయనం చేశారని కొనియాడారు. మేము మా జీవితంలోనే ఈ అంశాన్ని మొదటి సారిగా విన్నాము. వాస్తవానికి ఆ సమయానికి నా వయస్సు 20 సంవత్సరాలే. ఆ వయస్సులోనే అల్లాహ్ తాలా ఈ అంశాన్ని నాకు నేర్పినాడు. మొత్తానికి అల్లాహ్ తాలా తన దూత ద్వారానాకు ఖుర్ఆన్ కరీం విజ్ఞానాన్ని నేర్పించాడు. ఏ విధముగానైతే ఒక ఖజాన యొక్క తాళం చెవి లభించినచో ఎలా ఉంటుందో ఆ విధముగా నాకు పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానపు తాళం చెవులు కూడ లభించినట్లుగా ఆ దేవదూత నాలో ఖుర్ఆన్ విజ్ఞానాన్ని ఇనుమడింప జేశాడు. ప్రపంచపు ఏ విజ్ఞాన వంతుడు నా ముందుకు వచ్చినా కూడ నేను అతనికి ఖుర్ఆన్ కరీం యొక్క వైభవాన్ని వర్ణించి చూపుతాను. ఇది లాహోర్ నగరం. లాహోర్ లోనే వారు రజి ప్రసంగించుచున్నారు. ఇక్కడ యూనివర్సిటీలు ఉన్నాయి. ఎన్నో కాలేజీలు ఉన్నాయి. ఈ నగరంలో ఎంతో మంది గొప్ప గొప్ప విద్యావంతులు ఉన్నారు. నేను వారందరికి తెల్పునదేమనగా, ప్రపంచానికి చెందిన ఏ అంశంలోనైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి నా ముందుకు వచ్చినా, ప్రపంచానికి చెందిన ఏ ప్రొఫేసర్ నా ముందుకు వచ్చినా, ప్రపంచానికి చెందిన ఏ శాస్త్రవేత్త నా ముందుకు వచ్చినా, వారు తమ విజ్ఞానంతో ఖుర్ఆన్ కరీంపై ఆరోపణలు చేసిన కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి ఆరోపణలు ఖండిస్తూ వారికి సంతృప్తి కరమైన సమాధానాలను ఇచ్చేదను. నేను దేవుని గ్రంథం నుండే సమాధానం ఇచ్చెదనని కూడ నేను వాగ్దానం చేస్తున్నాను. ఖుర్ఆన్ కరీం సూక్తుల ద్వారానే నేను వారి ఆరోపణలను ఖండించి చూపెదను.

**(మైహి ముస్లేహ్ మౌవూద్ కి పేష్‌గోయికా మిస్దాఖ్ హూం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 213-217)**

మరల వారు రజి ఇలా తెలిపారు: 1900 సంవత్సరంలో నా మనస్సులో ఇస్లామీయ ఆదేశాల వైపు శ్రద్ధ చూపాలనే ఆసక్తి పెరిగింది. అప్పటికి నాకు 11 సంవత్సరాలే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోసం ఒక వ్యక్తి ఒక ప్రత్యేక వస్త్రంతో తయారు చేసిన చొక్కాను తీసుకవచ్చాడు. నేను ఆ చొక్కాను హుజూర్ (అ) నుండి తీసుకున్నాను. ఇతర ఆలోచనలతో కాదు. ఆ చొక్కా రంగు మరియు దానిని తయారు చేసిన విధానం నాకు చాలా బాగా నచ్చినది. నేను దానిని తొడుక్కోలేను. ఎందుకనగా ఆ చొక్కా చేతులే నా కాళ్ళ క్రిందికి వరకు వచ్చాయి. నేను 11 సంవత్సరాలకు చేరుకున్నప్పుడు 1900లసంవత్సరంలోకి అడుడుపెట్టాను. అనగా 19వ శతాబ్దపు ప్రపంచంలోకి అడుగు పెట్టాను. ఆ సమయంలో నా మనస్సులో ఒక బలమైన ఆలోచనల కల్గింది. నేను అల్లాహ్ తాలాను ఎందుకు విశ్వసించు తున్నాను? అతని ఉనికికి ఆధారమేమిటి? నేను చాలా రాత్రి వరకు ఈ విషయాలను గూర్చియే ఆలోచించే వాడిని. చివరికి 10, 11 గంటల మధ్యలో అం దేవుడు ఉన్నాడు అనే ఆలోచనల నా మనస్సుకు తట్టింది.

ఆ సమయంలో నాకు కల్గిన ఆనందం, సంతోషం ఏ స్థాయిలో కలిగాయి అనగా తప్పిపోయిన బాలుడికి తన తల్లి కనిపించినచో కల్గినంతగా కలిగాయి. ఆ స్థాయిలో నాకు సంతోషం, ఆనందం కలిగాయి. నా సృష్టి కర్త నాకు దొరికాడు. 11 సంవత్సరాల వయస్సులో ఈ భావాలు ఉన్నాయి. ఆలకింపు విశ్వాసం విజ్ఞానపూరిత విశ్వాసం గా మారిపోయింది. నేను నా సంతోషాన్ని అదుపు చేసుకోలేక పోతున్నాను. కావున నేను ఆ సమయంలోనే అల్లాహ్ తాలాతో దుఆ చేశాను. చాలా కాలం పాటు ఆ దుఆను చేస్తూనే వచ్చాను. అల్లాహ్! నాకు నీ ఉనికిని గూర్చి ఎన్నడు కూడ అనుమానం కలుగకుండా చూడుము. అప్పుడు నాకు 11 సంవత్సరాలు. నేడు నేను 35 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నాను. కాని నేడు కూడ నేను ఆ దుఆను చాలా ప్రతిష్ఠాత్మకముగా చూస్తాను. నేడు కూడ నేను ఆ దుఆనే చేస్తున్నాను. ఓ అల్లాహ్! నీవు నాకు ఎన్నడు కూడ నీ ఉనికిని గూర్చి అనుమానంను రాకుండా చూడుము. అం అప్పుడు నేను బాలుడిని. కాని నేడు నాకు చాలా అనుభవం ఉన్నది. కావున నేడు నేను ఆ దుఆను ఈ విధముగా చేస్తున్నాను. ఓ అల్లాహ్! నీవు నీ ఉనికిని గూర్చి నాకు ఖచ్చితమైన నమ్మకాన్ని కల్గించుము. ... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక చొక్కాను నేను అడిగి తీసుకున్నాను. నేను పైన పేర్కొన్న ప్రశ్నల అలలు నా మనస్సులో ఎగిసి పడుతుండగా ఒకరోజు నేను మధ్యాహ్నం వేళ లేదా ఇష్రాఖ్ సమయంలో వజూ చేసుకున్నాను. ఆ చోక్కా అందముగా ఉన్నదనే ఉద్దేశంతో గాకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్రమైన, శుభప్రదమైన చొక్కా అనే ఉద్దేశంతో దానిని తొడుకున్నాను. దేవుని అవతారుని పవిత్రమైన వస్తువనే భావన మొదటి సారిగా నా మనస్సులో అప్పుడే కల్గింది. ఆ తరువాత నేను తలుపులు మూసుకొని బాగా ఏడుస్తూ దుఆ చేశాను. నవాఫిల్ చదివాను.

**(యాదే అయ్యామ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పుట 365-366)**

మరొక చోట ఈ విధముగా తెలిపారు. నేను 11 సంవత్సరాల వయస్సులో ఉన్నాను. ఆ సమయంలో నేను నా సిద్ధాంతాన్ని విశ్వాసముగా మార్చుకొను భాగ్యమును అల్లాహ్ తాలా నాకు తన అనుగ్రహంతో అందించాడు. మఘ్‌రిబ్ తరువాత సమయం. నేను మా ఇంట్లోనే ఉన్నాను. అప్పుడే ఒక్కసారిగా నా తండ్రి అహ్మదియ్యా జమాఅత్ స్థాపకుడు అయినందునే నేను అహ్మదీయుడిని అయ్యానా? లేదా అహ్మదియ్యత్ స్వచ్ఛమైనదని నేను అహ్మదియ్యుడిని అయ్యానా? ఈ జమాఅత్ అల్లాహ్ తాలా స్థాపించినదేనా? అనే ఆలోచనలు నాలో కదలసాగాయి. ఈ ఆలోచనలు రావడంతోనే ఈ విషయంపై ఆలోచించిన తరువాతే ఇక్కడి నుండి వెళుతాను. ఒకవేళ అహ్మదియ్యత్ నిజమైనది కాదని తెలిసినచో నేను నా గదిలోకే వెళ్ళను, ఇక్కడి నుండే నేను బయటికి వెళ్ళిపోతాను అని నిశ్చయించుకున్నాను. మొత్తానికి నేను నిశ్చయించుకున్న తరువాత ఆలోచించసాగాను. ఫలితముగా సహజసిద్ధముగా కొన్ని ఆధారాలు నా ముందుకు వచ్చాయి. వాటిని నేను ఖండించుటకు ప్రయత్నించాను. ముందుగా ఒక ఆధారాన్ని తీసుకున్నాను దానిని ఖండించాను. ఆ తరువాత రెండవ ఆధారాన్ని తీసుకొని ఖండించాను. ఆ తరువాత మూడవ ఆధారమును తీసుకొని దానిని కూడ ఖండించాను. అలా చివరికి నాలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజంగా దేవుని ప్రవక్తయేనా? నా తల్లి దండ్రులు వారిని విశ్వసించు చున్నందుకే నేను వారు సత్యవంతులని నమ్ముచున్నానా? లేదా వారు సత్యవంతులైన దేవుని ప్రవక్త అనే ఆధారము నాకు దొరికినందుకు నేను వారిని సత్యవంతులగా విశ్వసించుచున్నానా? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ ప్రశ్నలు నా ముందుకు రాగానే ఈ విషయంలో కూడ తీర్మాణించుకొని ఉంటాను అని భావించాను. ఆ తరువాత సహజ సిద్ధముగా నా మనస్సులో దేవుని ఉనికిపై కూడ కొన్ని ప్రశ్నలు తలెత్తాయి. కావున ఈ ప్రశ్నలకు కూడ సమాధానం లభించాలని భావించుకున్నాను. అనగా నేను అల్లాహ్ తాలాను కేవలం నామ మాత్రముగా సిద్ధాంతంగానే నమ్ముతున్నానా? లేదా ఈ ప్రపంచానికి ఒక్కడే దేవుడు ఉన్నాడనే అతని వాస్తవికత నిజానికి నాపై బహిర్గతమైనదా?. అప్పుడు అల్లాహ్ తాలా ఉనికిని గూర్చి కూడ నేను ఆలోచించసాగాను. ఒకవేళ దేవుడు ఉన్నచో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రవక్తయే అవుతారు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రవక్త అయినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సత్యవంతులే అవుతారు, ఒకవేళ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులే అయినచో అహ్మదియ్యత్ కూడ నిశ్చయముగా సత్యవంతమైనదే. ఒకవేళ ఈ ప్రపంచానికి దేవుడే లేకున్నచో మిగిలినవన్ని కూడ కల్పితాలే అని నా మనస్సు నాకు తెల్పినది. ఏది ఏమైనప్పటికి నేడు నేను ఈ ప్రశ్నలకు సమాధానాలను వెదుకుతాను అని నిశ్చయించుకున్నాను. ఒకవేళ దేవుడే లేడని నా మనస్సు నాకు సాక్ష్యాన్ని ఇచ్చినచో నేను ఇంటికే వెళ్ళను. వెంటనే ఇంట్లో నుండి బయటికి వెళ్ళిపోతాను. ఇలా నిశ్చయించుకొని నేను సమాధానాలను వెదకడం ప్రారంభించాను. ఆలోచిస్తూనే ఉన్నాను. వయస్సు దృష్ట్యా బాలుడిని. కావున నేనుఆ ప్రశ్నలకు సరైన సమాధానంను ఇవ్వలేక పోతున్నాను. అయినా కూడ నేను ఆలోచిస్తూనే ఉన్నాను. చివరికి నా మేథస్సు అలసిపోయింది.

అప్పుడు నేను ఆకాశం వైపు చూశాను. ఆ రోజు మబ్బులు లేకుండెను.

ఇప్పుడు అల్లాహ్ తాలా వారికి ఈ విధానమును నేర్పుచున్నాడు. మరల ఆకాశం వైపు చూడసాగాను. ఆకాశం నిర్మలముగా ఉన్నది, నక్షత్రాలు ఎంతో ప్రకాశంగా వెలుగుతున్నాయి. అలసిపోయిన మేధస్సు గల ఒక వ్యక్తికి ఇంతకన్న ఆనందమైన, స్పష్టమైన దృశ్యం మరేమైన ఉంటుందా?. నేను అలసిపోయి ఉన్నాను. ఆకాశాన్ని చూస్తూ ఉన్నాను. నక్షత్రాలను సమూహ పరుస్తుంది. కావున నేను కూడ ఆ నక్షత్రాలను చూడసాగాను. చివరికి వాటిలోనే నిమగ్నమై పోయాను. కొంత సమయం తరువాత నా మనస్సుకు ప్రశాంతత లభించిన తరువాత నేను నా మనస్సులో ఇలా ఆలోచించ సాగాను. ఎంత మంచి నక్షత్రాలు. కాని ఈ నక్షత్రాల తరువాత ఏముంటాయి?. ఆ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయని నా మనస్సు సమాధానం ఇచ్చింది. ఆ తరువాత మరి ఆ నక్షత్రాల తరువాత ఏముంటాయి? అనే ఆలోచనల మళ్ళీ కల్గింది. నా మేధస్సు ఈ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయని సమాధానం ఇచ్చింది. అప్పుడు కూడ అలాగైనచో వాటి తరువాత మరల ఏముంటాయి?. అనే ప్రశ్న కల్గింది. అప్పుడు కూడ నా మనస్సు మరియు మేధస్సు ఈ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయి అని సమాధానం ఇచ్చాయి. అప్పుడు నా మనస్సులో ఇలా ఎందుకు ఒకటి తరువాత రెండవది, రెండు తరువాత మూడవది, మూడు తరువాత నాలుగవ నక్షత్రం ఉంటుంది?ఈ పరంపర ఎక్కడ అంతమొందదా? ఒకవేళ అంతమొందినచో ఆ తరువాత ఏమి ఉంటుంది?. ఈ ప్రశ్న విషయంలో అనేకులు ఆశ్చర్యపోతుంటారు. అల్లాహ్ తాలా అపరిధిని కల్గినవాడు అని మనం అంటాము కదా! మరి దాని అర్థమేమిటి? దేవుడు శాశ్వితుడు అని అంటాము కదా! మరి దాని అర్థమేమిటి?. చివరికి ఏదో ఒక పరిధి ఉండాలి కదా! నక్షత్రాల విషయంలో కూడ ఈ ప్రశ్నయే నా మనస్సులో తలెత్తింది. చివరికి వీటి పరంపర ఎక్కడో ఒకచోట ముగుస్తుందా? లేదా? ఒకవేళ ముగిసినచో ఆ తరువాత ఏముంటుంది?. ఒకవేళ ముగియకున్నచో అంతమే లేని ఈ పరంపర ఏమిటి? అనే ఆలోచనలు నాలో కదులాడ సాగాయి. నా మేధస్సు ఈ స్థాయికి చేరుకున్న తరువాత దేవుని ఉనికికి పరిధి ఉన్నదా? లేదా? అనే ప్రశ్నయే వ్యర్థమైనదని నేను అర్థం చేసుకున్నాను. మీరు దేవున్ని వదిలి వేయండి. నా కన్నుల ముందు ఉన్నటు వంటి ఈ నక్షత్రాల పరంపరను గూర్చి ఏమి చెప్పగలరు. ఒకవేళ వీటి పరంపర పరిమితమైనచో పరిమిత మనగా ఒక దాని తరువాత మరొకటి ప్రారంభం కావడం. కావున ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఒకవేళ పరిమితమైనచో వీటి తరువాత ఏమి ఉన్నది?. ఒకవేళ అది కూడ పరిమితమైనచో దాని తరువాత ఏమున్నది. ఒకవేళ నక్షత్రాల విషయంలోనే మానవుడు అపరిమిత పరంపరను కల్గియున్నాయని భావించినచో మరి అల్లాహ్ తాలా ఉనికి విషయంలో మానవుడు ఎందుకు దేవుని ఉనికి అపరిమిత మైనదని అంగీకరించలేక పోతున్నాడు?. అప్పుడు నా మనస్సులో హాఁ నిజానికి దేవుడు ఉన్నాడు. ఎందుకనగా అతడు ఈ సృష్టి ధర్మంలో ఈ ప్రశ్ననే కల్గించాడు. ఆ ప్రశ్నయే అతని ఉనికి విషయంలో కూడ తలెత్తుతుంది. కావున అతడే ఈ సమాధానంను ఇచ్చాడు....ఈ ఆధారంతో నాకు దేవుని ఉనికిని గూర్చి ఆధారం దొరకగానే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత నాపై బహిర్గతమైనది.

**(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 19, పుట 689-692)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తమ ఆరోగ్యమును గూర్చి ఈ విధముగా తెలిపారు. నా విద్యాభ్యాసంలో అందరి కంటే ఎక్కువ ఉపకారం హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్హు గారిది నాపై గలదు. . వారు రజి వైద్యులు కూడ. కావున నేను ఎక్కువ సమయం పుస్తకాన్ని చూడలేను అనే విషయం కూడ వారికి తెలుసు. అందుకే వారు ఈ విధానాన్ని ఎంచుకున్నారు. వారు రజి తమ వద్ద నన్ను కూర్చొబెట్టుకునేవారు. ఆపై ఇలా అనేవారు. మియాఁ నేను చదువుతూ ఉంటాను. నీవు వింటూ ఉండుము. ఆ తరువాత వారు తమ ఆరోగ్య స్థితిని గూర్చి వివరించుతూ ఇలా తెలిపారు: ఇందుకు గల కారణమేమనగా బాల్యంలోనే నా కన్నులు మందగించాయి. ఇంతకు ముందు కూడ కన్నులను గూర్చి తెలిపాను. నిరంతరం మూడు నుండి నాలుగు సంవత్సరాల వరకు నా కన్నులు చాలా నొప్పిగా ఉండేవి. నొప్పి ఎంత తీవ్రముగా ఉండేదనగా డాక్టర్లు ఈ బాలుడి చూపు పోతుందని కూడ చెప్పారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా ఆరోగ్యంను గూర్చి ప్రత్యేకముగా దుఆలు చేయడం ప్రారంభించారు. ఆపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా కోసం ప్రత్యేకించి ఉపవాసాలు ఉండడం కూడ చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. వారు (అ) ఎన్ని ఉపవాసాలు పెట్టారు అనే విషయం ఇప్పుడు నాకు గుర్తుకులేదు. మొత్తానికి 3 లేదా 7 ఉపవాసాలను పెట్టారు. చివరి ఉపవాసపు ఇఫ్తారి చేయుచుండగా , ఉపవాసంను వీడుటకు నోటిలో ఏదో వస్తువును వేసుకోగానే వెంటనే నేను కన్నులు తెరిచాను. నేను కన్నులు తెరిచి నాకు కనిపిస్తుంది, కనిపిస్తుంది అని అన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇఫ్తారీ చేయుచుండగా ఆ సమయంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. నేను కన్నులు తెరిచాను. నేను కన్నులు తెరిచాను నాకు కనిపిస్తుంది అని అన్నాను. కాని ఆ అనారోగ్యం మరియు నిరంతరం దాని ప్రభావం వలన నా కన్ను ఒకటి చూపును మాత్రం కోల్పోయింది. దానిని గూర్చి వారు రజి ఇలా వివరించారు. ఈ క్రమంలోనే నా ఎడుమ కన్ను చూపు తగ్గిపోయింది. నేను దారిని చూడగలను. కాని ఆ కన్నుతో పుస్తకాన్ని చదవలేను. మూడు నాలుగా ఫీట్ల దూరంలో నాకు తెలిసిన వ్యక్తి ఉన్నచో నేను అతనిని గుర్తుపట్టగలను. కాని ఎవరైన అపరిచితుడు ఉన్నచో నాకు అతని ముఖము మసకబారినట్లుగా కనిపిస్తుంది. కేవలం కుడి కన్ను ఒక్కటే పని చేస్తుంది. కాని అందులో కూడ కురుపులు ఉన్నాయి. ఆ కురుపులు ఎంతగా బాధించేవనగా ఎన్నో రాత్రులు నేను ఆ బాధను తట్టుకోలేక మేలుకగానే ఉండేవాడిని. ఇది ఆరోగ్య స్థితి. అయినా కూడ వారి రజి విజ్ఞాన వంతమైన రచనలను చూడండి. అల్లాహ్ తాలా సహాయ సహకారాలు వారికి ఎలా అందాయో అర్థమవుతుంది.

మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా ఉపాధ్యాయులతో ఇలా అన్నారు. అతని ఇష్టం మేరకు చదవగలడు. ఇతడు ఇష్టమొచ్చినంత చదవచ్చును. ఒకవేళ చదవక పోయినచో ఎలాంటి బలవంతం చేయకూడదు. ఎందుకనగా అతని ఆరోగ్యం చదువు ను అభ్యసించు స్థాయిలో లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే నాతో నీవు ఖుర్ఆన్ మజీద్ అనువాదంను, మరియు బుఖారి ని హజ్రత్ మౌల్వీ గారి ద్వారా నేర్చుకొనుము అని అనేవారు. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి వద్ద చదువుకొనుము. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటితో పాటు కొంత వైద్య చదువు కూడ నేర్చుకొనుము. ఎందుకనగా అది మన వంశ పారంపరమైన వృత్తివిద్య.

మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు: ఈ విధముగా నా విద్యాభ్యాసం కొనసాగింది. వాస్తవానికి నా కంటూ సమస్య గలదు. ఎందుకనగా నాకు బాల్యం నుండే కేవలం కన్నుల బాధలు గాకుండా కాలేయ వ్యాధి కూడ సోకింది. అనేక ఇతర అనారోగ్య సమస్యలు కూడ గలవు. 6 నెలల పాటు నాకు పెసరు పప్పు నీళు ్ళ లేదా ఇతర కూరగాయల నీళ్ళు ఇచ్చేవారు. దానితో పాటు నా కురుపు కూడ పెరుగుతూ పోయింది. రేడ్ ఆయివడ్ ఆండ్ ఆఫ్ మర్కురి కరుపు ప్రాంతంలో మాలిస్ కూడ చేసేవారు. అదే విధముగా గొంతు పై కూడ మాలిస్ చేసేవారు. ఎందుకనగా నా ఇతర జబ్బులు కూడ ఉండేవి. మొత్తానికి కన్నులు బాధించేవి. కాలేయ సమస్యలు, కురుపుల సమస్యలు ఉండేవి. వాటితో పాటు జ్వరం కూడ వచ్చేది. 6 మాసాల వరకు ఈ జ్వరం తగ్గేది కాదు. నా చదువును గూర్చి పెద్దలు కూడ ఇతడు చదువినంతగా చదవనీయండి ఎలాంటి ఒత్తిడికి గురి చేయకూడదు అని చెప్పేవారు.

(అల్ మౌవూద్ , అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 532-537)

తమ మొదటి ఉపన్యాసం మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి మెచ్చుకొను విషయంను గూర్చి ఇలా తెలిపారు. మా ఉపాధ్యాయులు ఒకరు ఉన్నారు. నేను ఎప్పుడు పాఠ్యాశంను బోధించిన వారు తప్పకుండా అందులో పాల్గొనేవారు. కాని వారికి భిన్నముగా నా మరో ఉపాధ్యాయులు ఉన్నారు. ఎప్పుడైన వారు పాఠ్యాశంను బోధిస్తుండగా వచ్చినచో ముందుగా ఆ ఉపాధ్యాయుడు మస్జిద్కు వచ్చి వారు బోధిస్తుండగా చూసి వెళ్ళిపోయేవారు. అంతేగాకా అతని బోధనలను ఇంతకు ముందే విన్నాను కావున మళ్ళీ ఎందుకు వినాలి అని అనేవారు. కాని నేను వారి శిష్యుడనే అయినను వారికి నా పట్ల ఉన్నటు వంటి సదాభిప్రాయం వలన తప్పకుండా పాల్గొనేవారు. మరల ఇలా తెలిపేవారు. నేను ఎందుకు అతని బోధనలను వింటాను అనగా అతని బోధనల ద్వారా ఖుర్ఆన్ యొక్క క్రొత్త విషయాలు తెలుసుకో గల్గుతాను. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం. కొందరికి చిన్న వయస్సు ఉన్నా కూడ వారికి ఖుర్ఆన్ అంతర్యములను నేర్పించడం జరుగుతుంది. అవి ఇతరుల ఆలోచనలకు కూడ అందని స్థాయిలో ఉంటాయి. వాస్తవమేమనగా, అల్లాహ్ తాలా వారి రజిను ముస్లేహ్ మౌవూద్గా నిలబెట్టుచున్నాడు. అందుకే స్వయముగా అతడే విద్యను నేర్పుచున్నాడు. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు: ఆ మస్జిద్లో సుమారు మస్జిద్ అక్సాను గూర్చి మాట్లాడుతున్నారు. 1907వ సంగులో నేను మొదటి సారిగా ప్రజాముఖముగా ప్రసంగించాను.

(24వ పేజీతో చదవండి)

# హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి వైభవం.
## (హజ్రత్ మౌల్వీ షేర్ అలీ రజియల్లాహు అన్హు)

ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి స్వీకరించబడిన దుఆకు ఒక గొప్ప వైభవంతమైన నిదర్శనం. హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం గారి దుఆల వలన బహిర్గతమైన హుజూర్ (అ) గారి మరికొన్ని సంకేతాలు కూడ ఉన్నాయి. ఉదా॥ లేఖ్రామ్ సంకేతం, నిస్సందేహముగా ఈ సంకేతము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనం నకు ఒక బలమైన ఆధారము. కాని ముస్లేహ్ మౌవూద్ సంకేత బహిర్గతంనకు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇతర దుఆల ఆమోదిత సంకేతాలకు చాలా పెద్ద వ్యత్యాసం ఉన్నది. ఈ సంకేతం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 40 రోజుల వరకు తమ నగరం నుండి దూరంగా ఉన్నటువంటి మరొక ప్రాంతంలోని ఇంట్లో ఒంటరిగా, ప్రపంచంతో సంబంధాలను వీడి హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆస్థానంలో విలపిస్తూ దుఆలు చేశారు. మరియు దైవ స్మరణలో లీనమైపోయారు. వాటి ఫలితముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ కరుణాప్రదమైన సంకేతాన్ని అనుగ్రహించాడు. దుఆలు ఆమోదించబడిన ఫలితముగా బహిర్గతమైన ఇతర సంకేతాలు కూడ నిస్సందేహముగా ఆయాస్థానాల దృష్ట్యా గొప్పవే అయినను ఈ సంకేత పరిణామాలు మాత్రం చాలా విశృత స్థాయిలో వ్యాపించి ఉన్నాయి. వాటిని అంచన వేయడం చాలా కష్టం.

దుఆల ఫలితముగా ఇలాంటి సంకేతాలు ప్రపంచ చరిత్రలోనే మూడు సార్లు బహిర్గతమైనట్లుగా మనకు తెలుస్తుంది. (1) మొదటి సంకేతం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ. ఈ అవతరణ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి దుఆల ఫలితముగా జరిగింది. ఈ సంకేతం ఈ క్రింద పేర్కొనబడే సంకేతాలన్నింటిలో అత్యంత వైభవమైనది, ఉన్నత స్థాయికి చెందినది.

(2) రెండవ సంకేతం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ సంకేతం. ఈ సంకేతం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కోసం చేసిన దుఆల ఫలితముగా వెలుగులోకి వచ్చింది. ఈ సంకేతం ఇలాంటి ప్రత్యేక సంకేతాలు మరియు స్థాయి దృష్ట్యా రెండవ స్థాయికి చెందనది.

(3) ఈ ప్రపంచంలో ఆమోదించబడిన దుఆల ఫలితముగా బహిర్గతమైన మూడవ వైభవోపేతమైన సంకేతము ముస్లేహ్ మౌవూద్ రజి జనన సంకేతం. ఈ సంకేతం తన స్థాయి పరంగా మూడవ స్థానంలో ఉన్నది. ఈ దుఆ ఫలితముగా జన్మించిన ఆ మహోన్నతుడు ఎంతటి గొప్పవాడో. ఆ గొప్పదనాన్ని 40 రోజుల దుఆల తరువాత హుజూర్ అలైహిస్సలాం పై హోషియార్ పూర్‌లో అవతరించిన ఆ దైవవాణి యొక్క ఈ పదాల ద్వారా మనం అర్తం చేసుకోవచ్చును. ఆ దైవవాణిని ఫిబ్రవరి 20వ తేదినాటి పత్రికా ప్రకటనలో ప్రచురించడం జరిగింది. దేవుని వాక్యములో విపరీతములు ఉండవు. కావున మనం ముస్లేహ్ మౌవూద్ రజి ఘనతను సరైన విధముగా అంచనా వేయదలచినచో మనం ముందుగా ఆ భవిష్యవాణి పదాలను చదవవలసి ఉంటుంది. ఆ మహోన్నతుని విశిష్టతలను, మహత్యములను, లక్ష్యములను ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత దుఆల ఫలితముగా ఈ ప్రపంచంలో అవతరించిన మహోన్నతుడు ముస్లేహ్ మౌవూద్ యే. వారిని గూర్చిన ప్రస్తావనయే ఈ భవిష్యవాణి పదాలలో గలదు. ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారే అని సంకేతాలు, ఆధారాలతో నిరూపించడమే కాకుండా అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు కూడ పెద్ద ఎత్తున హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియే ఈ భవిష్యవాణికి అర్హులు అని సాక్ష్యాన్నిస్తున్నాయి. ఎందుకనగా ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి పక్షంలోనే ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడుతున్నాయి, పూర్తి గావించబడ్డాయి. వాటిని పరిశీలించిన ఏ న్యాయబద్ధుడు కూడ వాటిని ఈ విషయాన్ని తిరస్కరించలేడు. అంతేగాకా ఈ భవిష్యవాణిలో ప్రస్తావించబడిన ఆంశాలన్నింటిని పూర్తిచేయడం ఏ మానవునికి సాధ్యం కాదు. కేవలం అల్లాహ్ తాలాయే పూర్తి చేయగలడు. కావున అల్లాహ్ తాలాయే ఈ ఆంశాలన్నింటిని పూర్తి చేసి, భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి ఈ మహ్మూద్‌యే (నా తల్లిదండ్రులు అంకితం అవుదురు గాకా!) అని ఆకాశం నుండి సాక్ష్యాన్ని ఇచ్చాడు. మొత్తానికి ఒక వ్యక్తి యొక్క సత్యతకు అన్నిటికంటే గొప్ప సాక్ష్యం దేవుని సహాయ సహకారాలు. ఈ సహాయ సహకారాలు ఎంతో స్పష్టముగా హుజూర్ (రజి)కు అందించబడ్డాయి.

హజ్రత్ మహ్మూద్ అయ్యదహుల్లాహ్ తాలాయే ముస్లేహ్ మౌవూద్ అని సాక్ష్యమునిచ్చు మరొక ఆంశమేమనగా దేవుని వ్యవహార శైలి. దేవుడు తన వాగ్దాతలతో గతంలో వ్యవహరించినట్లుగానే హుజూర్ (రజి)తో కూడ వ్యవహరించాడు. ప్రపంచ సంస్కరణ కోసం దేవుని నుండి అవతరించునట్టి వాగ్దాతల పట్ల దేవుని సాంప్రదాయమేమనగా వారి జాతికి చెందిన ప్రముఖ నాయకులు వారికి వ్యతిరేకముగా నిలబడడం. పైగా వారందరు కలిసి అట్టి వాగ్దాతను అపజేయుడిగా మార్చుటకు తమసాయశక్తుల ప్రయత్నించడం. హజ్రత్ ముసా అలైహిస్సలాం కాలంలో అందరి కంటే గొప్ప వ్యక్తిగా ఫిర్‌ఔన్ భావించబడేవాడు. కావున అతడే హజ్రత్ మూసా (అ)ను వ్యతిరేకించుటకు ముందు నిలబడ్డాడు. అంతేగాకా అతడు హజ్రత్ మూసా (అ) మరియు వారి జాతి ప్రజలను నాశనం చేయుటకు తన సాయశక్తుల ప్రయత్నించాడు. అదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలంలో యూద మతస్థుల మతగురువు, ప్రముఖ నాయకుడి పేరు కాయిఫా. అతడు హజ్రత్ ఈసా (అ)ను హింసించుటకు చాలా ప్రయత్నించాడు. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మక్కాకు చెందిన ఖురైష్‌ల నాయకుడిగా అబూజహల్ ఉండేవాడు. అతడు కూడ హుజూర్ (స) ను వ్యతిరేకించే బాధ్యతను తన నెత్తిన వేసుకున్నాడు. మరల చూసుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో ముసల్మానులకు నాయకత్వంను మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు నజీర్ హుస్సేన్ దెహల్విలు వ్యతిరేకించు బాధ్యతలను తమ నెత్తిన వేసుకున్నారు. కావున దేవుని దైవవాణిలో వారి పేర్లు ఫిర్‌ఔన్ మరియు హామాన్ అని పేర్కొనబడ్డాయి. మరల చూసినచో ఏ విధముగానైతే గతంలో ఆయా కాలానికి చెందిన అవతారులకు భిన్నముగా ఆ కాలపు నాయకులు, ప్రముఖ వ్యక్తులు ఎలా నిలబడ్డారో అదే విధముగా ఆం పూర్తిగా అదే విధముగా దేవుని సాంప్రదాయానికి అనుగుణంగా మహ్మూద్ కాలం రావడంతో అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన చాలా సుప్రసిద్ధమైన వ్యక్తిహుజూర్ (రజి)కు వ్యతిరేకముగా నిలబడ్డాడు. ఈ విధముగా ఆ వ్యతిరేకుడు కూడ తన వ్యవహారశైలితో " ఇప్పుడు నిలబడు వ్యక్తియే అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు (అలైహిస్సలాతు వస్సలాం) తెల్పిన వాగ్దాత " అని ప్రకటన చేశాడు.

హజ్రత్ ఫజ్‌లే ఉమర్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలాఆ బినస్రిహిల్ అజీజ్ గారి నిజమైన వైభవాన్ని బహిర్గతం చేయు మరొక ఆంశం ఏమిటనగా, వారు జన్మించిన తరువాతయే అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను గూర్చి సదుద్దేశమును కల్గియున్న ప్రజలు, మరియు హుజూర్ అలైంహిస్సలాతు వస్సలాం గారి రచనలు, భవిష్యవాణులు, సంకేతాలతో ప్రభావితులైనవారు అల్లాహ్ తాలా హుజూర్‌ను మానవ సంస్కరణార్థం పంపించాడని భావించేవారు. అందుకే తమ మీ బైఅత్‌లోకి తీసుకొమ్మని వారు పదే పదే హుజూర్ (అ)ను అభ్యర్థించేవారు. కాని హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రం " బైఅత్ తీసుకొనుము అని ఇంకా నాకు ఆదేశం రాలేదు. దేవుని వైపు నుండి బైఅత్ తీసుకోమ్మనే ఆదేశం రానప్పుడు నేను ఎలా బైఅత్ తీసుకోగలను " అని సమాధానం ఇచ్చేవారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జన్మించిన తరువాత దైవవాణి ద్వారా హుజూర్ (అ)కు బైఅత్ తీసుకొమ్మని అల్లాహ్ తాలా

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 05 - 12 FEB 2026, Issue No 6 - 7.

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

నుండి ఆదేశం అందినది. ఈ క్రమంలో ఈ దైవవాణి అవతరించింది. ఇన్నిల్ ఫుల్క బి అయునినా వవహ్యీనా . అప్పుడు హుజూర్ (అ) ఒక ప్రకటనలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా జన్మించిన విషయాన్ని ప్రచురించారు. అంతేగాకా బైఅత్ చేయమని ఆహ్వానిస్తూ అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌కు పునాధి వేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని జన్మించనంత వరకు అల్లాహ్ తాలా బైఅత్ పరంపరను దాటవేస్తూ వచ్చాడు. కాని వారు జన్మించిన వెంటనే బైఅత్ తీసుకొమ్మని ఆదేశించాడు. ఫలితముగా అహ్మదియ్యా జమాఅత్‌కు పునాధి వేయడం జరిగింది. అలా వారి జననంతో అహ్మదియ్యా జమాఅత్ ప్రారంభమైనది. ఇందులో ఒక విషయాన్ని గూర్చి కూడ సూచించడం జరిగింది. అదేమనగా జన్మించిన నూతన బాలుడికి అహ్మదియ్యా జమాఅత్‌కు చాలా లోతైన అనుబంధం ఉన్నది. ఎందుకనగా ఇరువురి ప్రవేశం ఒకేసారి జరిగాయి. కావున తెలుసుకోవలసిన విషయమేమనగా, వారి ఉనికితో అహ్మదియ్యా జమాఅత్ విడదీయరాని సత్సంబంధం ఉన్నది. కావున ఇరువురిని ఒకరి నుండి మరొకరిని వేరుగా భావించలేము. చివరిలోనేను ఒక విషయాన్ని ఇక్కడ తెలుపదలుచుకున్నాను. మనం అహ్మదీయేతరులతో " మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను స్వీకరించడం ఎంత తప్పనిసరి అనగా వారి (అ) వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు పూర్తిగావించబడ్డాయి. పైగా వారి (అ) ఉనికియే హుజూర్ (స) సత్యతకు నిదర్శనం. దీని ద్వారానే మనం ఇస్లాం వ్యతిరేకులకు సత్యనిదర్శనాన్ని చూపిస్తాము. " అని ఏ విధముగా చెబుతుంటామో, అదే విధముగా మనం ఘైర్ ముబాయీన్ వ్యక్తులకు కూడ అల్లాహ్ తాలా హజ్రత్ ఫజ్లే ఉమర్ం రజి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి పూర్తి గావించబడింది. వారి సత్యనిదర్శనం కోసం ఒక గొప్ప సంకేతం బహిర్గతమైనది. అందువలన మీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిని సత్యవంతులని భావిస్తారు కావున ఈ సంకేతపు సత్యతను విశ్వసించండి, ఆపై ప్రపంచానికి కూడ తెలియజేయండి అని చెబుతాము. చూడండి! ఏ విధముగానైతే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాం గారి అత్యంత గొప్పదైన భవిష్యవాణిని తన మహత్యం ద్వారా పూర్తి చేసి వారి సత్యతకు ఒక ఆధారాన్ని ఇచ్చాడు. అతని ముందే ప్రతి దైవభక్తుని, దైవనిష్ఠాపరుని, పరిశీలనత్మాకులైన వారి మెడలు సాష్టాంగ పడుతుంటాయి. కాని ఒకవేళ మీరు మొండితనంతో, ఈర్ష్యతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ప్రకాశించు సంకేతాలను వ్యతిరేకించినచో మీరు దేవుని దృష్టిలో "ఏ విధముగానైతే అహ్మదీయేతరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి పూర్తి అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను వ్యతిరేకిస్తూ దేవుని సన్నిధిలో సమాధానం చెప్పవలసి ఉంటుందో, అదే విధముగా మీరు కూడ దేవుని దృష్టిలో సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యనిదర్శనంనకు ఒక వైభవోపేతమైన సాక్ష్యం.

**(అల్ ఫజల్ 20, ఫిబ్రవరి 1944)**

"నేను నీ జమాఅత్ కొరకు నీ వంశము నుండి ఒక వ్యక్తిని నియమించుదునని, అతనిని నా సామీప్యముతో సువార్తవాణితో విశిష్టపరిచేదనని అల్లాహ్ నాకు శుభవార్తను అందించాడు. అతని ద్వారా ధర్మము అభివృద్ధి చెందును. ఎందరో జనులు సత్యాన్ని స్వీకరించెదరు. కావున ఆ రోజుల కోసం నిరీక్షించుము. ప్రతీ వ్యక్తి అతని కాలంలోనే గుర్తించబడుతాడు అని మీరు గుర్తించుకొనుడు. సమయానికి ముందు అతడు కూడ ఒక సామాన్య మానవుడి వలే కనిపించును. ఏ విధముగానైతే పరిపూర్ణ మానవుడిగా పరివర్తనం చెందు వ్యక్తి కూడ ముందుగా గర్భములో ఒక ఇంద్రియముగా లేదా జిగురుగా ఉంటాడో, అదే విధముగా కొన్ని మోసపూరిత (మీ)ఆలోచనల వలన అతడు (మీకు) ఒక అపవాదిగా కనిపించవచ్చును." (అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 306, అనుబంధము).

(22వ పేజి తరువాత)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలోనే, వారి మరణానికి ఒక సంవత్సరం ముందునాటి విషయం ఇది. జల్సా కొనసాగుచున్నది. చాలా మంది ఏకమయ్యారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ కూడ ఉన్నారు. నేను లుఖ్మాన్ అధ్యాయపు రెండవ విభాగంను చదివాను. ఆ తరువాత విశ్లేషణను వివరించాను. ఆ సమయంలో నా పరిస్థితి ఎలా ఉన్నదనగా, అంతకు ముందు నేను ఎన్నడు కూడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించలేదు. ఆ సమయానికి నా వయస్సు కూడ కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. ఆ సమావేశంలో హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ కూడ ఉన్నారు. అంజుమన్ సభ్యులు కూడ ఉన్నారు. అనేక మంది ఇతర మిత్రులు కూడ ఉన్నారు. నేను లేచి నిలబడగానే నా కన్నుల ముందు చీకటి కమ్మినట్లు అయ్యింది. కావున నా ముందు ఎవరు కూర్చున్నారో, ఎవరు కూర్చోలేరో నాకు అర్థం కాలేదు. మొత్తానికి 30 నిమిషాలు లేదా 45 నిమిషాల వరకు ప్రసంగం కొనసాగింది. నేను ఉపన్యాసం పూర్తి చేసి కూర్చున్న తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్హు లేచి నిలబడి ఇలా అన్నరు. మియాం నేను నీకు శుభాకాంక్షలు తెల్పుచున్నాను. నీవు ఎంతో గొప్పగా ప్రసంగించావు. నేను నిన్ను సంతోష పెట్టుటకు చెప్పడం లేదు. ఖచ్చితముగా చాలా బాగుందని నేను నీకు నమ్మకంగా చెబుతున్నాను అని అన్నట్లుగా నాకు గుర్తున్నది.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 22, పుట 472-473)

మరల ఇలా తెలిపారు: " ప్రపంచీకులు ఎంతగానైన ప్రయత్నించుకోవచ్చును. వారు తమ శక్తి సామర్థ్యములన్నింటిని ఏకం చేసుకున్నను. క్రైస్తవ చక్రవర్తులు, వారి ప్రభుత్వాలు ఏకమైనను. యూరప్ మరియు అమెరికా కూడ కలిసి పోయినను, ప్రపంచంలో ఉన్నటు వంటి సంపన్న వర్గాలన్ని, దేశాలన్ని ఏకమైనను వారు నన్ను నా ఈ లక్ష్యంను నెరవేర్చకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించినా కూడ నేను మరల అల్లాహ్ ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. వారు నా ప్రత్యర్థిత్వంలో అపజయమే పొందెదరు. దేవుడు నా దుఆలు మరియు ప్రణాళికల ముందు వారి ఎత్తుగడలను, వారి ప్రయత్నాలన్నింటిని నాశనం చేయును. అల్లాహ్ తాలా నా ద్వారా నా శిష్యులకు నన్ను అనుసరించేవారికి ఈ భవిష్యవాణి సత్యతను ప్రదర్శింప జేయుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు కొరకు వారి త్యాగాల కొరకు ఇస్లాం గౌరవాన్ని నిలబెట్టడం కోసం ప్రపంచంలో ఇస్లాం మరల పూర్తి వైభవంగా స్థిరపడు నంత వరకు మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచీకులందరు సత్య ప్రవక్తగా స్వీకరించనంత వరకు ఈ ప్రపంచాన్ని వదిలి వేయడు. "

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 613-614)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు తమను తాముగా ముస్లేహ్ మౌవూద్ గా ప్రకటించు విషయంను గూర్చి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతని కరుణ వలన ఆ భవిష్యవాణి పూర్తి గావాలని చాలా కాలం నుండి ఎదురుచూస్తున్నారు. అల్లాహ్ తాలా ఆ భవిష్యవాణిని గూర్చి తన దైవవాణులు మరియు సువార్తవాణుల ద్వారా నాకు ఈ విధముగా తెల్పినాడు. ఆ భవిష్యవాణి నా ద్వారా పూర్తిగావించబడింది. నేడు ఇస్లాం శత్రువులపై అల్లాహ్ తాలా సంపూర్ణమైన నిదర్శనాన్ని చూపించాడు. వారిపై ఈ విషయాన్ని స్పష్టపరిచాడు. ఇస్లాం దేవుని స్వచ్ఛమైన ధర్మమని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని నిజమైన సందేశ హరులని మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ అల్లాహ్ తాలా నుండి పంపబడిన అవతారుడని, ఇస్లాం అసత్యమని పలుకువారే అసత్యులని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించువారే అబద్ధాల కోరులని తెలిపాడు. అల్లాహ్ తాలా ఈ వైభవోపేతమైన భవిష్యవాణి ద్వారా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక సజీవ నిదర్శనాన్ని ప్రజల ముందు బహిర్గత పర్చినాడు.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ పత్రిక ఫిబ్రవరి 2022)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz